సప్తగిరి రియల్ ఎస్టేట్
క్లియర్ టైటిల్ డీలింగ్ మా ప్రత్యేకత.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 6 వెల : 4 బుధవారం 18 డిసెంబర్ 2024 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



# నల్లరంగు దుస్తులు ధరించి బీఆర్ఎస్ ఎమ్మెల్యే వినూత్న నిరసన

/హైదరాబాద్,డిసెంబర్ 17: లగచర్ల రైతులకు సంఘీభావంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే వినూత్న పద్ధతిలో నిరసన తెలిపారు. నల్ల రంగు అంగీలు, చేతులకు బేడీలు వేసుకుని ఎమ్మెల్యేలు అసెంబ్లీకి హాజరయ్యారు. ఇదేమి రాజ్యం.. ఖాకీ రాజ్యం.. దోపిడి రాజ్యం, లాఠీ రాజ్యం.. లూఠీ రాజ్యం, రైతు లకు సంకెళ్లా సిగ్గు సిగ్గు అంటూ అసెంబ్లీ లాబీల్లో నినాదాలు చేశారు. లగచర్ల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా శాసనమండలి సభ్యులు కూడా మండలిలో నల్లరంగు దుస్తులు ధరించి నిరసన తెలిపారు. అంతకుముందు పరిశ్రమల పేరుతో బలవంతపు భూసేకరణ, రైతుల అరెస్టుపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఈ అంశాలపై సభలో చర్చించడానికి అనుమతించాలంటూ స్పీకర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ వాయిదా తీర్మానం అందజేశారు.

# హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతులుంటే సరే

- వాటి జోలికి వెళ్లబోమన్న కమిషనర్ రంగనాథ్
- చెరువుల పరిసరాల్లో వ్యర్థాలు నింపితే చర్యలు



వివరాలు 2లో

# విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలి

- జీవో 140ని సవరించాలి
- ఎంబీబీఎస్?, బీడీఎస్? విద్యార్థులకు హైకోర్టులో ఊరట
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ



వివరాలు 2లో

# ఐదో ఆర్థికశక్తిగా ఎదిగిన భారత్

- 55 ఏళ్ల కాంగ్రెస్ ఏలుబడిలో 77సార్లు సవరణలు
- కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారు
- సర్దార్ వల్లనే దేశం ఐక్యంగా ఉంది
- రాజ్యసభలో చర్చలో హోంమంత్రి అమిత్ షా

/న్యూఢిల్లీ,డిసెంబర్ 17: మనల్ని పాలించిన బ్రిటన్‌ను అధిగమించి భారత్ ప్రస్తుతం ఐదో ఆర్థికశక్తిగా అవతరించిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా గుర్తు చేశారు. కాంగ్రెస్ 55 ఏళ్ల పాలనలో 77 సార్లు రాజ్యాంగ సవరణ జరిగిందన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచేశారని ఆరోపించారు. రాజ్యసభలో రాజ్యాంగంపై జరిగిన చర్చ సందర్భంగా అమిత్ షా మాట్లాడారు. ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం మరింత బలం చేకూర్చిందని అన్నారు. నియ ంతృత్వ అహంకారంతో విర్రవీగిన కాంగ్రెస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్నారు. కళ్లద్దాలు పరాయి దేశానివైతే.. భారతీయత ఎప్పటికీ కనిపించదంటూ రాహుల్ గాంధీకి చురకలు అంటించారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేందుకు అప్పటి



ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో రాజ్యా ంగ సవరణ చేశారని మండిపడ్డారు. భారత్ ఎప్పటికీ స్వతంత్ర ఆర్థిక శక్తిగా ఎదగలేదంటూ చెప్పిన హస్తం పార్టీకి దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అమిత్‌షా అన్నారు.దేశాన్ని ఏకం చేసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రశంసించారు. ఆయన వల్లే దేశం ఇవాళ ఐక్యంగా ఉందన్నారు. అప్పట్లో

వివరాలు 2లో

# అవినీతి ఆరోపణలపై కూడా చర్చకు రెడీ

- ఈ-కార్ రేస్ అంశంపై కూడా చర్చకు సిద్ధమే
- దమ్ముంటే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ పెట్టాలి
- అసెంబ్లీ సమావేశాలు 15 రోజులు నిర్వహించాలి
- 100 శాతం రుణమాఫీ నిజమైతే రాజకీయ సన్యాసం చేస్తా
- రేవంత్ కు ఓటేసినందుకు కొడంగల్ ప్రజలు బాధపడుతున్నారు
- రేవంత్ రెడ్డి దొంగ హామీలు ఇచ్చారు
- రాహుల్ గాంధీ నుంచి కాంగ్రెస్ నేతలు చెప్పినవన్నీ అబద్ధాలే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్,డిసెంబర్ 17: అసెంబ్లీ సమావేశాలను 15 రోజులు నిర్వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని సమస్యలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు. అవినీతి ఆరోపణలపై కూడా చర్చకు రెడీ అని పేర్కొన్నారు. ఈ - కార్ రేస్ అం శంపై కూడా చర్చకు సిద్ధమేనని స్పష్టం చేశారు. దమ్ముంటే ప్రజా సమస్యలపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. లగచర్ల రైతులనే కాదు.. సోషల్‌మీడియాలో పోస్టు లు పెట్టిన వారిని కూడా అరెస్టు చేస్తున్నా

వివరాలు 2లో

# వినూత్న రీతిలో ప్రియాంక గాంధీ నిరసన




న్యూఢిల్లీ,డిసెంబర్ 17: పార్లమెంట్‌కు కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా పలు అంశాలపై వినూత్న రీతిలో నిరసన తెలుపుతున్నారు. నిన్న 'పాలస్తీనా' బ్యాగ్‌తో పార్లమెంట్‌కు హాజరైన ప్రియాంక.. మంగళవారం 'బంగ్లాదేశ్' బ్యాగ్‌తో దర్శనమిచ్చారు. బంగ్లా దేశ్‌లో హిందూ మైనారిటీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు 'బంగ్లాదేశ్ మైనారిటీల పక్షాన నిలవండి' అంటూ రాసి ఉన్న బ్యాగ్‌తో పార్లమెంట్‌కు వచ్చారు. విపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు సైతం ఇదే బ్యాగ్‌తో పార్లమెంట్‌కు వచ్చారు.

## ఒకే దేశం.. ఒకే ఎన్నికల బిల్లుకు

# లోక్‌సభ అనుమతి

న్యూఢిల్లీ,డిసెంబర్ 17: 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' బిల్లును జాయింట్ పార్ల మెంట్ కమిటీకి పంపడానికి లోక్‌సభ అను మతించింది. బిల్లును జేపీసీకి పంపడంపై లోక్‌స భలో ఓటింగ్ నిర్వహించగా అనుకూ లంగా 220 ఓట్లు, వ్యతిరేకంగా 149 ఓట్లు వచ్చాయి. దాంతో బిల్లును జేపీసీకి పంపేందుకు లోక్‌సభ ఆమో దం లభించినట్లైంది. పార్లమెంట్ నూతన భవనంలో తొలిసారి ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్ నిర్వహించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్‌పై అనుమానం ఉన్న వాళ్లు ఓటింగ్ స్లిప్‌లతో క్రాస్ చెక్ చేసుకునేందుకు స్పీకర్ అనుమతించారు. దేశంలో లోక్‌సభతో పాటే వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఒకేసారి ఎన్నికల నిర్వహించడం కోసం వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లును తీసుకొచ్చారు. ఇది 129వ రాజ్యాంగ సవరణ బిల్లు. కేంద్ర న్యాయ



శాఖ మంత్రి అర్జు న్‌రామ్ మేఘ్‌వాల్ ఇవాళ ఉదయం వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం బిల్లుపై సంపూర్ణ అధ్యయనం కోసం జేపీసీ పంపాలని భావిస్తున్నట్లు ప్రతిపాదించారు. ఆ ప్రతిపాదనపై ఓటింగ్ నిర్వహించగా మెజారిటీ సభ్యులు అనుకూలంగా ఓటు వేశారు. దాంతో బిల్లును జేపీసీకి పంపేందుకు లోక్‌సభ అనుమతి లభించినట్లయ్యింది.



# రూ.లక్ష కోట్లు అప్పు మేము చేయలేదు

- రూ.52 వేల కోట్లు మాత్రమే అప్పు తీసుకున్నాము
- గతం ప్రభుత్వం అప్పులకు వడ్డీలు కడుతున్నాం
- సివిల్ సప్లై బిల్లులు కూడా రూ.62 వేల కోట్లు అప్పు చేసిపెట్టారు
- ప్రస్తుతం రైతులు పండించిన ప్రతి పంటను కొంటున్నాం
- సకాలంలో రైతులకు బిల్లులు చెల్లిస్తున్నాం
- ఉచిత కరెంటు ఇస్తున్నామని డిస్కంలకు కూడా డబ్బులు చెల్లించలేదు
- గతంలోని డిస్కం బిల్లులు కూడా మేమే చెల్లిస్తున్నాం
- ప్రతి శాఖలోనూ బకాయిలు ఉంచారు
- శాసనసభలో డిప్యుటీసీఎం భట్టి విక్రమార్క వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్ 17: తెలంగాణ అసెంబ్లీ మంగళవారం వాడివేడిగా సాగింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అసెంబ్లీ భగ్గుమనడంతో, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆందోళనలకు దిగారు. ఈసారి భట్టి విక్రమార్క తనదైన శైలిలో విరుచుకు పడడంతో చర్చలో దుమారం లేచింది. రైతు కూలీల కోసం భూమి లేని వారికి ఏడాదికి రూ. 12 వేలు పథకంను ప్రభుత్వం ప్రవేశపెడుతున్న విషయం తెలి సిందే. ఈ పథకం అమల్లోకి తెచ్చేందుకు సీఎం రేవ ంత్ సర్కార్ అంతా సిద్ధం చేస్తోంది. ఈ విషయాన్ని ఖమ్మం పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క చెప్పారు. మీరు రైతులకే పథకాలు వర్తింప జేస్తున్నారు, రైతు కూలీలకు ఏమి లేవా అనడంతో భట్టి ఖమ్మంలో ఏ మాట చెప్పాల్సి వచ్చింది. అయితే ఇదే విషయంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రివిలేజ్ మోషన్ చేయాలంటూ గగ్గోలు పెట్టారు. ఈ విష యంపై స్పందించిన భట్టి విక్రమార్క మైక్ అం దుకొని మాటలకు పదును పెట్టారు.

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## రూ.లక్ష కోట్లు అప్పు మేము చేయలేదు

(మొదటి పేజీ తరువాయి)

తట్టుకోలేక పోతున్నారా, రైతులతో పాటు కూలీలకు తాము పథకాలు ప్రవేశ పెడుతున్నామన్నారు. అది కూడా ఓర్వలేక బీఆర్ఎస్ పథకం అమలుకు అడ్డు తగిలేందుకు విశ్వ ప్రయత్నం చేస్తుందన్నారు. అలాగే పదేళ్ల అప్పులు మిగిల్చి, ఇప్పుడు కాంగ్రెస్ సుపరిపాలన అందించడం ఏమాత్రం బీఆర్ఎస్ కు రుచించడం లేదని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ రూల్స్ బుక్ పై భట్టి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అసెంబ్లీ రూల్స్ బుక్ ను ఇష్టారీతిన మార్చిందని, ఆ రూల్స్ ఇప్పటికీ అమలవుతున్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయా ంలో అసెంబ్లీలో ప్లకార్డులు ప్రదర్శించరాదని రూల్స్ మార్చారని, కానీ ఇప్పుడు మాత్రం బీఆర్ఎస్ రూల్స్ పాటించడం లేదన్నారు. నాడు మీ స్వార్థం కోసం ఎన్ని మార్పులైనా చేస్తారు, నేడు ప్రభుత్వం మారితే అవి పాటించరా అంటూ భట్టి ప్రశ్నించారు.

## ఐదో ఆర్థికశక్తిగా ఎదిగిన భారత్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన చేసిన కృషి వల్లే భారత్ మహోన్నత దేశంగా ఆవిర్భవి ంచిందన్నారు. ఒక్క రక్తపు బొట్టు కూడా చిందించకుండా బ్రిటిష్ వారి నుంచి అధికార మార్పిడి జరిగిందన్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌పై అమిత్ షా విమర్శలతో విరుచుకుపడ్డారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే వారికి అపన్నహస్తం అందించారని అమిత్ షా పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ముస్లిం మహిళల హక్కులను ఏళ్ల తరబడి కాలరాశారని విమర్శించారు. ప్రజల అభిమానాన్ని పొందలేక..ఎన్నికల్లో ఓడిపోయి.. ఈవీఎంలను తప్పుబట్టడం సిగ్గుచేటన్నారు. హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల్లో ఓటమికి కారణం ఈవీఎంలే అని చెప్పిన కాంగ్రెస్.. ఝార్ఖండ్ గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.

## గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**- ట్రక్కును ఢీకొన్న ప్రైవేట్ బస్సు**

**- ఆరుగురు మృత్యువాత**

**గాంధీనగర్,డిసెంబర్17:** గుజరాత్ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. భావ్‌నగర్ జిల్లాలోని జాతీయ రహదారిపై డంపర్ ట్రక్కును ఓ ప్రైవేట్ బస్సు బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో ట్రాపాజ్ గ్రామ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. భావ్‌నగర్ నుంచి మహువ వైపు వెళు న్న బస్సు.. డంపర్ ట్రక్కును వెనుకనుంచి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా.. సుమారు 10 మంది గాయపడినట్లు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హర్షద్ పటేల్ తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

## బడిలో ఉండాల్సిన ఆస్పత్రి పిల్లలు పడకలపై ఉన్నారు..?

**● కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ హరీశ్‌రావు**

**హైదరాబాద్,డిసెంబర్ 17:** కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ పాఠశాలలన్నీ అధ్వాన్నంగా మారాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బడిలో ఉండాల్సిన పిల్లలు.. అనారోగ్యంతో ఆస్పత్రి పడకలపై ఉంటున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఖమ్మం జిల్లా దానవాయిగూడెం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో చోటు చేసుకున్న ఘటనపై హరీశ్‌రావు స్పందించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం ఖమ్మం జిల్లా దానవాయిగూడెం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో చదువుతున్న విద్యార్థిని ప్రాణాల మీదికి తెచ్చిం ది. మార్చి నుంచి నవంబర్ వరకు లక్ష్మీ భవానీ కీర్తి అనే విద్యార్థిని 15 సార్లు ఎలుకలు కొరికితే అధికారులు ఏం చేసున్నట్లు? అనేక సార్లు ఆస్పత్రికి వచ్చినా ఎందుకు సరైన వైద్యం అందించలేదు. తీవ్ర అనారోగ్యం పాలై మంచం పడితే అధికారులు ఏం చేస్తున్నట్లు? ఇది అత్య ంత అమానవీయ ఘటన అని హరీశ్‌రావు పేర్కొన్నారు. అనేకసార్లు రేబిస్ వ్యాక్సిన్ ఇవ్వడం వల్ల కాళ్లు చచ్చు పడిపోయిన దారుణమైన పరిస్థితి. గురుకులాల్లో ఇంత దారుణమైన పరిస్థితులు ఉంటే, గురుకుల బాటతో పేరుతో ఒక్కరోజు ప్రచారం చేసి చేతులు దులుపుకు న్నారు. కాంగ్రెస్ పాలనలో బడిలో పాఠాలు వినాల్సిన పిల్లలు, అనారోగ్యంతో ఆసుపత్రి పడకలపైకి చేరుతుం డడం ఆందోళన కలిగిస్తున్నది. ఇలాంటి ఘటనలు పున రావృతం కాకుండా చూడాలని, తీవ్రంగా అనారోగ్యం పాలైన లక్ష్మీ భవానీ కీర్తిని నిమ్స్ ఆసుపత్రికి తరలించి అత్యుత్తమ వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఎలుకలు కొరికిన ఇతర విద్యార్థుల ఆరోగ్యాలు సంరక్షించాలని, మంచి వైద్యం అందించాలని కోరుతున్నామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## అవినీతి ఆరోపణలపై కూడా చర్చకు రెడీ

(మొదటి పేజీ తరువాయి)

మీడియాలో పోస్టులు పెడితే పీడీ యాక్ట్ పెడతామని బెదిరిస్తున్నారని అన్నారు. కొడంగల్ రైతులు కూడా రేవంత్ రెడ్డికి ఓటేశామని బాధపడుతున్నారని కేటీఆర్ అన్నారు. పట్నం నరేందర్ రెడ్డి, లగచర్ల రైతులను అరెస్టు చేసి 35 రోజులైందని తెలిపారు. నాంపల్లి కోర్టులో లగచర్ల రైతులు, పట్నం నరేందర్ రెడ్డి కేసులపై వాదనలు ముగిశాయని చెప్పారు. మనకు అనుకూలంగా తీర్పు రాకుంటే హైకోర్టు, సుప్రీంకోర్టుకు కూడా వెళదామని స్పష్టం చేశారు. లగచర్ల రైతులకు న్యాయం జరిగేవరకు సర్కార్‌ను వదిలిపెట్టమని హెచ్చరించారు. కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని తుక్కుతుక్కుగా ఓడించే సత్తా పట్నం నరేందర్ రెడ్డికి ఉందని కేటీఆర్ తెలిపారు. నరేందర్ రెడ్డి గుండె ధైర్యానికి సెల్యూట్ చేయాలని అన్నారు. రేవంత్ రెడ్డి ఏడాది కింద రాష్ట్రమంతటా తిరిగి దొంగ హామీలు ఇచ్చారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలపై చర్చకు ఎక్కడికైనా సిద్ధమని స్పష్టం చేశారు. రూ.2లక్షల రైతు రుణమాఫీ ఎక్కడైనా పూర్తయ్యిందా అని ప్రశ్నించారు. దీనిపై చర్చకు వస్తారా అని సవాలు విసిరారు. ఒక్క ఊళ్లో అయినా వంద శాతం రైతు రుణమాఫీ చేసినట్లు చూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని తెలిపారు. ఏడాది కడుపు కట్టుకుంటే 49 కోట్లు మాఫీ చేస్తామని రేవంత్ బీరాలు పలికారని అన్నారు. కానీ ఇప్పటివరకు రైతుల ఖాతాలో 13 కోట్లకు మించి పడలేదని చెప్పారు. వానాకాలంలో రైతుభరోసాను ఎగ్గొట్టిండని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఇచ్చిన రూ.10వేల రైతుబంధు కూడా ఇవ్వడం లేదని అన్నారు. రాహుల్ గాంధీ నుంచి మొదలుపెడితే కాంగ్రెస్ నేతలు చెప్పినవన్నీ అబద్ధాలే అని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటేసినందుకు ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దించేందుకు ఏదైనా ఉపాయం ఉందా అని ప్రజలంతా అడుగుతున్నారని తెలిపారు. నీలి రంగు నక్కను ఎప్పుడు వదిలించుకుందామా అని తెలంగాణ సమాజం ఎదురుచూస్తోందని తెలిపారు. రోషం ఉన్నవాడైతే ప్రజల తిట్లకు రేవంత్ రెడ్డి ఎప్పుడో చచ్చిపోతుండే అని ఎద్దేవా చేశారు.

# హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతులుంటే సరే

**● వాటి జోలికి వెళ్లబోమన్న కమిషనర్ రంగనాథ్**

**● చెరువుల పరిసరాల్లో వ్యర్థాలు నింపితే చర్యలు**

**/హైదరాబాద్,డిసెంబర్ 17:** చెరువులను చెర పట్టి, ప్రభుత్వ భూములను కొల్లగొట్టి అక్రమ కట్టడాలను నిర్మించిన అక్రమార్కులకు హడలెత్తిస్తోన్న హైడ్రా సంచలన నిర్ణయం తీసుకుంది.. హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతులు తీసుకుని కట్టుకున్న నిర్మాణాల జోలికి వెళ్లబోమని హైడ్రా కమిషర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు.. హైడ్రా ఏర్పాటుకు ముందు అనుమతి తీసుకున్న, నిర్మించుకున్న ఇళ్లను కూల్చబోము అంటూ మరోసారి స్పష్టత ఇచ్చారు. జూలై తర్వాత నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఇళ్లపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. చెరువు చుట్టు పక్క ప్రక్కల ప్రాంతాల్లో నిర్మాణ వ్యర్థాలు డంప్ చేయకూడదని అంటూ హెచ్చరించారు. మంగళవారం హైడ్రా



కమిషనర్ రంగనాథ్ హైదరాబాద్ కూకట్‌పల్లిలో కాముని చెరువు, మైసమ్మ చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా కాముని చెరువులో అక్రమ నిర్మాణాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఏర్పడిన తర్వాత జరిగిన ఆక్రమ నిర్మాణాలను మాత్రమే తొలగిస్తామన్నారు. 2024 జూలై నాటికే అక్కడ నివాసాలు వుంటే వాటి జోలికి హైడ్రా వెళ్లదని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ నిబంధన వాణిజ్య సముదాయాలకు వర్తించదన్నారు. ప్రభుత్వ విభాగాల అనుమతులున్న నిర్మాణాల జోలికి కూడా హైడ్రా వెళ్లదంటూ క్లారిటీ ఇచ్చారు. కాముని చెరువు, మైసమ్మ చెరువు పరిసరాల్లో నివాసితులు చెరువులు కబ్జా కాకుండా చూడాలని స్థానికులకు విజ్ఞప్తి చేసారు. కాగా.. మూసాపేట, ఖైతలాపూర్ పరిధిలోని కాముని చేరువులో నిర్మాణ వ్యర్థాలతోపాటు మట్టిని నింపి కొంతమంది ఆక్రమిస్తున్నారని, చెరువులకు అనుసంధానంగా ఉండే కాలువలు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు రావడంతో హైడ్రా కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్య టించి.. అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కాముని చెరువులో మట్టిపోసినవారిని వదిలిపెట్టమని హెచ్చరించారు. సర్కారు విధా నాలకు అనుగుణంగా చెరువుల పరిరక్షణ కోసం పనిచేస్తున్నాం. పేదల జోలికి హైడ్రా మాత్రం రాదు. వాళ్ల ఇళ్లను కూల్చేస్తామనే ప్రచారాలను అస్సలు నమ్మొద్దని రంగనాథ్ విజ్ఞప్తి చేశారు.

# విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలి

**● జీవో 140ని సవరించాలి**

**● ఎంబీబీఎస్?, బీడీఎస్? విద్యార్థులకు హైకోర్టులో ఊరట**

**● రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ**

**/హైదరాబాద్,డిసెంబర్ 17:** తెలంగాణ రాష్ట్ర ఎంబీబీఎస్?, బీడీఎస్? విద్యార్థులకు హైకోర్టు బిగ్? రిలీఫ్?ను కల్పించింది. ఇతర రాష్ట్రాల్లో ఉన్నతమైన వైద్యవిద్య కోసం వెళ్లి చదువునభ్యసించిన తెలంగాణ విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో జీవో 140ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఏడాది ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల కోసం అప్లై చేసుకునే విద్యార్థులలో ఇంటర్ చదువుకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణ రాష్ట్రంలో చదివిన వారినే స్థానికులుగా పరిగణించేలా ప్రభుత్వం జీవో నెంబర్? 33ను జారీ చేసింది.



దీనిపై కొందరు బాధితులు అప్పుడే హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన ధర్మాసనం స్థానికతకు సంబంధించిన రూల్స్? అండ్? రెగ్యులేషన్స్?ను కొత్తగా రూపొందించాలని న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో అత్యున్నత ధర్మాసనమైన సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు గతంలో జరిగిన కౌన్సెలింగ్ ప్రక్రియకు అనుమతించింది. కోర్టులో పిటిషన్? వేసిన 135 మంది వైద్య విద్యార్థులకు కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వులను కూడా పరిగణనలోకి తీసుకోవాలంది. సుప్రీంకోర్టు తీర్పుపై ప్రభుత్వం న్యాయశాఖ సమీక్ష చేసింది. న్యాయస్థానం సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆ విద్యార్థులను కౌన్సెలింగ్‌కు అనుమతించింది. కోర్టును ఆశ్రయించిన 135 మంది విద్యార్థుల మెరిట్ జాబితాను ప్రత్యేకంగా మరోసారి విడుదల చేసింది. తెలంగాణలో ప్రస్తుతం 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 4,090 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి. వాటిలో 15 శాతం సీట్లు ఆలిండియా కోటా కింద భర్తీ అవుతున్నాయి. మిగిలిన సీట్లు తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకే కౌన్సెలింగ్‌లో అందుబాటులో ఉంటాయి. వీటికి అదనంగా ప్రైవేటు కళాశాలల్లో మరో 4,810 సీట్లు ఉన్నాయి. వీటిలో సగం కన్వీనర్ కోటా కింద భర్తీ అవుతాయి. మిగిలినవి బీ, సీ కేటగిరీ సీట్లుగా అందుబాటులో ఉన్నాయి.

## మూడు రోజుల్లో.. మూడు బిల్లులు

**/హైదరాబాద్,డిసెంబర్ 17:** అసెంబ్లీ శీతాకాల సమావేశాలు మూడో రోజుకు చేరాయి. మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. ముందుగా ప్రశ్నోత్తరాలు కొనసాగనుంది. ఆ తర్వాత మూడు కీలక బిల్లులు ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టనుంది. వాటిలో యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీల చట్ట సవరణ, జీఎస్టీ చట్ట సవరణ బిల్లులు ఉన్నాయి. బిల్లుల ఆమోదం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టనున్నారు. అదేవిధంగా టూరిజం పాలసీపై లఘు చర్చ జరగనుంది. కాగా, అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా జరుగుతున్నాయి. లగచర్లలో పోలీసుల దౌర్జన్యకాండ, గిరిజన రైతులపై థర్డ్ డిగ్రీ, రైతుకు బేడీలు వేసిన ఘటనను నిరసిస్తూ సోమవారం బీఆర్ఎస్ సభ్యులు చేసిన ఆందోళనలతో ఉభయసభలు దద్దరిల్లాయి. బాధిత రైతులకు న్యా యం జరిగేదాకా కాంగ్రెస్ సర్కార్‌ను వదిలేది లేదని గులాబీ పార్టీ హెచ్చరించింది. బీఏసీ సమావేశం తర్వాత మధ్యాహ్నం రెండున్నరకు శాసనసభ సమావేశం కాగానే పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యాటక బిల్లుపై చర్చ ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సభ్యులు ముందుగా లగచర్ల గిరిజన రైతులపై పోలీసులు సాగించిన దమనకాండపై చర్చించేందుకు అనుమతించాలని పట్టుబట్టారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ లగచర్ల రైతులపై పోలీసు దౌర్జన్యకాండను నిరసిస్తూ ఆందోళన చేపట్టారు. ఈ అంశంపై తాము ఇచ్చిన వాయిదా తీర్మానాలను ఆమోదించి చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. లగచర్లలో ఫార్మా పేరిట ప్రభుత్వ నిర్బంధ భూసేకరణను ప్రతిఘటించిన అమాయక గిరిజన రైతులపై సర్కార్ నిర్బంధకాండ, పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగం, నెల రోజులుగా వారిని జైళ్లలో బంధించిన అంశంపై చర్చ కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు వాయిదా తీర్మానం ఇచ్చారు. దీనిని తిరస్కరిస్తున్నట్టు స్పీకర్ ప్రకటించడంతో బీఆర్ఎస్ సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 'ఇదేమి రా జ్యం ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం దోపిడి రాజ్యం' 'నహీచలేగా నహీచలేగా.. తానాషాహీ నహీచలేగా' 'నహీచలేగా నహీచలేగా.. లాఠీ లూటీ నహీచలేగా' అంటూ పెద్దపెట్టున నినదించారు. శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జోక్యం చేసుకుంటూ, విపక్ష సభ్యులు సభాసంప్రదాయాలు పాటించాలని కోరారు. ఆందోళన విరమించాలని, మాట్లాడే అవకాశం కల్పిస్తామని సభాపతి సూచించారు. బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన కొనసాగించడంతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రూల్ బుక్‌లోని అంశాలను చదివి వినిపించారు. సభలో నినాదాలు చేయడం, ప్లకార్డులు ప్రదర్శించడం నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. అయినా బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన కొనసాగించడంతో నిరసన మధ్యనే మంత్రి జూపల్లి ప్రసంగం కొనసాగిం చాలని స్పీకర్ సూచించారు. విపక్ష సభ్యుల వద్ద ఉన్న ప్లకార్డులను తీసుకోవాలని మార్షల్స్‌కు స్పీకర్ ఆదేశించారు. మార్షల్స్ దగ్గరకు రావడంతో బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియంవైపు దూసుకెళ్లారు. బీఆర్ఎస్ సభ్యుల నినాదాలు, ప్లకార్డులు తీసుకునేందుకు మార్షల్స్ ప్రయత్నిం చడంతో కాసేపు ఉద్రిక్తత ఏర్పడింది.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే ఎంఐఎం ఊరుకోదు

**● ఆందోళన చేయటానికి సిద్ధంగా ఉన్నాం : అక్బరుద్దీన్ ఓవైసీ**



**/హైదరాబాద్,డిసెంబర్ 17:** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోతే ఎంఐఎం ఊరుకోదు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని బకాయిలను బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించింది. బీఆర్ఎస్ పెట్టిన బకాయిలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిందే అని ఓవైసీ డిమాండ్ చేశారు. శాసనసభలో జీరో అవర్ సందర్భంగా ఎమ్మెల్యే ఓవైసీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని ప్రస్తావించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, కాలేజీల యాజమాన్యాలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నిధుల విడుదల చేయకపోవడంతో 7 లక్షల మంది విద్యార్థులు ప్రతి ఏడాది నష్టపోతున్నారు. ఈ నిధులు విడుదల కాకపో వడంతో విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేసి కాలేజీలు నడుపుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడం కారణంగా.. 20 లక్షల మంది విద్యార్థులు తీవ్రంగా బాధపడుతున్నారు. 4 లక్షల మంది టీచింగ్ స్టాఫ్ సమయానికి జీతాలు పొందలేకపోతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం మరిచిపోవద్దు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడంతో చాలా కాలేజీలు మూతపడుతున్నాయి. ఏడాది కాలం నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు కూడా విడుదల చేయడం లేదు. ఇది బర్నింగ్ ఇష్యూ. దయచేసి అడుగుతున్నా.. సగంలో సగం అయినా నిధులు విడుదల చేయాలి. విద్యార్థుల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారు. ఏదో నోట్ చేసుకుంటున్నాం.. అని మంత్రులు చెప్పొద్దు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోవద్దు. తప్పకుండా నిధులు విడుదల చేయండి. ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లించడం ప్రభుత్వాల బాధ్యత. నిధులు విడుదల చేయకపోతే ఎంఐఎం పార్టీ ఆందోళనలు చేపడుతుంది. నిరసనలు వ్యక్తం చేస్తాం.

## ఫ్లెమింగ్ లేబొరేటరీస్ లిమిటెడ్ కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా కూన శ్రీశైలం గౌడ్ ఎన్నికయ్యారు





**మేడ్చల్:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా,శివంపేట్ మండల్ నవాబ్పేట్ విలేజ్ లోని ఫ్లెమింగ్ లేబొరేటరీస్ లిమిటెడ్ కంపెనీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారిని యూనియన్ ఉద్యోగులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యం,ఎంప్లాయిస్ తో కలిసి సమావేశం అయ్యారు. యూనియన్ సభ్యులను కూన శ్రీశైలం గౌడ్ గారు కంపెనీలో పనిచేసే ఎంప్లాయిస్ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎంప్లాయిస్ సమస్యలు ఏవైనా తాను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ టి. వెంకటేశ్వర్రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ మైసయ్య, దయాకర్, ఎస్. వి. సుబ్బారావు, బి.లక్ష్మణరావు, వెంకన్న, నర్సయ్య గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పి.డి.ఎస్.యు. నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి

**హైదరాబాద్ :** విద్యరంగ సమస్యలు పరిష్కరించాలని, విద్య రంగానికి పూర్తిస్థాయి విద్యాశాఖ మంత్రిని నియమించాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, విద్య రంగానికి రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నేడు పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో "చలో అసెంబ్లీ ముట్టడి" కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అసెంబ్లీ గేటు వద్ద శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్న పి.డి.ఎస్.యు రాష్ట్ర నాయకులను, విద్యార్థులను హైదరాబాద్ పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ప్రజలు, ప్రజాస్వామికవాదులు, మేధావులు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకురాలు కావ్య, కాకతీయ యూనివర్సిటీ నాయకురాలు పి.అనూషలు కోరారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీ మొదటి గేటు ముందు పి.డి.ఎస్.యు. చలో అసెంబ్లీ ముట్టడి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి సంఘ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కావ్య, అనూషలు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరినందుకు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థి సంఘ నాయకుల అక్రమ అరెస్టులకు పాల్పడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా గత రెండు రోజుల నుండి పి.డి.ఎస్.యు. విద్యార్థి సంఘ నాయకులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా అరెస్టులు చేస్తూ, పోలీస్ స్టేషన్లలో నిర్బంధిస్తు, అప్రజా స్వామికంగా, నిరంకుశంగా వ్యవహరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసులు అరెస్టు చేసిన పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, సహాయ కార్యదర్శి కాంపాటి పృథ్వి, ఎస్.అనిల్, నరేందర్, భాస్కర్, సాయి, సురేష్, వి.వెంకటేష్ , రాకేష్ లతో పాటు అరెస్టు చేసిన మరో 100 మందిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. నాయకులు సాధన, పూజిత,స్వాతి, అఖిల,జ్యోతి, రమేష్, సంజయ్,సుమంత్, బాలు, కళ్యాణ్ అశ్విన్, తదితరులు పాల్గొన్నారు.

## అజం జాహి కార్మిక భవన స్థలం జోలికి వస్తే ఊరుకోం ఉద్యమిస్తాం -ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**తెలంగాణ లో రాష్ట్ర ముఖ్యమంత్రి హైడ్రా పేరుతో పేద ప్రజల పొట్టగొడుతున్నారు.**
**వరంగల్ లో జిల్లా మంత్రి 3000 మంది కార్మికుల భవన స్థలం యొక్క కబ్జాను సమర్ధిస్తూ వారి పొట్టగొడుతున్నారు.**
**ఇదేనా తెలంగాణకు వరంగల్ కు కావలసిన మార్పు.**







**వరంగల్ :** అజం జాహి కార్మిక భవన స్థలం కబ్జాను ఖండిస్తూ ఈరోజు స్థలం యొక్క ప్రాంగణాన్ని పరిశీలించిన నగర మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు గారు, మాజీ శాసనసభ్యులు %డ% రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ గారు, మాజీ జిల్లా అధ్యక్షులు వంగాల సమ్మిరెడ్డి గారు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా గారు, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ గారు విలేకరుల సమావేశంలో ప్రదీప్ రావు గారు మాట్లాడుతూ వరంగల్ కార్మికుల సభలు సమావేశాలకు గత 75 సంవత్సరాలుగా ఉపయోగపడ్డా అజం జాహి కార్మిక భవన స్థలం కబ్జా గురి కావడం చాలా బాధాకరం, అజం జాయి కార్మిక భవన ప్రాంగణంలో సోమవారం వాణిజ్య భవన సముదాయానికి భూమి పూజ జరిగింది నగరంలో ప్రముఖ బట్టల వ్యాపారవేత్త ఆధ్వర్యంలో నిర్వహించిన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ గారి భర్త మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ముఖ్యఅతిథిగా హాజరు కావడానికి తప్పుపట్టారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కార్మికుల భవనం కబ్జాకు గురి కావడంతో అప్పుడు మాజీ ఎమ్మెల్సీ మురళీధర్ రావు గారు వారికి అండగా ఉండాలని చెప్పి ఇప్పుడు కబ్జాలకు పాల్పడ్డ వ్యక్తుల చందన చేరి ఏకంగా భవన నిర్మాణానికి భూమి పూజకు రావడం ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు, కార్మికులు పైసా పైసా కూడబెట్టి 75 సంవత్సరాలు క్రితం నిర్మించుకున్న కార్మిక భవనాన్ని కూల్చి కమర్షియల్ కాంప్లెక్స్ కట్టడాన్ని పండించి కార్మిక భవన పరిరక్షణ కోసం భారతీయ జనతా పార్టీ పక్షాన కార్మికులకు కార్మిక సంఘాలను ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమిస్తానని ప్రకటించారు మరియు ఈ యొక్క కార్మిక భవన స్థలాన్ని కబ్జా చేసి కొనుగోలు చేసిన అని అంటున్న ప్రముఖ బట్టల వ్యాపారవేత్త ఇప్పటికైనా మంచి మనసుతో ఆ స్థలాన్ని తిరిగి కార్మికుల సంక్షేమ భవనం కోసం ఇవ్వవలసిందిగా కోరారు.

# పెట్టికోట గ్రామంలో రెవెన్యూ సదస్సులు



**కొలిమిగుండ్ల, డిసెంబర్ 17, ( న్యూస్ 9):**కొలిమిగుండ్ల మండలంలోని పెట్టికోట గ్రామంలో రెవెన్యూ సదస్సులను మంగళవారం నిర్వహించారు. ఈ సదస్సులో తహసిల్దార్ బాల ఈశ్వర్ రెడ్డి, ఇంకా రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసమే ఏపీ ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని గ్రామంలోని రైతులు వినియోగించుకోవాలని తహసిల్దార్ బాల ఈశ్వర్ రెడ్డి అన్నారు. భూ సమస్యలు ఉన్నవారు అర్జీలను తహసిల్దార్ బాల ఈశ్వర్ రెడ్డికి రైతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు గొంగటి హుసేన్ రెడ్డి, గొంగటి నారాయణరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శివారెడ్డి, ఇంకా గ్రామ సచివాలయ సిబ్బంది రెవెన్యూ అధికారులు గ్రామ రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## రామాపురం గ్రామంలో బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేసిన అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఐ. వి. ఉగ్రసేనారెడ్డి...



**కొలిమిగుండ్ల, డిసెంబర్ 17, ( న్యూస్ 9):**రోడ్ల భవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో తామంతా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నామని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిరుపేద బడుగు బలహీన వర్గాల వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఐ. వి . ఉగ్రసేనారెడ్డి అన్నారు. రామాపురం గ్రామానికి చెందిన మల్లెల మహబూబ్ బాషా అనే వ్యక్తి రెండు నెలల కిందట ఓన్లీ హాస్పిటల్ నందు డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన తర్వాత అతను రెండు రోజులకు మరణించాడు. మృతుని భార్య కుమారుడు కలిసి టిడిపి నాయకుడు ఉగ్రసేనారెడ్డిని సంప్రదించగా ఆయన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో మాట్లాడి మృతుని కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ద్వారా వచ్చిన సహాయాన్ని ఐ వి. ఉగ్రసేనారెడ్డి బాధితులకు అందజేశారు.

## వరంగల్ కార్మిక భవనాన్ని కూల్చివేతపై భాజపా నేతల ఆగ్రహం - భవనాన్ని రక్షించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి"



**వరంగల్:** వరంగల్ జిల్లాలో కార్మిక భవనాన్ని కూల్చివేయడంపై జిల్లా బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భవనాన్ని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం అన్యాయం అని పేర్కొంటూ, తక్షణమే తెలంగాణ ముఖ్యమంత్రి ఈ అంశాన్ని సమీక్షించి భవనాన్ని రక్షించాలని కోరారు. కార్మికుల హక్కులకు తీవ్ర విఘాతం కలిగించే ఈ చర్యను భాజపా నాయకులు తప్పుబట్టారు. "కార్మికుల సంక్షేమానికి నిర్మించిన భవనాన్ని ప్రైవేటీకరించడం అసహ్యకరమైన చర్య. కార్మికుల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకుని భవనాన్ని తిరిగి ప్రభుత్వ అధీనంలోకి తీసుకురావాలి" అని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి నాయకులు పాల్గొని, తమ నిరసన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కార్మిక హక్కుల పరిరక్షణ కోసం మరింత గట్టి పోరాటం చేస్తామని వారు ప్రకటించారు.

## రంగల్లోని అజంజాహి మిల్లు కార్మికుల ఆఫీసు నిన్నకూల్చివేసిన సంఘటనపై ఆల్ ట్రేడ్ యూనియన్స్ సమావేశము



**వరంగల్:** రంగల్లోని అజంజాహి మిల్లు కార్మికుల ఆఫీసు నిన్నకూల్చివేసిన సంఘటనపై ఆల్ ట్రేడ్ యూనియన్స్ సమావేశము నరప్రతాప అధ్యక్షతన అజంజాహి గ్రౌండ్ వాటర్ ట్యాంక్ దగ్గర జరిగినది ఇందులో సిఐటియు నుండి ఇనుముల శ్రీనివాస్ ఎస్ బాబు ఐ ఎఫ్ టి నుండి గంగుల దయాకర్ ఏఐసిటియు నుండి నర ప్రతాప్ ఏఐటీయూసీ నుండి ఎండి కాసిం మిల్లు కార్మికులు పాల్గొనడం జరిగింది ఇందులో మిల్లు యూనియన్ ఆఫీసును మిల్లు యూనియన్కు గాని కార్మికులకు గాని ఎటువంటి మందస్తు సమాచారం ఇవ్వకుండా ఆకస్మాత్తుగా నిన్న కూల్చివేసిన విషయాన్ని అన్ని కార్మిక సంఘాలు ఖండించడం జరిగింది కూల్చివేసిన కాసం పుల్లయ్య షాపింగ్ మాల్స్ యజమాన్యంపై చట్టపరమైన చర్యలు ప్రభుత్వం వెంటనే తీసుకోవాలని అట్టి స్థలంలో కార్మికులందరికీ ఉపయోగపడే విధంగా కార్మిక సంక్షేమ భవనం కట్టివాలని తీర్మానించనైనది లేని పక్షంలో వరంగల్లో ఉన్న కార్మికులందరి నీఐక్యం చేసి సమస్య పరిష్కారమయ్యేంతవరకు దశలవారీగా పోరాడాలని తీర్మానించుకోననైనది కావున వెంటనే ప్రభుత్వం చరువ తీసుకొని కార్మికులకు న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము

## అదనపు డీసీపీ సంజీవ్ కు డీసీపీగా పదోన్నతి



**వరంగల్:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో అర్మడ్ రిజ్వడ్ విభాగం అదనపు డీసీపీ గా విధులు నిర్వహిస్తున్న పి. సంజీవ్ కు పదోన్నతి పై సైబరాబాద్ కమిషనరేట్ అర్మడ్ రిజ్వడ్ విభాగం డీసీపీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన డీసీపీ సంజీవ్ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ మర్యాదపూర్వకం కలుసుకొని మొక్కను అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ముందుగా సంజీవ్ కు అభినందనలు తెలియజేసారు. పదోన్నతులతో పాటు బాధ్యతలు పెరుగుతాయని, అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వహించే అధికారులు విధుల్లో రాణిస్తారని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## తండా ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలి

**అసెంబ్లీలో మాట్లాడిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**వర్ధన్నపేట,డిసెంబర్17( న్యూస్ 9 ):**-వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వర్ధన్నపేట మున్సిపాలిటీ లోని తండా వాసులను అన్ని విధాలుగా ఆదుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు.మంగళవారం అసెంబ్లీలో మాట్లాడుతూ మున్సిపాలిటీ నుంచి వాసులను తొలగించి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటానని నేను నా అసెంబ్లీ ఎన్నికల సమయంలో తండావాసులకు తాను మాటిచ్చానని చెప్పారు.నా వర్ధన్నపేట నియోజకవర్గ గత పది సంవత్సరాలలో అభివృద్ధికి నోచుకోలేదని ప్రభుత్వం నా నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించి నాకు ఎక్కువ నిధులు కేటాయించాలని అసెంబ్లీలో స్పీకర్ ద్వారా ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,మంత్రులను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు.

# భారత్ - అర్మేనియా దేశాల మధ్య దౌత్య సంబంధం బలోపేతం చేద్దాం

**లోక్ సభలో స్పీకర్ తో పాటు ఇరు దేశాల మధ్య చర్చల్లో పాల్గొనడం సంతోషం.**
**- నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరి**





భారతదేశం - అర్మేనియా దేశాల మధ్య దౌత్య సంబంధం బలోపేతం కోసం కృషి చేద్దాం అని, భారత్ - అర్మేనియా దేశాల మధ్య చర్చల్లో లోక్ సభ స్పీకర్ తో పాల్గొనడం సంతోషంగా ఉందని నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.మంగళవారం ఢిల్లీలో లోక్‌సభ స్పీకర్ శ్రీ ఓం ప్రకాష్ బిర్లా అధ్యక్షతన భారతదేశం- అర్మేనియా మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. ఈ చర్చల్లో హాజరయ్యే అవకాశం నాకు లభించిందని బైరెడ్డి శబరి చెప్పారు.దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవడం, వివిధ రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకోవడం, పరస్పరవృద్ధి, అభివృద్ధికి అవకాశాలను అన్వేషించడంపై చర్చలు దృష్టి సారించాయని, ప్రపంచం, ప్రాంతీయ సమస్యలపై భాగస్వామ్య విలువలు, సహకారానికి నిబద్ధతను నొక్కిచెబుతూ, సంభాషణను పెంపొందించడానికి, ఆలోచనలను మార్పిడి చేయడానికి, రెండు దేశాల మధ్య సంబంధాలను మరింతగా పెంచుకోవడానికి ఈ సమావేశం ఒక వేదికగా పనిచేస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

## గోపాలపురం వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన కరుటూరి నరసింహారావు.

**ఉపాధ్యక్షురాలిగా మైగాపుల పుష్పావతి**





**రావులపాలెం,**డి.సి అధ్యక్షులుగా కరుటూరి. ఉపాధ్యక్షురాలిగా పుష్పావతి ఎన్నిక.గోపాలపురం వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ( డి.సి) అధ్యక్షులుగా కొత్తపేట నియోజకవర్గ పరిధిలోని ఆత్రేయపురం మండలంలోని అంకంపాలెం నీటి సంఘం అధ్యక్షులు కరుటూరి నరసింహారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంగళవారం నాడు రావులపాలెం మండల పరిషత్ కార్యాలయంలో రావులపాలెం, ఆత్రేయపురం, కొత్తపేట మండలాలకు చెందిన ఏడు సాగునీటి సంఘాలకు సంబంధించి వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికను కొత్తపేట ఆర్డీవో, ఎన్నికల అధికారి పి. శ్రీకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నెల 14వ తేదీన జరిగిన నీటి సంఘాల ప్రాదేశిక ఎన్నికల్లో అధ్యక్షులుగా ఎన్నికైన వారి తో ఈ ఎన్నిక జరిగింది. డి.సి అధ్యక్షుడిగా కరుటూరి నరసింహారావు,ఉపాధ్యక్షురాలుగా గోపాలపురం నీటి సంఘం అధ్యక్షురాలు మైగాపుల పుష్పావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.ఓ, ఆత్రేయపురం తహశీల్దార్ టి.ఆర్. రాజేశ్వరరావు, రావులపాలెం తహశీల్దార్ బి.ముక్తేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.నూతనంగా అధ్యక్షులు ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కరుటూరిని. మైగాపులను నూతన కార్యవర్గాన్ని కొత్తపేట నియోజకవర్గ ఎన్డియే శాసనసభ్యులు బండారు సత్యానందరావు, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ,జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇంచార్జి బండారు శ్రీనివాస్.బీజేపీ కొత్తపేట నియోజకవర్గ కో కన్వీనర్ గండ్రోతు వీరగోవిందరావు,టీడీపీ రావులపాలెం మండల అధ్యక్షులు గుత్తుల పట్టాభిరామారావు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు తోట స్వామి.బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దింశెట్టి శ్రీనివాసరావు, మైగాపుల గురవయ్య నాయుడు.టీడీపీ బీజేపీ జనసేన కూటమి నాయకులు అభినందించారు.


## లగచర్ల రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి

**వర్దన్నపేటలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం**
**మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి**



**వర్దన్నపేట,డిసెంబర్17( న్యూస్ 9):-** లగచర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తూల్ల కుమార స్వామి డిమాండ్ చేశారు.మంగళవారం వర్దన్నపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమ కేసులు బనాయించడం కాకుండా వారిపై థర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకొని వారిని విడుదల చేయాలని కోరారు.రైతులను జైల్లో నిర్బంధించి,సంకెళ్లు వేసి, నియంత,అమానవీయ,అణచివేత విధానాలు అవలంభిస్తున్న ఈ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలెందర్ రెడ్డి, కౌన్సిలర్ తోటకూరి రాజమణి,నాయకులు కొండేటి శ్రీనివాస్,ఐత ఎల్లయ్య,కొండేటి సుధాకర్,అంబటి ఎల్లస్వామి,ఏరుకొండ వేణుగోపాల్ రావు,తిరుపతి సురేష్,కళింగరావు,రహీం,వసంత్ నాయక్, మరుపట్ల వంశీ,తదితరులు పాల్గొన్నారు.

## కొండపర్వ శిఖలో మరో ఆణిముత్యం కోపూరి మల్లిబాబు





**విస్సన్నపేట: న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**విస్సన్నపేట మండలం కొండపర్వ గ్రామానికి చెందిన కోపూరి నరసింహారావు,ధనలక్ష్మి దంపతుల కుమారుడు కోపూరిమల్లిబాబు అమెరికా దేశంలోని వర్జీనియా యూనివర్సిటీలో ఎంఎస్ ఎమ్మెస్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత కావడం గ్రామం యావత్తు గర్వించ దగిన అంశం ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమారుడు చిన్నప్పటి నుంచి చాలా చురుకుగా ఉండేవాడని కష్టపడే తత్వం ఉందని అటువంటి వాడిని ప్రోత్సహించాలని కూలి పని చేసుకునే ఒక సామాన్య పేద కుటుంబానికి చెందిన మేము మా కుమారుడని కష్టపడి చదివించుకున్నామని ప్రభుత్వము నుండి ఎటువంటి ప్రోత్సాహం లేకపోయినా అమెరికా పంపించి ఎన్నో కష్టాలు పది కూలి నాలి చేసుకుంటూ ఎమ్మెస్ చేపిస్తున్నామని మేము చేసే కష్టాన్ని దగ్గరగా చూసి గ్రహించి తను మా నమ్మకాన్ని నిలబెట్టి ఈ రోజు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత కావటం మాకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు ఈ సందర్భంగా మల్లి బాబు యొక్క బాబాయి అయిన సామాన్య ప్రయివేటు పాఠశాల ఉపాధ్యాయుడు కోపూరి మారీశ్వరరావు మాట్లాడుతూ మల్లి బాబు చిన్నప్పుడు నుంచి కూడా బాగా చదివి తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ఈరోజు ఒక ఉన్నత స్థానానికి చేరుకోవటం మా కుటుంబానికి చాలా సంతోషంగా ఇచ్చిందని తెలియచేసారు.సందర్భంగా గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక కార్యకర్త బోట్ల శివ సత్యనారాయణ మాట్లాడుతూ మల్లి బాబుకి మనస్పూర్తిగా అభినందలు తెలియజేస్తూ భవిష్యత్తులో మల్లిబాబు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నలుగురికి ఆదర్శవంతంగా ఉండాలని కోరుకున్నారు ఈ విషయం తెలిసి పలువురు మల్లిబాబుకు శుభాకాంక్షలు తెలిపారు

# యువకుడి ప్రాణాలు బలిగొన్న ఆన్ లైన్ బెట్టింగ్

**-లక్షల్లో బెట్టింగ్ పెట్టి అప్పుల పాలైన యువకుడు**
**-తీవ్ర మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య**
**-ఇద్దరు కొడుకులను కోల్పోయి తీవ్ర విషాదంలో కుటుంబం**



**వర్ధన్నపేట,డిసెంబర్17 ( న్యూస్ 9 ):**-ఆన్ లైన్ బెట్టింగ్ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. పబ్జి గేమ్ ద్వారా పరిచయమైన ఓ యువకుడు ఆన్ లైన్ బెట్టింగుల జూదంలోకి దించాడు.అతగాడి మాటలు నమ్మి ఓ యాప్ ద్వారా రూ.లక్షల్లో బెట్టింగ్ పెట్టిన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలానికి చెందిన ఓ యువకుడు అప్పులపాలై మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు.సోమవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన కుటుంబంలో తీరని విషాదాన్ని మిగిలించింది.బాధిత కుటుంబం,స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వర్ధన్నపేట మండలంలోని బండౌతపురం గ్రామానికి చెందిన మరుపట్ల సోమయ్య-యాకమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు.పెద్దకుమారుడు ఆశీర్వాదం కరోనా సమయంలో మృతిచెందగా,చిన్న కుమారుడు మరుపట్ల హనూక్ (30) గ్రామంలోని పెట్రోల్ పంపులో పనిచేస్తున్నాడు.కూలీ నాలీ చేసుకుని జీవించే ఆ కుటుంబంలో ఆన్ లైన్ బెట్టింగ్ తీరని విషాదాన్ని నింపింది.పెద్దకుమారుడు చనిపోయిన బాధలో నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తల్లిదండ్రులకు హనూక్ ఆత్మహత్య గుండెకోతనే మిగిల్చింది.కొన్ని నెలలుగా హనూక్ ఆన్ లైన్ లో ఓ యాప్ లో బెట్టింగ్ పెట్టడం ప్రారంభించాడు.పెట్టిన డబ్బుకు రెట్టింపు వస్తుండటంతో మరింత ఆశతో రూ.లక్షల్లో బెట్టింగులు పెట్టడం ప్రారంభించాడు. ఇలా సుమారు రూ.లక్షల వరకు అప్పులు కావడంతో వాటిని తీర్చలేక తీవ్ర ఒత్తిడికి గురైన హనూక్ సోమవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు.దీంతో మూడేళ్ల వ్యవధిలో ఇద్దరు కుమారులను కోల్పోయిన ఆ తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమవుతున్నారు. పబ్జి గేమ్ ద్వారా పరిచయమైఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైజాగ్ కు చెందిన ఓ యువకుడికి మరుపట్ల హనూక్ పబ్జి గేమ్ ద్వారా పరిచయమైనట్లుగా మృతుని స్నేహితులు చెబుతున్నారు.హనూక్ ఖాళీ సమయాల్లో పబ్జీ గేమ్ అడుతుండేవాడని,అందులో పరిచయమైన ఓ వ్యక్తితో గేమ్ ఆడేవాడని అలా పరిచయమైన ఆ వ్యక్తితో చాలా సన్నిహితంగా మాట్లాడేవాడని చెబుతున్నారు.ఈ క్రమంలోనే ఏపికి చెందిన ఆ వ్యక్తి హనూక్ ను ఆన్ లైన్ బెట్టింగ్ వైపు మళ్లించాడని, డబ్బులు చాలా సంపాదించ వచ్చని చెప్పడంతో ఆశపడిన హనూక్ డబ్బులు పెట్టడం ప్రారంభించాడు.ఇలా యాప్ లోనే కాకుండ వైజాగ్ కు చెందిన వ్యక్తికి కూడా ఫోన్ పే ద్వారా డబ్బులు పంపి బెట్టింగులు పెట్టించేవాడని చెబుతున్నారు. ఇలా డబ్బులు ఎక్కువ మొత్తంలో తీసుకున్న ఏపీకి చెందిన వ్యక్తి చివరకు హనూక్ కు డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టడం ప్రారంభించాడని, దీంతో ఓసారి హనూక్ వైజాగ్ వెళ్లి తన డబ్బులు తనకు ఇవ్వాలని గొడవ పెట్టుకోవడంతో కొంత నగదు ఇచ్చినట్లు తెలుస్తోంది.వీరిద్దరి మధ్య లావా దేవీలతో పాటు ఇతర కారణాలు కూడా ఆత్మహత్యకు కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్నారు.ఆదివారం కూడా హనూక్ ఆన్ లైన్ ద్వారా వైజాగ్ కు చెందిన వ్యక్తికి రూ.వేలు పంపినట్లు అతడి స్నేహితులు చెబుతున్నారు. అయితే హనూక్ ఆత్మహత్య విషయం తమ దృష్టికి వచ్చిందని,ఎలాంటి రాత పూర్వక పిర్యాదు అందలేని వర్ధన్నపేట పోలీసులు చెబుతున్నారు.

# విపత్తుల నివారణపై విద్యార్థులకు ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం అవగాహన సదస్సు

**- ఎన్డిఆర్ఎఫ్ టీం లీడర్ బబ్లు బిశ్వాస్ - మండల విద్యాధికారి దాసరి లక్ష్మి**



**మంథని / పెద్దపల్లి, చేరాల రవీందర్, డిసెంబర్-17 (న్యూస్ 9):** పెద్దపల్లి జిల్లా, మంథని మండలం గుంజపడుగు లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో మంగళవారం 10 వ బెటాలియన్ కు చెందిన నేషనల్ డిజాస్టర్



రెస్పాన్స్ ఫోర్స్ బృందం అవగాహన సదస్సు నిర్వహించారు.గాయాలు తగిలినప్పుడు రక్తస్రావం కాకుండా ఏవిధంగా కట్లు కట్టాలి,గుండె ఆగిపోయినపుడు సిపిఆర్ చేయడం,పాము కాటు వేసినపుడు ప్రథమ చికిత్స ,పిడుగులు పడినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,అగ్నిప్రమాదాలు ,వరదలు ,భూకంపాలలాంటి విపత్తు లు జరిగినపుడు తక్షణం వాటిని ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహనా మాక్ డ్రిల్ నిర్వహించారు.దీనిలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అనేక విషయాలపై అవగాహన పొందారు. మండల విద్యాధికారి దాసరి లక్ష్మి మాట్లాడుతూ.....ఇట్లాంటి అవగాహన కార్యక్రమాల వలన విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరగడం తో పాటు ఏదైనా విపత్తులు సంభవించినపుడు తమను తాము కాపాడుకోవడంతో పాటు తమ చుట్టూ వున్నా అనేక మంది ని కాపాడడానికి తోడ్పడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్డిఆర్ఎఫ్ బృందాన్ని అభినందించారు.ఈ కార్యక్రంలో 10 వ బెటాలియన్ ఎన్డిఆర్ఎఫ్ టీం లీడర్ బబ్లు బిశ్వాస్,ఉపాధ్యాయులు కర్రు సురేష్,సంగీత,రవి,వి స్వామి,రవీందర్,కే.స్వామి సమ్మయ్య,భూమయ్య,నరేందర్,విజయలక్ష్మి ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారాలతో పబ్బం గడుపుతున్న ప్రభుత్వం

**భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్**



**వర్ధన్నపేట, డిసెంబర్ 17 (న్యూస్ 9):-** కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెప్పి అసత్య ప్రచారాలతో పబ్బం గడుపుతోందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని దుయ్యబడ్డారు. డిసెంబర్ 9వ తేదీ సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా రైతు పండుగ పేరుతో మహబూబ్ నగర్ లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి రైతులకు రెండు లక్షల వరకు ఉన్న రుణాన్ని మాఫీ చేస్తున్నామని చెప్పి అన్ని ప్రధాన పత్రికల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్న ప్రభుత్వం బహిరంగ సభ ముగిసి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఆర్భాటంగా చేసుకున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో మాఫీ అయిన మొత్తాన్ని జమ చేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అసత్య ప్రచారాలు అబద్ధపు మాటలు మానుకొని పనులు చేసి చేతల్లో చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీల పేరుతో ఇప్పటికే ప్రజల్ని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా కూడా రైతులను మభ్యపెట్టి బ్యాంకుల చుట్టూ కాళ్లు అరిగేలా తిప్పు కుంటుందని ఇలా చేయడం వల్ల రైతులు తమ పనులు మానుకొని ఎంతో నష్టపోవాల్సి వస్తుందని ఆయన ఆరోపించారు.

# రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- భూసేకరణ చట్టం అమలు చేయకుండా అరాచకాలు చేస్తుండ్లు**
**- రైతులను జైల్లో పెట్టిన చరిత్ర రేవంత్ సర్కార్దే**
**- జైల్లో ఉన్న రైతులను వెంటనే విడుదల చేయాలే**
**- మంథని మాజీ ఎమ్మెల్యే...**
**- పెద్దపల్లి జిల్లా మాజీ జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్**





**మంథని /పెద్దపల్లి, చేరాలరవీందర్, డిసెంబర్- 17 ( న్యూస్ 9):** దేశానికి అన్నం పెట్టే రైతులను జైల్లో పెట్టిన చరిత్ర రేవంత్ సర్కార్కే దక్కుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు లగచర్ల రైతులను రేవంత్ సర్కార్ నుంచి కాపాడాలని, రేవంత్ సర్కార్కు కనువిప్పు కల్గిగేలా చూడాలని కోరుతూ మంథని పట్టణం ప్రధాన కూడలిలోని బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్కు ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గొప్పగా రచించిన బారత రాజ్యాంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అపహాస్యం చేస్తోందని ఆయన విమర్శించారు. రైతును రాజుగా చూసే ఈ దేశంలో రాష్ట్రంలో 35రోజులుగా బెయిల్ రాకుండా ఏదో సాకు పెడుతూ రైతులను జైల్లోపెట్టించారని, రైతుల చేతులకు బేడీలు వేసి చిత్రహింసలకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని సెక్షన్ 3ని అనుసరించి తెలంగాణ తెచ్చుకున్నామని, పదేళ్ల కాలంలో కెసిఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా వర్థిల్లారని, కానీ ఈనాడు అన్నం పెట్టే రైతులు 35రోజులుగా జైల్లో మగ్గుతున్నారని అన్నారు. వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్న తమకు భూములే దిక్కు అని, భూములు లేకుండా బతుకలేమని లగచర్ల రైతులు తమ గోడు వెల్లబోసుకుంటున్నా వాళ్ల మాటలు వినకుండా భూసేకరణ చట్టం అమలుచేయకుండా రాత్రి సమయంలో తండాలపై సీఎం అన్న తిరుపతిరెడ్డి, ఆయన మాఫియా మిడుతల దండుల్లా పడి భూములు గుంజకున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వానికి భూములు అవసరమైతే భూసేకరణ చట్టం ద్వారా సేకరణ చేయాలే కానీ ఇలా దౌర్జన్యాలు చేయడం ఎక్కడా చూడలేదన్నారు. రేవంత్రెడ్డి అధికారంలోకి రాకముందు ఒక మాట మాట్లాడి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను వంచించి మోసం చేస్తున్నాడని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో ఏ వర్గం ప్రశాంతంగా లేదని, ప్రశ్నిస్తే దాడులు, కేసుల బనాయిస్తున్నారని అన్నారు. ఒకప్పుడు పోలీస్ వ్యవస్థ అంటే ప్రజల్లో ఒక నమ్మకం ఉండేదని, కానీ ఈనాడు పోలీస్శాఖ సైతం అపహాస్యం పాలవుతోందన్నారు. ప్రభుత్వ అనాలోచిత విధానాలు, ముఖ్యమంత్రి నిర్ణయాలతో దేశ చరిత్రలో ఎక్కడా జరుగని విధంగా లగచర్లలో కలెక్టర్ను నెట్టివేశారని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా సీఎం రేవంత్రెడ్డి, కాంగ్రెస్ సర్కార్కు కనువిప్పు కల్గి జైల్లో ఉన్న రైతులను విడుదల చేయాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కుమారు,బి ఆర్ ఎస్ నాయకులు తగరం శంకర్ లాల్, మాజీ ప్రజా ప్రతినిధులు, మంథని సత్యం,శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములు సిమెంట్ కంపనీ పాలు, కంపెనీలో మంత్రి తమ్మునికి వాటాలు

**- ఎస్సీ, ఎస్టీల భూములు అన్యాక్రాంతం**
**- 2008లో మంత్రి అనుచరుల పేరిట దొంగ పట్టాలు**
**- ఈ నెల 10న దక్కన్ సిమెంట్ కంపనీకి బదలాయింపు**
**- బాధిత రైతులకు తిరిగి రిజిష్ట్రేషన్ చేసే వరకు పోరాడుతం**
**- పలిమెల మరో లగచర్లగా మారుతుందని హెచ్చరిక**
**- బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం ఇంచార్జ్ పుట్ట మధూకర్**
**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్**





**మంథని, పెద్దపల్లి, చేరాలరవీందర్, డిసెంబర్ -17( న్యూస్ 9):** మంథని నియోజకవర్గం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం : మంత్రి శ్రీధర్బాబు తన తమ్ముడు శ్రీనుబాబుకు దక్కన్ సిమెంట్ కంపనీలో వాటాల కోసం మారుమూల పలిమెల రైతుల భూములను అన్యాక్రాంతం చేస్తున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మంగళవారం పలిమెల మండలంలోని బాధిత రైతుల భూములను సందర్శించి ఆక్కడనే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధిత రైతులతో కలిసి మాట్లాడారు. పలిమెల మండలంలోని బోడాయిగూడెం, పంకెన, పలిమెలకు సంబంధించిన సుమారు 300 మంది రైతులు తాత తండ్రుల నుండి కాస్తులో ఉండి పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్న భూములు శ్రీధర్బాబు అనుచరులైన వనం రాంచందర్రావు, చొప్పరి సదానందం, రొడ్డ బాపు, బండారి సదానందం, బొల్లెపల్లి వెంకటస్వామిగౌడ్, తాటి గోపాల్గౌడ్, పులి రాజేశం, తుల్సెగారి తిరుపతి పటేల్, పున్నం మధూకర్రెడ్డి, చల్ల జక్కిరెడ్డితో పాటు మరికొంత మంది పేరిట 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో శ్రీధర్బాబు విప్గా ఉన్న సమయంలో 300 ఎకరాల వరకు మహ్మద్ కమాలుద్దీన్ అనే వ్యక్తి ద్వారా మంథని రిజిస్ట్రేషన్ చేయించినట్లు ఆయన తెలిపారు. ఇప్పుడు గెలిచి పరిశ్రమల మంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత తన అనుచరుల పేరిట ఉన్న భూములను సుమారు 200 ఎకరాల వరకు ఈ నెల 10వ తేదీన దక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ కంపనీ పేరు మీదకు మార్పించారు. ప్రతిగా దక్కన్ సిమెంట్ కంపనీలో ఆయన సోదరుడు శ్రీనుబాబుకు 50 శాతం వాటా ఒప్పందం చేసుకున్నారని ఆయన ఆరోపించారు. తన తమ్మునికి సిమెంట్ కంపనీలో వాటా కోసం ఎస్సీ, ఎస్టీ రైతుల భూములను లాగేసుకోవడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. బాధిత రైతులను పోలీసులతో బెదిరించి సదరు భూములను సిమెంట్ కంపనీకి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, సిమెంట్ కంపనీ పేరిట రిజిస్ట్రేషన్ చేసిన భూముల రిజిస్ట్రేషన్ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత రైతుల భూములు లాక్కునే ప్రయత్నం చేస్తే పలిమెల మరో లగచర్ల అవుతుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పరిశ్రమల మంత్రిగా ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తాడని ప్రజలు ఆశిస్తే ఈయన మాత్రం ఉన్న భూములకు ఎసరు పెట్టాడని విమర్శించారు. ఒక్క వ్యక్తి 2008లో 300 ఎకరాలు ఎలా రిజిస్ట్రేషన్ చేశాడని, అసలు ఆ భూములకు కమాలుద్దీన్ వారసుడకే కాదని మంత్రి శ్రీధర్బాబే విప్గా ఉన్న సమయంలో అధికార దుర్వినియోగం ద్వారా సాగు చేసుకుంటున్న రైతులకు చెందాల్సిన సీలింగ్ భూములను తన అనుచరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించాడని, ఇప్పుడు మంత్రిగా తన అనుచరుల పేరిట ఉన్న భూములను దక్కన్ సిమెంట్ కంపనీకి బదలాయించి బదులుగా తన తమ్మునికి వాటాలు దక్కించుకున్నాడని తెలిపారు. ఇప్పటికైనా మంథని ప్రాంత ప్రజలు మేల్కొని శ్రీధర్బాబు నక్క వినయాలను గుర్తించాలని కోరారు. రైతుల పొలాల్లోకి ఎవరినీ అడగు పెట్టనిచ్చేది లేదని, భేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పి శ్రీధర్బాబే తిరిగి రైతులకు భూమిని బదలాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేసి మరో భూపోరాటం సాగించక తప్పదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో పలిమెల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేష్, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, కాటారం, మహదేవ్పూర్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, లింగపల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పంతకాని సడవలి, నాయకులు అంకరి ప్రకాష్, నరివెద్ది శ్రీనివాస్, రాకేష్, కుమ్మరి సారయ్య, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# నడవడానికి వీలులేక నిస్సహాయస్థితిలో ఉన్న వీరశేఖర్ కి ట్రై సైకిల్ పంపిణీ

**అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ గిద్దలూరు కు చెందిన శేఖర్ కు ట్రై సైకిల్ పంపిణి**
**అమ్మ ఫౌండేషన్ టీం సభ్యుల సహకారంతో 10వ ట్రై సైకిల్ పంపిణీ**

**గిద్దలూరు డిసెంబర్ 17 :**-ఆరోగ్యరీత్యా ఏర్పడిన సమస్యల కారణంగా ఇటీవల కాలంలో కాళ్లకు ఆపరేషన్ జరిగి పూర్తిగా నడవలేని నిస్సహాయ స్థితిలో ఉన్న గిద్దలూరు పట్టణానికి చెందిన రాచకొండ వీరశేఖర్ కు అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు



యాదవ్ ట్రై సైకిల్ పంపిణీ చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు గిద్దలూరు చెందిన రాచకొండ వీరశేఖర్ కు ఏర్పడిన అనారోగ్య సమస్యల కారణంగా వైద్యులు ఆయన కాళ్ళకు ఆపరేషన్ చేశారు అయితే వీరశేఖర్ కొంతకాలం పాటు స్వతహాగా నడవలేని స్థితిలో ఉన్నారు అతనికి ఇతరుల సహాయం లేదా ట్రై సైకిల్ అవసరం ఉన్నదని అప్పట్లో వైద్యులు తెలిపారని చెప్పారు ఆ మేరకు వీరశేఖర్ స్వతహాగా నడవలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు అన్న విషయాన్ని స్నేహితుల ద్వారా తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ వారి టీం కార్యవర్గ సభ్యుల సహకారంతో ట్రై సైకిల్ కొనుగోలు చేసి బాధితుడు వీరశేఖర్ కు అందజేశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో దరిదాపు లక్ష రూపాయలు విలువగల పది ట్రై సైకిల్స్ కొనుగోలు చేసి ఇప్పటివరకు పదిమంది వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేశామన్నారువికలాంగులతో పాటు ఇబ్బందులు పడుతున్న వారిని గుర్తించి వారికి సహాయ సహకారాలు అందిస్తున్నామని వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు తన నిస్సాయ స్థితిని తెలుసుకొని తనకు ట్రై సైకిల్స్ పంపిణీ చేసిన అమ్మ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కు మరియు వారి టీం సభ్యులందరికీ పేరుపేరునా వీరశేఖర్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ పందన బోయిన భూపాల్ , సభ్యులు బోనేని అనిల్ కుమార్ , బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# గిరిజన జాతి సంక్షేమమే సేవాలాల్ సేన లక్ష్యం

**గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు పరచాలి**
**సేవాలాల్ యువ సేన మండల అధ్యక్షులు గా అజ్మీరా గణేష్ నాయక్ నియామకం**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం** నియోజకవర్గం పాల్వంచ పట్టణంలో గుగులోత్ భద్రు నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువ సేన అధ్యక్షులు బానోత్ ప్రతాప్ నాయక్ పాల్గొన్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సభావట్ శ్రీనివాస్ నాయక్ మరియు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ గోపి రాథోడ్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మిదేవి పల్లి యువసేన మండల అధ్యక్షులు గా అజ్మీరా గణేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారుగిరిజన జాతి సంక్షేమమే సేవాలాల్ సేన లక్ష్యమని అన్నారు ముఖ్యంగా గిరిజన రక్షణ చట్టాలైన 1/59,1/70, పీసా చట్టాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతాలలో పూర్తి హక్కుల గిరిజనులకు దక్కేలా ప్రభుత్వాలు చట్టాలను రూపొందించాలని అన్నారు ప్రతి గిరిజన బిడ్డ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సేవాలాల్ సేన నిరంతరం పోరాటం చేస్తుందనిఅన్నారు ఈ కార్యక్రమంలో సేవాలా ల్ సేన విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ఆంగోత్ నగేష్ నాయక్ జిల్లా నాయకులు నునవత్ రాజానాయక్,కిషోర్ నాయక్,బానోత్ వీరేందర్ కుమార్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

# రైలు ప్రయాణానికి 5 నిమిషాల ముందు టికెట్ బుకింగ్..! కరెంటు బుకింగ్ గురించి తెలుసా..?

**హైదరాబాద్ :**భారతీయల రైల్వేలు ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా వేలాది సం ఖ్యలో రైళ్లను నడుపుతున్నది. ఈ క్రమంలోనే దేశంలోని అతిపెద్ద రవాణా వ్యవస్థగా నిలిచింది. టికెట్ల ధర తక్కువ ఉండడంతో పాటు మెరుగైన భద్రతను దృష్టిలో పెట్టుకొని రైళ్లలోనే ప్రయాణం చేసేందుకు మక్కువ చూపుతారు. ముఖ్యంగా ఎక్కువ దూరం ప్రయాణించే వారంతా సుఖవంతంగా ప్రయాణం చేసేందుకు వీలుంటుంది. ఇక రైలులో ప్రయాణించడానికి టిక్కెట్లు బుక్ చేసుకోవాల్సిందే.దాదాపు ప్రయాణానికి 60 రోజుల ముందే టికెట్ల బుక్ చేసుకునేందుకు రైల్వేశాఖ అవకాశం కల్పిస్తుంది. అ లాగే, అత్యవసర సమయాల్లో ప్రయాణించాలనుకునే కోసం సైతం తాత్కాల్ టికెట్లను అందుబాటులో ఉంచుతుంది. అయితే, ఈ



టికెట్లకు ఫుల్ డిమాండ్ ఉంటున్నది. చాలామంది ప్రయాణికులకు బెర్తులు కన్ఫర్మ్ కావడంలో లేదు. దాంతో చాలామంది ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే, రైలు ప్రయాణానికి ముందు చార్ట్ సిద్ధమయ్యే విషయం అందరికీ తెలిసిందే. చార్ట్ ప్రిపేర్ అయ్యాక కూడా రైలులో కన్ఫర్మ్ టికెట్ బుక్ చేసుకునే అవకాశం ఉంది. ఈ కానీ, ఈ విషయం చాలామందికి తెలియదు. భారతీయ రైల్వే దేశంలోని అనేక స్టేషన్లలో కరెంట్ బుకింగ్ కౌంటర్లను ఏర్పాటు చేసింది. ఆయా కౌంటర్లలో ప్రయాణికులు రైలు బయలుదేరే కొద్దిసేపటి ముందు రైలులో మిగిలిపోయిన బెర్తులను బుక్ చేసుకోవచ్చు.చాలాసార్లు రైలులో చార్ట్ సిద్ధమయ్యాక సీట్లు ఖాళీగా మిగిలిపోతుంటాయి. ఈ క్రమలో ఖాళీ సీట్లను దృష్టిలో పెట్టుకొని రైల్వేశాఖ కరెంట్ టికెట్ బుకింగ్ సదుపాయాన్ని ప్రారంభించింది. రైలు బయలుదేరే నాలుగు గంటల ముందు చార్ట్ తయారవుతుంది. చార్ట్ రెడీ అయ్యాక రైలు బయలుదేరే ఐదు, పదినిమిషాల ముందు సైతం కరెంట్ టికెట్ బుకింగ్ ద్వారా టికెట్లు తీసుకోవచ్చు. చార్ట్ తయారు చేసిన తర్వాత, రైలులో సీట్లు ఖాళీగా ఉంటే.. ప్రయాణికులకు కరెంటు బుకింగ్ విధానంలో టికెట్ జారీ చేస్తారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాల్సిందే.. లేదంటే

## ఆందోళనలు చేస్తాం : ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ



**హైదరాబాద్ :** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోతే ఎంఐఎం ఊరుకోదు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని బకాయిలను బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించింది. బీఆర్ఎస్ పెట్టిన బకాయిలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిందే అని ఓవైసీ డిమాండ్ చేశారు. శాసన సభలో జీరో అవర్ సందర్భంగా ఎమ్మెల్యే ఓవైసీ ఫీజు రీయింబర్స్‌మెంట్ అంశాన్ని ప్రస్తావించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, కాలేజీల యాజమాన్యాలు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నిధుల విడుదల చేయకపోవడంతో 7 లక్షల మంది విద్యార్థులు ప్రతి ఏడాది నష్టపోతున్నారు. ఈ నిధులు విడుదల కాకపోవడంతో విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేసి కాలేజీలు నడుపుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడం కారణంగా.. 20 లక్షల మంది విద్యార్థులు తీవ్రంగా బాధపడుతున్నారు. 4 లక్షల మంది టీచింగ్ స్టాఫ్ సమయానికి జీతాలు పొందలేకపోతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం మరిచిపోవద్దు అని ఎమ్మెల్యే అక్బరుద్దీన్ సూచించారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఆగిపోవడంతో చాలా కాలేజీలు మూతపడుతున్నాయి. ఏడాది కాలం నుంచి ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు కూడా విడుదల చేయడం లేదు. ఇది బర్నింగ్ ఇష్యూ. దయచేసి అడుగుతున్నా.. సగంలో సగం అయినా నిధులు విడుదల చేయాలి. విద్యార్థుల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారు. ఏదో నోట్ చేసుకుంటున్నాం.. అని మంత్రులు చెప్పొద్దు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరిచిపోవద్దు. తప్పకుండా నిధులు విడుదల చేయండి. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించడం ప్రభుత్వాల బాధ్యత. నిధులు విడుదల చేయకపోతే ఎంఐఎం పార్టీ ఆందోళనలు చేపడుతుంది. నిరసనలు వ్యక్తం చేస్తాం. అన్ని పార్టీలు మద్దతు పలకాల్సిన అవసరం ఉంది అని ఎమ్మెల్యే ఓవైసీ కోరారు. ఇక ఇదే అంశంపై మాట్లాడేందుకు ఇవ్వలేదు.

# యూట్యూబ్‌లో టెన్త్ సమ్మేటివ్-1ప్రశ్నపత్రాలు లీక్.. 40 ఏళ్ల అనుభవం ఇదేనా అని చంద్రబాబుపై వైసీపీ ఫైర్!

**హైదరాబాద్ :**ఏపీలో పదో తరగతి అర్ధ సంవత్సరం పరీక్ష పేపర్‌లో యూట్యూబ్‌లో లీకవ్వడం కలకలం రేపింది. సమ్మేటివ్-1 పరీక్షల గణిత ప్రశ్నపత్రాలు సమాధానాలతో సహా ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా సోమవారం 6-10 తరగతుల విద్యార్థులకు నిర్వహించాల్సిన పరీక్షలను రద్దు చేశారు. రద్దు చేసిన గణిత పరీక్షలను ఈ నెల 20వ తేదీన నిర్వహించనున్నట్లు ఎస్‌సీఈఆర్టీ ప్రకటించింది. పేపర్ లీకేజీ వ్యవహారంలో కూటమి ప్రభుత్వంపై వైసీపీ మండిపడింది. ఇదేనా నీ40 ఏళ్ల అనుభవం అని చంద్రబాబుపై ధ్వజమెత్తింది. అర్ధ సంవత్సరం పరీక్షలే లీకేజీ లేకుండా నిర్వహించలేకపోతే.. రేపు పొద్దున పబ్లిక్ పరీక్షలు ఎలా నిర్వహిస్తావని ప్రశ్నించింది. అసమర్థుడైన నారా లోకేశ్‌కు విద్యా శాఖను అప్పగిస్తే ఇలాంటి లీకేజీలే దర్శనమిస్తుంటాయని విమర్శించింది.సీల్డ్ కవర్లలో ఉంచాల్సిన పేపర్లను ఓపెన్‌గా అందించడంతోనే క్వశ్చన్ పేపర్ లీకైనట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. సాధారణంగా ఫార్మెటివ్, సమ్మేటివ్-1 అసెస్‌మెంట్ల పరీక్ష పేపర్లను మండల రిసోర్సు సెంటర్లలో నుంచి సీల్డు కవర్లలో భద్రపరుస్తారు. పరీక్ష జరిగే




రోజు ఉదయం సంబంధిత పాఠశాలల పరీక్ష ఇన్‌చార్జి టీచర్ వెళ్లి ఉదయం, మధ్యాహ్నం జరిగే పేపర్లను ఎంఈవో నుంచి తీసుకొస్తారు. ఆయా పేపర్ల సీల్‌ను పాఠశాలలోని మిగతా టీచర్ల సమక్షంలోనే తెరవాల్సి ఉంటుంది. కానీ ఇంత పక్కాగా ఉండే భద్రతను చేధించి యూట్యూబ్‌లో పేపర్లు ప్రత్యక్షం కావడం సంచలనంగా మారింది. అర్ధ సంవత్సరం పేపర్లే లీకవ్వడంతో వచ్చే ఏడాది మార్చిలో జరగబోయే వార్షిక పరీక్షల నిర్వహణ ఎలా ఉండబోతుందోనని విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదేనా నీ40 ఏళ్ల అనుభవం అని చంద్రబాబుపైవైసీపీ ధ్వజమెత్తింది. అర్ధ సంవత్సరం పరీక్షలే లీకేజీ లేకుండా నిర్వహించలేకపోతే.. రేపు పొద్దున పబ్లిక్ పరీక్షలు ఎలా నిర్వహిస్తావని ప్రశ్నించింది. అసమర్థుడైన నారా లోకేశ్‌కు విద్యా శాఖను అప్పగిస్తే ఇలాంటి లీకేజీలే దర్శనమిస్తుంటాయని విమర్శించింది.కాగా, ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారాన్ని ఏపీ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ లీకేజీ వ్యవహారంపై అధికారులు విజయవాడ పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేసింది. మరోవైపు పాఠశాలల్లో అంతర్గతంగా నిర్వహించే ఈ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో సిఫార్సులు చేసేందుకు ఒక కమిటీని నియమించింది. ఇందులో నలుగురు అధికారులు ఉంటారని పేర్కొంది. కాగా ఇప్పటి వరకు ఎంఈవో, స్కూల్ కాంప్లెక్స్‌ల్లో నిల్వ చేసిన ప్రశ్నపత్రాలను ఇకపై పోలీస్ స్టేషన్లకు తరలించాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇక్కడి నుంచే అయా పాఠశాలలకు ఉదయం వాటిని తీసుకువెళ్లాల్సి ఉంటుంది.

# తెలుగు తమ్ముళ్లకు సారీ చెప్పిన ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి!



**హైదరాబాద్ :**ఎట్టకేలకు తెలుగు తమ్ముళ్లకు టీడీపీ మంత్రి కొలుసు పార్థసారథి క్షమాపణలు చెప్పారు. ఏలూరు జిల్లా నూజివీడులో ఆదివారం జరిగిన సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్‌తో కలిసి పార్థసారథి పాల్గొన్నారు. ఇది ఏపీ రాజకీయాల్లో సంచలనంగా మారింది. ముఖ్యంగా మంత్రి చేష్టలపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కంగారు పడిపోయిన కొలుసు పార్థసారథి ఇప్పటికే చంద్రబాబు నాయుడికి క్షమాపణలు చెప్పారు. అయినప్పటికీ టీడీపీ కార్యకర్తలు శాంతించకపోవడంతో తాజాగా అమరావతిలో ప్రెస్‌మీట్ పెట్టి మరీ వారికి సారీ చెప్పారు.టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, నారా లోకేశ్ ఇచ్చిన గౌరవాన్ని తాను ఎప్పటికీ మరిచిపోనని మంత్రి పార్థసారథి తెలిపారు. గౌడ సామాజిక వర్గం వాళ్లు డిజైన్ చేసిన ప్రోగ్రామ్‌కు తాను వెళ్లానని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. అక్కడ సడెన్‌గా జోగి రమేశ్‌ను చూసి షాకయ్యానని పేర్కొన్నారు. టీడీపీ కార్యక్రమాల్లో చొరబడటం వైసీపీ నేతలకు ముందు నుంచి అలవాటేనని చెప్పారు. జోగి రమేశ్‌కు చిల్లర చేష్టలు చేయడం వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు.వైసీపీ తానులో నుంచి చించుకుని బయటకు వచ్చేశానని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. తాను టీడీపీ సిద్ధాంతాలను బలంగా నమ్ముతానని తెలిపారు. టీడీపీ కార్యకర్తలు తనను ఆదరించారని.. నూజివీడులో తమ భుజం మీద వేసుకుని మరీ తనను గెలిపించారని చెప్పారు. టీడీపీ సిద్ధాంతాలను దెబ్బతీసే వ్యక్తిని కాదని ఆయన పేర్కొన్నారు. మరోసారి ఇలాంటివి జరగకుండా జాగ్రత్త పడతానని స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా జోగి రమేశ్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని వివరించారు. జోగి రమేశ్ ఎపిసోడ్‌లో అన్నారు.

# హ్యుందాయ్ క్రెటా ఈవీ లాంచ్ డేట్ వచ్చేసింది

**హైదరాబాద్ :** హ్యుందాయ్ మోటార్ ఇండియా కొత్త సంవత్సరాన్ని ఘనంగా ప్రారంభించడానికి సన్నద్ధమవుతోంది. జనవరి 17, 2024 న అంతా అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న క్రెటా ఈవీని లాంచ్ చేయనుంది. భారత్ మొబిలిటీ షో 2025 మొదటి రోజున ఈ ఎస్యూవీ లాంచ్ ఉంటుంది. కొత్త హ్యుందాయ్ క్రెటా ఈవీ టాటా కర్వ్ ఈవీ, మహీంద్రా బీఈ 6, ఎంజీ జడ్ఎస్ ఈవీ, బీవైడీ అటో 3 వంటి వాటితో పోటీ పడుతుంది.హ్యుందాయ్ క్రెటా ఈవీ ప్రత్యేకతలుహ్యుందాయ్ క్రెటా.. హ్యుందాయ్ బెస్ట్ సెల్లర్లలో ఒకటి. ఈ బ్రాండ్ పేరుతో



ఎలక్ట్రిక్ వెర్షన్ కాంపాక్ట్ ఎస్ యూవీ ని త్వరలో మార్కెట్లోకి తీసుకువస్తున్నారు. రాబోయే క్రెటా ఈవీ ఐసిఇ (ఇంటర్నల్ కంబషన్ ఇంజిన్) కు దగ్గరగా ఉంటుంది. కానీ క్రెటా ఎన్-లైన్ మాదిరిగానే ఈ మోడల్ కు దాని స్వంత గుర్తింపును ఇచ్చే విభిన్న స్టైలింగ్ ఉంటుంది. క్రెటా ఈవీ కొత్త గ్రిల్, రివైజ్డ్ బంపర్ డిజైన్, విభిన్న అల్లాయ్ వీల్స్ తో వస్తోంది.క్రెటా ఈవీ ఇంటీరియర్స్క్రెటా ఈవీ ఇంటీరియర్స్ విషయానికి వస్తే, క్యాబిన్ లో కొత్త స్టీరింగ్ వీల్, డ్రైవ్ సెలెక్టర్, రివైజ్డ్ సెంటర్ కన్సోల్ తో సహా అనేక మార్పులు ఉంటాయి.

## కొండా సురేఖ చేసిన అపచారానికి ప్రాయశ్చిత్తంగా.. వేములవాడలో శాంతి హోమం : రాకేశ్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వేములవాడ రాజన్న కోడెలను కబేళాలకు తరలించడంతో, ఇదే అంశంపై మెజారిటీ ప్రజల విశ్వాసాలను కాపాడటం కోసం, రాజన్న కోడెల విశిష్ఠత కాపాడటం కోసం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచనలతో ఈరోజు వేములవాడలో స్థానిక నాయకులతో కలిసి శాంతి హోమం జరిపించినట్లు ఏనుగుల రాకేశ్ రెడ్డి పేర్కొన్నారు.పరమ శివుడు, ఆదిదేవుడు, రుద్రేశ్వరుడు వేములవాడ రాజన్న కోడెలను కబేళాలకు తరలించిన పాపానికి, పాప ప్రక్షాళన కోసం, ప్రాయశ్చిత్తం కోసం ఓరుగల్లు ప్రజల తరుపున, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని రాజన్న భక్తుల తరుపున, కోట్లాది హిందువుల పక్షాన కేటీఆర్ సూచనలతో వేములవాడలో శాంతి హోమం నిర్వహించినట్లు రాకేశ్ రెడ్డి తెలిపారు.రాజు తప్పు చేసినా, మంత్రి తప్పు చేసినా ఆ ప్రభావం రాజ్యం మీద, ప్రజల మీద కూడా ఉంటుంది. కాబట్టి, ఆ ప్రభావం నుండి



రక్షించుకోవడమే మా ఉద్దేశ్యం అని రాకేశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఓరుగల్లు ఒక గొప్ప శైవ క్షేత్రం. అడుగడుగునా శివాలయాలలో విలసిల్లుతున్న గడ్డ, సుమారు 400 ఏళ్లపాటు ఓరుగల్లు రాజధాని కేంద్రంగా పాలన చేసిన కాకతీయులు గొప్ప శివ భక్తులు. అలాంటి, ప్రాంతం నుండి ప్రాతినిథ్యం వహిస్తూ, ప్రజా విశ్వాసాలకు విరుద్ధంగా స్వయంగా తన సిఫారసుతో రాజన్న కోడెలను కోతకు పంపి ప్రజల నమ్మకాలను, మనోభావాలను హత్య చేసింది మంత్రి కొండా సురేఖ. కాబట్టి, అంతటి అపచారానికి ప్రాయశ్చిత్తంగా, ఓరుగల్లు బిడ్డగా, శివ భక్తుడిగా ఆ పరమ శివుడికి శాంతి కలిగించడం కోసం శాంతి హోమం నిర్వహించి, కోడెను చెల్లించడం జరిగిందని ఏనుగుల రాకేశ్ రెడ్డి తెలిపారు.

## లగచర్ల గిరిజన రైతులను వెంటనే విడుదల చేయాలి.. దాసోజు శ్రవణ్ డిమాండ్


**హైదరాబాద్ :** రాక్షస ఆనందం పొందుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. లగచర్ల గిరిజన రైతుల విడుదలకు వెంటనే చర్యలు తీసుకోవాలి అని బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. ఖైరతాబాద్ బీఆర్ఎస్ శ్రేణులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, లగచర్ల గిరిజన రైతుల అక్రమ నిర్బంధాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత డాక్టర్ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ.. లగచర్ల గిరిజన రైతులను అక్రమంగా జైలులో నిర్బంధించి, థర్డ్ డిగ్రీలు ప్రయోగించి రాక్షస ఆనందం పొందుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. అంబేద్కర్



రాజ్యాంగ స్ఫూర్తిని అవమానించే చర్య అని తీవ్రస్థాయిలో విమర్శించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టులను కూడా తప్పుదోవ పట్టిస్తూ గిరిజన రైతులకు అవసరమైన బెయిల్ రాకుండా అవరోధాలు సృష్టిస్తోంది. రైతులను జైళ్లలో ఉంచి అన్యాయంగా ఇబ్బందులు పడేలా చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరును తాము తీవ్రంగా ఖండిస్తున్నాం. అంతేకాక, ఈ అత్యంత కీలకమైన అంశంపై అసెంబ్లీలో చర్చకు కూడా అనుమతించకపోవడం దురభిమానం అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సహా లగచర్ల రైతులపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని, వారి విడుదల కోసం తక్షణ చర్యలు చేపట్టాలని దాసోజు శ్రవణ్ డిమాండ్ చేశారు. రైతన్నల హక్కులను రక్షించడం ప్రభుత్వ బాధ్యత, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విలువలతో ప్రభుత్వాలు ముందుకు సాగాలి. లగచర్ల ఘటనలో నిరంకుశ విధానాలకు పాల్పడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ నిలదీస్తుంది అని శ్రవణ్ స్పష్టం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, ఖైరతాబాద్ బీఆర్ఎస్ శ్రేణులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ వినతిపత్ర సమర్పణ కార్యక్రమంలో దాసోజు శ్రవణ్, మన్నే కవిత, మన్నే గోవర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, విప్లవ్, తదితర నేతలు పాల్గొన్నారు.

## అల్పపీడనంతో ఏపీలోని పలు జిల్లాలో మూడు రోజులపాటు వర్షాలు

**అమరావతి :** ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ద్రోణి మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ తమిళనాడు తీరం వైపు పయనిస్తోందని వివరించారు. దీని ప్రభావంతో మూడు



రోజుల పాటు తమిళనాడు, ఏపీలోనికోస్తా రాయలసీమ లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు.తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, నెల్లూరు, బాపట్ల, విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు రెయిన్ అలెర్ట్ జారీ చేసింది. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముందని పేర్కొన్నారు. బుధవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముందన్నారు.

## తిరుమలలో నకిలీ ఆర్మీ ఐడీతో మోసగించిన ముగ్గురు నిందితులు అరెస్టు



**తిరుమల :** తిరుమలలో నకిలీ ఆర్మీ ఐడీతో మోసగించిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. తిరుమల ఎన్‌సీసీ క్యాంటీన్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్న బ్రహ్మయ్య అనే ఉద్యోగి విశ్రాంత సైన్యాధికారి గుర్తింపు కార్డులో బ్రిగేడియర్‌గా హోదా మార్చి సైన్యాధికారి విధి నిర్వహణలో ఉన్నట్లు నకిలీ ఐడీ తయారు చేశాడు.నకిలీ ఆర్మీ ఐడీతో వీఐపీ బ్రేక్ దర్శన టికెట్లు పొందిన ఆయన రూ. 2వేలు విలువ చేసే 4 టికెట్లను రూ. 40 వేలకు విక్రయించాడు. ఈ కేసులో ముగ్గురిపై కేసు నమోదు చేసిన పోలీసులు బ్రహ్మయ్యతో పాటు అక్రమాలకు సహకరించిన బంధువు రాజుపై, ఐడీ కార్డు నకిలీ చేసేందుకు సహకరంచిన జిరాక్సు దుకాణ యజమానిపై కేసు నమోదు చేశారు. ముగ్గురిని అదుపులోకి తీసుకొని తిరుమల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జేపీసీకి వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లు.. సాధారణ మెజారిటీతో లోక్‌సభ అనుమతి

**హైదరాబాద్ :**'ఒకే దేశం, ఒకే ఎన్నిక బిల్లును జాయింట్ పార్లమెంట్ కమిటీ పంపడానికి లోక్‌సభ అనుమతించింది. బిల్లును జేపీసీకి పంపడంపై లోక్‌సభలో ఓటింగ్ నిర్వహించగా అను కూలంగా 220 ఓట్లు, వ్యతిరేకంగా 149 ఓట్లు వచ్చాయి. దాంతో బిల్లును జేపీసీకి పంపేందుకు లోక్‌సభ ఆమోదం లభించి నట్టైంది.




పార్లమెంట్ నూతన భవనంలో తొలిసారి ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్ నిర్వహించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్‌పై అనుమానం ఉన్న వాళ్లు ఓటింగ్ స్లిప్‌లతో క్రాస్ చెక్ చేసుకునేందుకు స్పీకర్ అనుమతించారు. దేశంలో లోక్‌సభతోపాటే వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఒకేసారి ఎన్నికల నిర్వహించడం కోసం వన్ నేషన్, వన్ ఎలక్షన్ బిల్లును తీసుకొచ్చారు.ఇది 129వ రాజ్యాంగ సవరణ బిల్లు.

# వచ్చే ఏడాది బీజేపీకి కొత్త అధ్యక్షుడు..! ఎవరికి అవకాశం కల్పిస్తారో..?

**హైదరాబాద్ :**కొత్త ఏడాదిలో భారతీయ జనతా పార్టీ నూతన జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోనున్నట్లు తెలిసింది. ఈ మేరకు ఇప్పటికే అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియను మొదలు పెట్టినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. ఈ ఎంపిక ప్రక్రియ వచ్చే ఏడాది ఫిబ్రవరికల్లా పూర్తి అవుతుందని పేర్కొన్నాయి.పార్టీ రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం జరుగుతున్న సంస్థాగత ఎన్నికలు సజావుగా సాగుతున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. సగానికి పైగా రాష్ట్ర యూనిట్లలో పోలింగ్ ప్రక్రియ జనవరి మధ్య నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫిబ్రవరి చివరికి జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడు బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి.కాగా, ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా ఉన్న విషయం తెలిసిందే. 2020లో ఆయన బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఇక ఇటీవలే



కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నడ్డాను కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడితోపాటు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిగానూ వ్యవహరిస్తున్నారు. ఇక పార్టీ చీఫ్ పదవీకాలం మూడు సంవత్సరాలే. దీంతో ఇటీవలే ఆయన పదవీకాలం ముగిసింది. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నడ్డా పదవీకాలాన్ని పొడిగించారు.బీజేపీ కొత్త అధ్యక్షుడు ఎవరు?మరోవైపు తదుపరి పార్టీ అధ్యక్షుడు ఎవరన్న దానిపై జోరుగా చర్చ నడుస్తున్నది. కేంద్ర మంత్రులుగా పనిచేస్తున్న వారిలోనే ఒకరికి జాతీయాధ్యక్షుడి బాధ్యతలు అప్పగిస్తారా..? లేక కొత్త వారిని తీసుకుంటారా..? అనే విషయంపై తీవ్రంగా చర్చ జరుగుతోంది. ఇదే సమయంలో రేసులో పలువురి పేర్లు కూడా వినిపిస్తున్నాయి. మహారాష్ట్ర మాజీ మంత్రి, బీజేపీ జనరల్ సెక్రటరీ వినోద్ తావ్డే పేరు రేసులో ప్రధానంగా వినిస్తున్నది. బీఎల్ సంతోష్ తర్వాత పార్టీ జనరల్ సెక్రటరీల్లో అత్యంత ప్రభావవంతమైన నేతగా తావ్డేకు పేరున్నది. అలాగే తెలంగాణకు చెందిన కే లక్ష్మణ్ కూడా రేసులో ఉన్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ ఓబీసీ మోర్చా చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉన్నది. రేసులో సునీల్ బన్సల్ పేరు కూడా వినిపిస్తున్నది. ఆయన తెలంగాణ, బెంగాల్, ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జిగా ఉన్నారు. ఎంపీ ఓం మాథుర్ కూడా అధ్యక్ష రేసులో ఉన్నారు. మరోవైపు, పార్టీ తొలి మహిళా అధ్యక్షురాలిగా కేంద్ర మాజీ మంత్రి స్మృతి వస్తున్నాయి.

# లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లు



**హైదరాబాద్ :** ఒకే దేశం-ఒకే ఎన్నిక లక్ష్యంతో దేశమంతా ఒకేసారి నిర్వహించేందుకు రూపొందించిన బిల్లు ఇవాళ లోక్‌సభ ముందుకు వెళ్లింది. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా మరో బిల్లును కేంద్రం మంగళవారం సభలో ప్రశేపెట్టింది. ఈ బిల్లులను కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సభలో ప్రవేశపెట్టారు. విస్తృత సంప్రదింపులు జరిపేందుకు గానూ పార్లమెంటు ఉభయసభల ఉమ్మడి కమిటీకి ఈ బిల్లును సిఫారసు చేయాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను మేఘ్వాల్ కోరారు.ఎంపీల సంఖ్య ఆధారంగా ఆయా పార్టీలకు ఈ కమిటీలో చోటు కల్పించనున్నారు. ఏ పార్టీ తరఫున ఎంతమంది సభ్యులు ఉంటారో స్పీకర్ సాయంత్రానికి ప్రకటించనున్నారు. అతిపెద్ద పార్టీగా ఉన్న బీజేపీ నుంచి కమిటీ చైర్మన్ ఉండనున్నారు. కమిటీలో ఉండేందుకు ఎంపీల పేర్లను ఇవాళే ప్రతిపాదించాలని రాజకీయ పార్టీలను స్పీకర్ కోరనున్నారు. ప్రాథమికంగా ఈ కమిటీ కాలపరిమితి 90 రోజులు విధించనున్నారు. తర్వాత ఈ గడువును పొడిగించే అవకాశం ఉంది. కాగా, జమిలి ఎన్నికలు నిర్వహించేందుకు 32 రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వగా, 15 పార్టీలు వ్యతిరేకించినట్టు ఇప్పటికే రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ప్రకటించింది.దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలను నిర్వహించడమే జమిలి ఎన్నికల ప్రధాన ఉద్దేశం. వాస్తవానికి మన దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణ కొత్తదేమీ కాదు. 1952లో తొలి సాధారణ ఎన్నికలు మొదలుకొని, 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే అనంతర కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం తదితర కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది.రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చఅసలు జమిలి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారన్న చర్చ పెద్దయెత్తున జరుగుతున్నది. జమిలి ఎన్నికలకు అపాయింటెడ్ తేదీగా లోక్‌సభ తొలిసారి సమావేశమైన రోజును గుర్తించాలని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది. ఈ లెక్కన ఈ లోక్‌సభ తొలి సమావేశం గత జూన్ 24న జరిగింది. అంటే లోక్‌సభ కాలపరిమితి తీరిపోయే నాటికి అంటే జూన్ 24, 2029లోపు జమిలి ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. దీన్ని విశ్లేషిస్తే, 2029లోనే జమిలి ఎన్నికలు ఉండొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.ఎన్డీయే కూటమిలో మిత్రపక్షంగా ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు కూడా జమిలి ఎన్నికలు 2029లోనే అంటూ పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. అలాగే, తన పూర్తి పదవీకాలాన్ని వదులుకోవడానికి ప్రధాని మోదీ సిద్ధంగా లేరని, ఈ క్రమంలో 2029లోనే జమిలి ఎన్నికలు ఉండొచ్చని మరికొందరు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, 2027లో, 2028లో కూడా జమిలి ఎన్నికల నిర్వహణను కొట్టిపారేయలేమని, బిల్లు చట్టంగా మారాక, ఇది అంత కష్టతరమైన పనేమీకాదని మరికొందరు వాదిస్తున్నారు. ఇదిలాఉండగా.. సాధారణ ఎన్నికలు జరిగిన తర్వాత సమావేశమయ్యే తొలి లోక్‌సభ సమావేశంలో జమిలి బిల్లును రాష్ట్రపతి నోటిఫై చేయాలని, ఆ రోజును అపాయింటెడ్ డేగా తీసుకొంటే.. ఆ తర్వాత ఐదేండ్లకు జమిలి ఎన్నికలు నిర్వహిస్తారన్న వాదనను కూడా కొందరు తెరమీదకు తీసుకొస్తున్నారు. ఇదేజరిగితే, జమిలి ఎన్నికలు 2034లోనే జరుగొచ్చని ఇంకొందరు అభిప్రాయపడుతున్నారు.

# పరీక్షలంటే పిల్లలు భయపడుతున్నారా.. అయితే ఈ నంబర్‌కు కాల్ చేయండి!

**హైదరాబాద్ :**పరీక్షల కాలం ప్రారంభం అవుతోంది. ముఖ్యంగా కొత్త సంవత్సరంలో తెలంగాణ ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. వీటికి సంబంధించిన షెడ్యూల్ ఇప్పటికే విడుదలైంది. దీంతో విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు. మరికొందరు భయపడుతున్నారు. టీచర్లు, పేరెంట్స్ ఆశించిన స్థాయిలో మార్కులు రావేమోనని కొందరు, ఫెయిల్ అవుతాం కావొచ్చని మరికొందరు విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. అలాంటి విద్యార్థులకు టెలి మానస్ మనో ధైర్యాన్ని ఇస్తోంది. 10.ముఖ్యమైన అంశాలు.. 1.టెలిమానస్ పేరుతో 24 గంటల పాటు సేవలను అందిస్తున్నారు. 2.విద్యార్థుల్లో ఒత్తిడి, భయం తొలగించుకోవడానికి, మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించుకోవడానికి, కెరీర్ గురించి తెలుసుకోవడానికి, ఆత్మవిశ్వాసం పెంపొందించు కునేందుకునేందుకు టెలి మానస్ సాయపడుతోంది. 3.సామాజిక మాధ్యమాలను ఎలా దూరం పెట్టాలి అనే అంశాలపై టెలిమానస్ టోల్ ఫ్రీ నెంబరు ద్వారా నిపుణులు సలహాలు సూచనలు ఇస్తున్నారు. 4.టెలి మానస్ ప్రతినిధులు అన్ని సమస్యలను ఓపికగా విని సమాధానాలిస్తారు. 5.స్టడీ ప్లాన్, టైమ్ మేనేజ్‌మెంట్, ఒత్తిడి నియంత్రణ అంశాల్లో సాయం చేస్తారు. 6.విద్యార్థుల్లో ఒత్తిడి, భయాందోళన, నిద్రలేమి వంటి సమస్యలకు సత్వర సహాయం



అందిస్తారు. 7.పోటీ పరీక్షల ప్రిపర్ అయ్యే వారిలోనూ మానసిక స్థిరత్వాన్ని పెంపొందిస్తారు. పరీక్షల ఫోబియాను దూరం చేసి ధైర్యాన్ని నింపుతారు. 8.విద్యార్థులకు ఎలాంటి మానసిక సమస్య ఉన్న టెలి మానస్ టోల్ ఫ్రీ నెంబరు.. 14416 కు కాల్ చేయొచ్చు. 9.పిల్లలు పరీక్షల్లో పాస్ అయినా.. ఫెయిల్ అయినా ఒకేలా ఉండాలని మానసిక వైద్య నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మార్కుల విషయంలో ఇతర విద్యార్థులతో పోల్చొద్దని సూచిస్తున్నారు. 10.విద్యార్థులు చదివిన అంశాలను ఒకటికి రెండు, మూడు సార్లు రివిజన్ చేసుకోవాలి. గత పరీక్షల మాదిరి ప్రశ్నపత్రాల ఆధారంగా చదువుకోవాలి. మానసిక ఒత్తిడితో ఒంటరిగా ఉండే పిల్లలు తమ సమస్యను వెంటనే తల్లిదండ్రులకు, స్నేహితులకు చెప్పి ఒత్తిడిని దూరం చేసుకోవాలని నిపుణులు స్పష్టం చేస్తున్నాయి.ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఇలా..ఫస్ట్ ఇయర్..05-03-2025 - సెకండ్ లాంగ్వేజ్ పేపర్-107-03-2025 - ఇంగ్లిష్ పేపర్-111-03-2025 - గణితం పేపర్-1ఏబీ బోటనీ పేపర్-1బీ పొలిటికల్ సైన్స్ పేపర్-113-03-2025 - గణితం పేపర్ -2బిబీ జువాలజీ పేపర్-1బీ హిస్టరీ పేపర్-117-03-2025 - ఫిజిక్స్ పేపర్-1బీ ఎకనామిక్స్ పేపర్-119-03-2025 - కెమిస్ట్రీ పేపర్-1బీ కామర్స్ పేపర్-1 21-03-2025 - పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1బీ బ్రిడ్జ్ కోర్సు గణితం పేపర్-1 (బైపీసీ విద్యార్థులకు) 24-03-2025 - మోడ్రన్ లాంగ్వేజ్ పేపర్-1బీ జాగ్రఫీ పేపర్-1సెకెండ్ ఇయర్..6-03-2025 - సెంకడ్ లాంగ్వేజ్ పేపర్-210-03-2025 - ఇంగ్లిష్ పేపర్-212-03-2025 - గణితం పేపర్-2ఏబీ బోటనీ పేపర్-2బీ పొలిటికల్ సైన్స్ పేపర్-215-03-2025 - గణితం పేపర్ -2బిబీ జువాలజీ పేపర్-2బీ హిస్టరీ పేపర్-218-03-2025 - ఫిజిక్స్ పేపర్-2బీ ఎకనామిక్స్ పేపర్-220-03-2025 - కెమిస్ట్రీ పేపర్-2బీ కామర్స్ పేపర్-222-03-2025 - పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2బీ బ్రిడ్జ్ కోర్సు గణితం పేపర్-2 (బైపీసీ విద్యార్థులకు)25-03-2025 - మోడ్రన్ 2

# ఆదిలాబాద్ కవ్వాల్ అభయారణ్యంలో విదేశీ పక్షుల సందడి, పర్యాటకులకు కనువిందు



**హైదరాబాద్ :**కవ్వాల్ టైగర్ జోన్లోని జన్నారం అటవీ డివిజన్లో పక్షులు ఆవాసాలు ఏర్పాటు చేసుకుని చూపరులను ఆకట్టుకుంటున్నాయి. పక్షి ప్రేమికులు వాటిని తిలకించేందుకు అటవీశాఖ అధికారులు బర్డ్ వాక్ పేరిట అవకాశం కల్పిస్తున్నారు. రెండేళ్లగా ఫిబ్రవరిలో బర్డ్వక్ నిర్వహించగా వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి అనేక మంది పక్షి ప్రేమికులు వచ్చి పక్షులను తమ కెమె రాల్లో బంధించు కుంటున్నారు.జన్నారం అటవీ డివిజన్ లోని కల్పకుంట, బైసన్ కుంట, మైసమ్మకుంట, తదితర ప్రాంతాల్లోని అడవుల్లో వివిధ రకాల పక్షులు ఆవాసాలు ఏర్పాటు చేసుకున్నాయి. విదే శాల నుంచి వచ్చిన పక్షులు కూడా ఇక్కడ కనిపి స్తాయి. ఎప్పుడూ చూడని అరుదైన పక్షులకు ఆవాసంగా జన్నారం అటవీ డివిజన్ ఉంది. అధికారులు, సిబ్బంది పక్షుల రకాలు, వాటి శాస్త్రీయ నామాలు, వివరాలు తెలుసుకునేందుకు తగిన చర్యలు తీసుకున్నారు. అప్పటి నుంచి కవ్వాల్ టైగర్ జోన్లోని జన్నారం అటవీ డివిజన్ ను పక్షు లకు కూడా ఆవాసంగా గుర్తించారు.రెడ్ రీసెల్డ్ ల్యాప్ విగ్, వైట్ ఐ బెజార్డ్, ఫైడ్ కింగ్ ఫిషర్, వైట్ త్రోటెడ్ కింగ్ ఫిషర్ వంటి పక్షులు కనిపించాయని అధికారులు అటవీ శాఖ అధికారులు తెలిపారు.బర్డ్ వాచ్.. పక్షి ప్రేమికుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు :కావ్వాల్ లో పక్షులను చూసేందుకు తమ కెమెరాల్లో బంధించేందుకు ఫోటోగ్రాఫర్లు అధిక సంఖ్యలో వస్తున్నందున అటవీ శాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నారు. పక్షులని తమ కెమెరా లో బందించేందుకు తదితర ప్రాంతాల నుండి మహారాష్ట్ర, కాకినాడ, హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, తదితర ప్రాంతాల నుంచి పక్షి ప్రేమికులు, ఫోటోగ్రాఫర్లు వచ్చి తమ కెమెరా లో బందిస్తున్నారు.రాత్రి అక్కడే ఉండి ఉదయం పక్షులను తిలకించే వీలు కల్పిస్తున్నారు. ఉదయం బర్డ్వక్ చేసు కునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సాయంత్రం సమావేశం ఏర్పాటు చేసి వారి అనుభవాలను తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా అడవుల్లో రెడ్ రీసెల్డ్ ల్యాప్ విగ్, వైట్ ఐ బెజార్డ్, ఫై కింగ్ ఫిషర్, వైట్ త్రోటెడ్ కింగ్ ఫిషర్ వంటి పక్షులు తెలిపారు.

# జమిలి బిల్లుకు టీడీపీ మద్దతు.. జేపీసికి పంపుతామన్న అమిత్ షా



**ఢిల్లీ:** లోక్‌సభలో ప్రవేశపెట్టిన జమిలి ఎన్నికల బిలుతెలుగుదేశం పార్టీ మద్దతు పలికింది. దేశవ్యాప్తంగా నిర్వహించే ఎన్నికల విధానం సరళీకృతం అవుతుందని టీడీపీ పేర్కొన్నది. కేంద్ర కమ్యూనికేషన్స్ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. జమిలి ఎన్నికల నిర్వహణ ద్వారా ఖర్చు తగ్గుతుందన్నారు. ఓటర్ల సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికల నిర్వహణ ద్వారా సుమారు లక్ష కోట్లు ఖర్చు అవుతుందని, అయితే జమిలి నిర్వహణతో ఆ ఖర్చు తగ్గే ఛాన్సు ఉందన్నారు. ఏకనాథ్ షిండే వర్గానికి చెందిన శివసేన పార్టీ కూడా బిల్లుకు మద్దతు ఇచ్చింది.జమిలి బిల్లు కేంద్ర క్యాబినెట్ ముందు చర్చకు వచ్చిన సమయంలో.. ఆ బిల్లును పార్లమెంట్ స్థాయి సంఘానికి పంపాలని ప్రధాని మోదీ సూచన చేసినట్లు కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. బిల్లును ఉపసంహరించుకోవాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్న సమయంలో.. కేంద్ర మంత్రి షా ఈ వ్యాఖ్యలు చేశారు. ఐయూఎంఎల్ నేత ఈటీ మొహమ్మద్ బషీర్, ఆర్ఎస్పీ ఎంపీ ఎన్కే ప్రేమచంద్రన్.. బిల్లును వ్యతిరేకించారు.

# 7.3 తీవ్రతతో భారీ భూకంపం.. ధ్వంసమైన భవనాలు..



**హైదరాబాద్ :**పసిఫిక్ ద్వీప దేశం వనౌటు భారీ భూకంపంకుదిపేసింది. దక్షిణ పసిఫిక్ మహాసముద్రంలో ఉన్న వనౌటు తీరంలో మంగళవారం ఉదయం అత్యంత శక్తిమంతమైన భూకంపం సంభ వించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 7.3గా నమోదైంది. దేశంలోనే అతిపెద్ద నగరమైన రాజధాని పోర్ట్ విలా పశ్చిమాన 57 కిలోమీటర్ల లోతులో ఈ భూకంప కేంద్రాన్ని గుర్తిం చారు. 7.3 తీవ్రత తర్వాత ఇదే ప్రాంతంలో పలు మార్లు 5.3 తీవ్రతతో భూ ప్రకంపనలు నమో దయ్యాయి. భూకంపం ధాటికి ఎత్తైన భవనాలు ఊగిపోయాయి. అనేక భవనాలు,
కార్లు దెబ్బతిన్నాయి. పోర్ట్ విలాలోని యూఎస్, యూకే, ఫ్రాన్స్ సహా పలు దేశాల రాయబార కార్యాలయాలు ఉన్న భవనం ధ్వంసమైనట్లు స్థానిక మీడియా పేర్కొంది. ఈ భూకంపం ఘటనలో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# లగచర్ల ఘటనపై చర్చకు బీఆర్ఎస్ పట్టు.. మండలి రేపటికి వాయిదా



**హైదరాబాద్ :** రైతుల పట్ల అమానవీయంగా ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల ఘటనపై శాసన మండలిలో చర్చకు బీఆర్ఎస్ సభ్యులు పట్టుబట్టారు. కానీ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.. సభ్యుల ఆందోళనల మధ్య రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.లగచర్ల రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేశారు. ఇదేమీ రాజ్యం.. ఇదేమీ రాజ్యం..
దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం అంటూ నినాదాలతో హోరెత్తించారు. ఇక కౌన్సిల్ నుంచి బయటకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు.. మండలి ఆవరణలో తమ నిరసనను కొనసాగించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ఎలాంటి చర్చ లేకుండానే మూడు బిల్లులకు శాసనసభ ఆమోదం



**హైదరాబాద్ :** విరామం అనంతరం ప్రారంభమైన శాసనసభలో బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు ఆందోళనకు దిగారు. లగచర్ల రైతులను విడుదల చేయాలని, ఈ అంశంపై చర్చకు బీఆర్ఎస్, బీజేపీ సభ్యులు పట్టుబట్టారు. కానీ స్పీకర్ చర్చకు అనుమతించలేదు. సభ్యుల ఆందోళనల మధ్యనే యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులను సంబంధిత మంత్రులు సభలో ప్రవేశపెట్టారు. ఇక ఈ బిల్లులపై ఎలాంటి చర్చ చేపట్టకుండా.. శాసనసభ ఆమోదం తెలిపింది. మూడు బిల్లులకు ఆమోదం అనంతరం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు.. పర్యాటక రంగంపై స్వల్పకాలిక చర్చను ప్రారంభించారు. అయితే లగచర్ల రైతులను తక్షణమే జైలు నుంచి విడుదల చేయాలని బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేస్తున్నారు. ఇదేమీ రాజ్యం.. ఇదేమీ రాజ్యం.. దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం అంటూ నినాదాలతో హోరెత్తించారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.

# ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలి : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**అమరావతి :** ప్రతి డాక్టర్ సేవకే ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము యువ వైద్యులకు పిలుపునిచ్చారు. యువ వైద్యులుగా అత్యుత్తమ సేవలందించాలని సూచించారు. మంగళగిరి ఎయిమ్స్ మొదటి స్నాతకోత్సవం సందర్భంగా ఎంబీబీఎస్ విద్యార్థులకు పట్టాలు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి రోగికి వైద్య సేవలు అందించాలని, ఆయుష్మాన్ భారత్ ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య సేవలు తేలిగ్గా అందించడమే ధ్యేయంగా ఉండాలని కోరారు. పట్టాలు పొందిన యువ వైద్యుల్లో 2/3 వంతు మహిళా డాక్టర్లు ఉన్నారనని, భారత మహిళలు, యువతులు అన్ని రంగాల్లో ఉన్నతి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ పూర్తి ఆరోగ్యంపై దృష్టిని సారించాలని, ప్రాణాపాయాలు, యోగాసనాలు చేయాలన్నారు. ప్రపంచపటంలో భారతదేశం మెడికల్ సేవలలో అందుబాటులో ఉండే దేశంగా నిలవటానికి డాక్టర్ల సేవలు మరువ లేనివని,ఆరోగ్యకరమైన, అభివృద్ధి సాధించే భారతదేశం మనందరికీ కావాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రపతిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. మెడికల్ అనేది ఇప్పుడు మెడ్‌టెక్‌గా మారిపోయిందని అన్నారు.మంగళగిరికి 10 ఎకరాలు ఇస్తామని, అవకాశముంటే తనకు ఇక్కడ చదువుకోవాలని ఉందని పేర్కొన్నారు. కొలనుకొండలో రీసెర్చ్ సెంటర్, ఐఐటీతో అనుసంధానించాలని భావిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు ఆయూష్, పాల్గొన్నారు.

## త్వరలో ఢిల్లీ ఎన్నికల తేదీల ప్రకటన..? సన్నాహక సమావేశానికి పిలుపునిచ్చిన ఈసీ




**హైదరాబాద్ :**వచ్చే ఏడాది ఆరంభంలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘంసమాయత్తమవుతోంది. ఇందులో భాగంగా ఢిల్లీ ఎన్నికలపై సన్నాహక సమావేశానికి పిలుపునిచ్చింది. ఈ వారంలోనే ఎన్నికల నిర్వహణపై అధికారులతో భేటీ కానున్నట్లు తెలిసింది. సమావేశం అయిన వెంటనే ఎన్నికల తేదీలను ప్రకటించనున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి.ఇక ఈ ఎన్నికల కోసం అధికార ఆప్ తన అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఢిల్లీ అసెంబ్లీలోని మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ఆప్ ఖరారు చేసింది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ స్థానం నుంచి పోటీ చేస్తుండగా ముఖ్యమంత్రి అతిశీ గతంలో పోటీ చేసిన కల్కాజీ స్థానం నుంచే పోటీ చేస్తున్నారు. తమ పార్టీ పూర్తి విశ్వాసంతో, పూర్తి సన్నద్ధతతో ఎన్నికల్లో పోటీ చేస్తోందని కేజ్రీవాల్ తెలిపారు.

## ఆ ఇండ్లను హైడ్రా టచ్ చేయదు.. రంగనాథ్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ :** హైడ్రా కూల్చివేతలపై కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా ఏర్పడక ముందు ఉన్న నిర్మాణాల జోలికి వెళ్లం అని స్పష్టం చేశారు. ఈ ఏడాది జులై తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలను తప్పకుండా కూల్చివేస్తాం అని రంగనాథ్ హెచ్చరించారు. కూకట్‌పల్లి కాముని చెరువు, మైసమ్మ చెరువులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. గతంలో కట్టిన ఇండ్ల జోలికి హైడ్రా వెళ్లదు. ఆ ఇండ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ హైడ్రా టచ్ చేయదు. హైడ్రా జులై నెలలో ఏర్పాటు అయింది. హైడ్రా ఏర్పాటైన తర్వాత నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను తప్పకుండా కూల్చేయడం జరుగుతుంది. అనుమతి లేకుండా ఎఫ్‌టీఎల్‌లో నిర్మిస్తున్న కట్టడాలపై చర్యలు తప్ప వు. గతంలో అనుమతి తీసుకుని,
ఇప్పుడు కట్టుకున్న వాటి వద్దకు కూడా వెళ్లబోమని స్పష్టం చేశారు. ఇప్పుడు ఒక వేళ అనుమతి ఇచ్చినా.. అంగీకరించొద్దని ప్రభుత్వం స్పష్టం చేసి ంది. ప్రభుత్వ పాలసీలో భాగంగా చెరువులను కాపాడుతాం. ఎఫ్‌టీఎల్‌లో నిర్మాణాలను నివారి ంచే ందుకు హైడ్రా పని చేస్తుంది. ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు అని రంగనాథ్ సూచించారు.

## 'మన ఊరు మన బడి' పథకంపై మండలిలో చైర్మన్ గుత్తా ప్రస్తావన



**హైదరాబాద్ :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మన ఊరు మన బడి పథకాన్ని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి శాసనమండలిలో ప్రస్తావించారు. మన ఊరు మన బడి పథకం కింద మొద లుపెట్టిన పాఠశాలల బిల్లులు చెల్లించి, ఆ పాఠశాలలను పూర్తి చేయండి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన మన ఊరు మన బడి పథకం కింద చాలా గ్రామాల్లో పాఠశాల భవనాలు అసంపూర్తిగా ఉన్నాయి. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు నా ఊర్లోనే మన ఊరు మన బడి పథకం కింద జిల్లా పరిషత్ హైస్కూల్‌ను తీసుకున్నారు. స్లాబ్ వేశారు. గోడలు, కిటికీలు లేవు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం.. ఆ పథకాన్ని అమ్మ ఆదర్శ పాఠశాలలుగా మార్చింది. అసంపూర్తిగా మిగిలి ఉన్న భవనాలను పూర్తి చేస్తే బాగుండేది. కాబట్టి మీరు మన ఊరు మన బడి పథకం కింద నిర్మించిన భవనాల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలి. అంతేకాకుండా మిగిలి ఉన్న పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తే బాగుంటుంది. పిల్లలు చెట్ల కింద కూర్చొనే పరిస్థితి వచ్చింది. ఎందుకంటే చాలా చోట్ల భవనాలు సగం నిర్మాణాల వద్దే ఆగిపోయాయని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు. స్పెషల్ డ్రైవ్ కింద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని వీటిని పూర్తి చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తీసుకెళ్లారు.

## తెలంగాణ ఎంబీబీఎస్, బీడీఎస్ విద్యార్థులకు ఊరట



**హైదరాబాద్ :** మెడికల్ పీజీ అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. తెల ంగాణ స్థానికత ఉండి ఇతర రాష్ట్రాల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ చదివినా, తెలంగాణ స్థానికత లేకుండా ఇక్కడ ఎంబీబీఎస్, బీడీఎస్ చదివిన వారిని కూడా స్థానికులుగా పరిగణించాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఇందుకు సంబంధించిన ప్రభుత్వ జీవోను హైకోర్టు నిలిపివేసింది. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 140ని సవరణ చేయాలని గతంలోనే ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వ జీవోను సవాల్ చేస్తూ మెడికల్ పీజీ విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు.జీవో 140 ప్రకారం 6వ తరగతి ను ంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవడంతో పాటు ఎంబీబీఎస్ కూడా ఇక్కడే పూర్తి చే సిన వారికి తెలంగాణ స్థానికత కల్పిస్తారు. ఈ జీవో అమలను ప్రస్తుతం హైకోర్టు నిలిపివేసింది.

## పేర్ని నాని కుటుంబం అందుకే పరారీలో ఉంది.. కొల్లు రవీంద్ర తీవ్ర ఆరోపణలు




**హైదరాబాద్ :**వైసీపీ నేత పేర్ని నానిపై ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర విమ ర్శలు చేశారు. పేర్ని నానిని వైసీపీ నేతలు పరా మర్శిం చడాన్ని తప్పు బట్టారు. రూ.90 లక్షల విలువైన 187 టన్నుల బియ్యాన్ని పేర్ని నాని కుటుంబం తినేసి ందని దుయ ్యబట్టారు. అందుకే పేర్ని నాని కుటుంబమంతా పరారీలోనే ఉందని పేర్కొన్నారు. దొంగ అయిన పేర్ని నానికి పరామర్శలు విడ్డూరమని విమర్శించారు.పేదల బియ్యం నొక్కేసి పేర్ని నాని నీతి కబుర్లు చెబుతున్నారని కొల్లు రవీంద్ర మండిపడ్డారు. ఆయనపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మండిపడ్డారు. పేర్ని నాని వ్యవహారంతో వైసీపీ మొత్తం దొంగల పార్టీనే అని అర్థమవుతుందని విమర్శించారు.పేర్ని నాని గోదాములో పౌర సరఫరాల శాఖ ఉంచిన 3708 బస్తాల రేషన్ బియ్యం మాయమైన వ్యవహారంలో ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. తమ తప్పును కప్పిపుచ్చుకునే క్రమంలో అడ్డంగా దొరికిపోయిన పేర్ని నాని కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయిందని వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో పేర్ని నాని కుటుంబంపై పోలీసులు లుక్అవుట్ నోటీసులు జారీ చేశారు. దీంతో పేర్ని నాని సోమవారం సాయంత్రం అజ్ఞాతం వీడి బయటకొచ్చారు. దీంతో ఆయన్ను వైసీపీ నేతలు పరామర్శిస్తున్నారు

# నారాయణ స్కూలులో స్టూడెంట్ సూసైడ్.. విద్యార్థి సంఘాల ఆందోళన



**హైదరాబాద్ :**హైదరాబాద్‌లోని హయత్‌నగర్‌లో తీవ్ర విషాదం జరిగింది. నారాయణ స్కూల్‌లో చదివే ఏడో తరగతి విద్యార్థి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో బాలుడి కుటుంబం విషాదంలో మునిగిపోయింది. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడిని విగతజీవిగా చూసి అతని తల్లిదండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. తన కొడుకు చావుకు కారణం నారాయణ విద్యాసంస్థల నిర్వాహకులేనని ఆరోపిస్తున్నారు.ఏం జరిగింది..బాలుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ శివారులోని హయత్‌నగర్?లో నారాయణ రెసిడెన్షియల్ స్కూల్? ఉంది. దాంట్లో లోహిత్ అనే విద్యార్థి ఏడో తరగతి చదువుతున్నాడు. కొద్ది రోజులుగా లోహిత్ చదువు విషయంలో ఒత్తిడికి గురవుతున్నాడు. ఇదే విషయాన్ని పేరెంట్స్‌కు చెప్పాడు. వారు సర్దిచెప్పి పంపారు. ఈ నేపథ్యంలో.. సోమవారం హాస్టల్?లో ఆత్మహత్మ చేసుకున్నాడు. ఎవరూ లేని సమయంలో రూమ్‌లోని ఫ్యాన్?కు ఉరి వేసుకున్నాడు. గమనించిన తోటి విద్యార్థులు సిబ్బందికి సమాచారం అందించారు. కానీ.. ఇప్పటికే లోహిత్ మృతిచెందాడు.ఈ విషయం తెలిసిన లోహిత్ తండ్రి.. విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి కాలేజీ ఎదుట ఆందోళనకు దిగారు. లక్షలు పోసి స్కూలుకు పంపింతే.. కొడుకు శవాన్ని గిఫ్టుగా ఇచ్చారని రోదించారు. నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం నిర్లక్ష్యం, టీచర్ల వేధింపులు వల్లే తన కుమారుడు ఆత్మహత్య చేసుకున్నాడని ఆరోపించారు.ఇది ఆత్మహత్యనా.. ఏమైనా చేశారా అనే అనుమానం ఉందన్నారు. తన కొడుకు చనిపోయిన విషయాన్ని ఆలస్యంగా చెప్పారని వివరించారు. చదువు విష యంలో తన కుమారుడిని ఎక్కువగా ఇబ్బంది పెట్టొద్దని గతం లోనే చెప్పానని స్పష్టం చేశారు. చదువు ఒత్తిడి మాత్రమే కాకు ండా.. ఈ స్కూల్ లో ఇంకా ఏదో జరుగుతుందని అనుమానం వ్యక్తం చేశారు. నారాయణ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.గతంలోనూ..గతంలోనూ నారాయణ విద్యా సంస్థల్లో చాలామంది విద్యార్థులు సూసైడ్ చేసుకున్నారు. తీవ్రమైన ఒత్తిడి కారణంగానే విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. టీచర్లు, సిబ్బంది విద్యార్థులపై ఒత్తిడి పెంచుతున్నారనే ఫిర్యాదులూ ఉన్నాయి. ఇన్ని ఘటనలు జరుగుతున్నా.. ఇంతమంది విద్యా ర్థులు చనిపోతున్నా.. ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

## ఏపీ, తెలంగాణల్లో పడిపోయిన ఉష్ణోగ్రతలు, అరకులో 3.8డిగ్రీలు, తెలంగాణలో పలు జిల్లాలకు ఆరంజ్ అలర్ట్



**హైదరాబాద్ :**ఏపీ తెలంగాణలను చలిగాలులు వణికిస్తున్నాయి, అరకు లోయలో సోమవారం 3.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.ఏజెన్సీ ప్రాంతంలో పగటి సమయం మొత్తం మంచు దుప్పట్లోనే ఉంటోంది. మధ్య భారత దేశం నుంచి వీస్తున్న అతి శీతల గాలుల ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లో చలి పెరిగినట్టు వాతా వరణ శాఖ చెబుతోంది. సోమవారం మన్యంలో పలు ప్రాంతాల్లో ప్రజలు చలికి ఇబ్బందులకు గురయ్యారు.
అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయలో సోమవారం 3.8 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. జి మాడుగులలో 4.1 డిగ్రీలు, దుంబ్రిగూడలో 7.3 డిగ్రీలు, చింతపల్లి, ముంచ ంగిపుట్టులో 8.1డిగ్రీలు, హుకుంపేటలో 8.8 డిగ్రీలు, పెదబ యలులో 9.0, అనంతగిరిలో 9. 4, కళింగపట్నంలో 13.2 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది.ఈ ఏడాది తొలిసారి సోమవారం ఏజెన్సీలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలి తీవ్రతకు గిరిజనులు వణుకుతున్నారు. పగటి పూట కూడా వాహనాలను లైట్లు వేసుకుని ప్రయాణించాల్సి వస్తోంది. అల్పపీడనం ప్రభావంతో బుధవారం నుంచి చలి స్వల్పంగా తగ్గుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ఏజెన్సీ ప్రాంతాలలో చలి వణికిస్తోంది. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పడిపోతున్నాయి. అల్లూరి సీతారామ రాజు జిల్లాలోని 16 ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీలలోపే నమోదయ్యాయి. అరకులో 3.8, దుంబ్రిగుడలో 6, గూడెం కొత్తవీధిలో 7.9. హుకుంపేటలో 7.8 డిగ్రీలు నమోదయ్యాయి. పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం, కర్నూలు, శ్రీసత్యసాయి, అనకాపల్లి, అనంతపురం, నంద్యాల, చిత్తూరు, ఎన్టీఆర్, ప్రకాశం, పల్నాడు, అన్నమయ్య, ఏలూరు. జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 15 డిగ్రీలకంటే తగ్గాయి. తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, చత్తీస్ గఢ్ రాష్ట్రాల సరిహద్దులోని అన్ని జిల్లాల్లో మంగళ వారం చలి తీవ్రత కొనసాగుతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. బంగాళఖాతంలో అల్పపీడన ప్రభావంతో మూడు రోజుల తర్వాత వాతావరణం కొంత మార్పు ఉంటుందని అంచనా వేస్తున్నారు.తెలంగాణలో కూడా అదే పరిస్థితితెలంగాణ వ్యాప్తంగా చలిగాలులు వీస్తున్నాయి. సాయంత్రం 4 గంటల నుంచి చలిగాలులు పలకరిస్తున్నాయి. ఉదయం 10 దాటినా మంచు తగ్గడం లేదు. చలి తీవ్రత పెరగడంతో తెలంగాణ వ్యాప్తంగా వృద్ధులు, చిన్నారులు, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆది,సోమవారాల్లో తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే దిగువున నమోదు అయ్యాయి.ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో 5.2 డిగ్రీల సెల్సియస్ నమోదైంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలో అన్ని మండలాల్లో 10 డిగ్రీల్లోపు ఉష్ణో గ్రత నమోదైంది. సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో కూడా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. వికారాబాద్, సిద్ధిపేట, కామారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, జగిత్యాల జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గాయి.తెలంగాణలో పలు జిల్లాలకు ఆరంజ్ అలర్ట్తెలంగాణ మంగళ, బుధవారాల్లో చలి తీవ్రత మరింత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ ప్రకటించింది. మంగళవారం ఉమ్మడి ఆది లాబాద్, రంగారెడ్డి, మెదక్, కరీంనగర్, నల్గొండ, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాలకు వాతావరణ శాఖ 'అరెంజ్', మిగిలిన జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్, సంగారెడ్డి, నిజామాబాద్, వరంగల్ జిల్లాలకు 'ఆరెంజ్', మిగిలిన జిల్లాలకు 'పసుపు' రంగు హెచ్చరికలు జారీ చేసింది.

## మద్యం అమ్మకాలతో తెలంగాణలో రూ.20వేల కోట్ల ఆదాయం, ఎనిమిది నెలల్లో రికార్డు స్థాయి ఆదాయం



**హైదరాబాద్ :**తెలంగాణలో మద్యం విక్రయాలతో ప్రభుత్వ ఖజానాకు 8 నెలల్లో రూ.20,903.13 కోట్ల ఆదాయం సమకూరినట్లు అబ్కారీ శాఖ వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి నవంబరు వరకు ఎక్సైజ్ శాఖకు మద్యం అమ్మకాలపై రెవెన్యూ రూపేణా రూ.10,285.58 కోట్లు విలువ ఆధారిత పన్ను రూపంలో రూ.10,607.55 కోట్లు వచ్చినట్లు ఎక్సైజ్ శాఖ అసెంబ్లీలో ప్రకటించింది.తెలంగాణ శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు కేపీ వివేకానంద, హరీశ్ రావు, కౌశిక్ రెడ్డి, అనిల్ జాదవ్‌లు అడిగిన ప్రశ్నలకు అబ్కారీ శాఖ సమాధానం ఇచ్చింది. బెల్టు షాపులు ఎన్ని ఉన్నాయని సభ్యులు అడిగిన ప్రశ్నకు.. రాష్ట్రంలో బెల్ట్ షాపులకు సంబంధించి ఎలాంటి ప్రస్తావన లేదని ఎక్సైజ్ శాఖ ప్రకటించింది.అక్రమ మద్యం విక్రయాలను కట్టడి చేస్తున్నామని, ఎక్సైజ్ చట్టాల ప్రకారం ఎప్పటికప్పుడు అనధికారిక మద్యం విక్రయా లపై కేసులు నమోదు చేస్తున్నామని సభలో ప్రకటించింది. ఈ ఏడాది జనవరి నుంచి నవంబరు నాటికి అనధికారిక విక్రయాలపై 6,915 కేసులు నమోదు చేశామని వివరించారు. ఈ కేసుల్లో 6,728 మందిని అరెస్టు చేయడంతో పాటు 74,425 లీటర్ల మద్యం 353 వాహనాలను జప్తు చేసినట్లు వెల్లడించారు. మద్యపాన దుష్ప్రభావాలు, మత్తు పదార్థాల దుర్వినియోగంపై తెలంగాణలో 735 అవగాహన సదస్సులు నిర్వహించారు.ఏపీలో కళ్లు చెదిరే ఆదాయం..2023-24 ఆర్థిక సంవత్సరంలో మద్యం విక్రయాలతో ఏపీలో ఎక్సైజ్ శాఖకు దాదపు 36వేల కోట్ల రుపాయల ఆదాయం సమకూరింది. అన్ని రకాల ఖర్చులు మినహాయించగా దాదాపు రూ.30వేల కోట్లకు పైగా ఆదాయం ప్రభుత్వానికి లభించింది. 2019-24 మధ్య ఏపీలో మద్యం ధరల్ని గణనీయంగా పెంచడంతో పాటు ప్రభుత్వమే నేరుగా మద్యం దుకాణాలను నిర్వహించడంతో ప్రభుత్వానికి భారీగా ఆదాయం లభించింది.అక్టోబర్ నుంచి ప్రైవేట్ విక్రయాలు%౫ %అక్టోబర్ 16 నుంచి ఏపీలో ప్రైవేట్ మద్యం దుకాణాలు ప్రారంభం అయ్యాయి. అక్టోబర్ 16 నుంచి డిసెంబర్ 9 వరకు రూ.4,677 కోట్ల వ్యాపారం జరిగినట్లు లెక్కలు చెబుతున్నాయి. 55 రోజుల వ్యవధిలో 61.63 లక్షల కేసుల లిక్కర్, 19.33 లక్షల కేసుల బీర్లు విక్రయించినట్టు ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. వైసీపీ హయాంలో ప్రభుత్వమే స్వయంగా మద్యం షాపులు నిర్వహించింది. అయితే కూటమి సర్కార్ ఆ విధానానికి స్వస్తి పలికింది. రెండేళ్ల పాటు అమల్లో ఉండే కొత్త మద్యం పాలసీని తీసుకొచ్చిన కూటమి ప్రభుత్వం...ప్రైవేట్ లిక్కర్ షాపులకు టెండర్లు పిలిచి 3,300 లిక్కర్ షాపులు ఏర్పాటు చేసింది.రూ.4677 కోట్ల ఆదాయంరాష్ట్ర వ్యాప్తంగా 3,300 లిక్కర్ దుకాణాల టెండర్ల రూపంలో ప్రభుత్వానికి దాదాపు రూ.2,000 కోట్ల ఆదాయం సమకూరింది. అక్టోబర్ 16వ తేదీ నుంచి నూతన మద్యం షాపులు ప్రారంభం అయ్యాయి. అయితే నిబంధనల ప్రకారం షాపులు పాడుకున్న యజమానులకు 20 శాతం కమిషన్ ఇవ్వాలి. అయితే ఇంకా పాత మద్యమే విక్రయిస్తున్నట్లు చెబుతున్న ఎక్సైజ్ శాఖ...కమిషన్ తక్కువగా ఇస్తుంది. ఇప్పటికైనా 20 శాతం కమిషన్ ఇవ్వాలని మద్యం షాపుల యజమానుల నుంచి ఒత్తిడి వస్తుంది.20 శాతం కమిషన్ ఇవ్వకుంటే నష్టాలు వస్తాయని మద్యం దుకాణాలు యజమానులు చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైన్ షాపులు, బార్లలో కలిపి అక్టోబర్ 16వ తేదీ నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు రూ.4,677 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి సమకూరింది. రానున్న రోజుల్లో లిక్కర్ సేల్స్ మరింత పెరిగే అవకాశం ఉంది. క్రిస్టమస్, సంక్రాంతి సీజన్ కావడంచో లిక్కర్ సేల్స్ మరింత పెరుగుతాయని అంచనా వేస్తున్నారు.

## జగిత్యాల జిల్లాలో ఏసిబి కి చిక్కిన ఫారెస్ట్ అధికారి..కర్ర రవాణాకు లంచం వసూలు



**హైదరాబాద్ :** జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆఫీసుద్దీన్ ఏసీబీకి చిక్కాడు. కర్ర ట్రాన్స్ పోర్ట్ చేసే పల్లెపు నరేష్ వద్ద రూ.4500 లంచంగా తీసుకుంటుండగా ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని అరెస్టు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండలం గజసింగవరం గ్రామానికి చెందిన పల్లేపు నరేష్ జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం ఇప్పపల్లి వద్ద అన్లైన్ ఫర్మిషన్ తో మామిడి చెట్లు తొలగిస్తున్నాడు.వాటిని తరలించేందుకు రోడు అండ్ ట్రాన్స్పోర్ట్ పర్మిషన్ కోసం కథలాపూర్ మండల ఇంచార్జ్ డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అయిన అఫీసుద్దీన్ ను సంప్రదించాడు. పదివేలు ఇస్తేనే ఫర్మిషన్ ఇస్తానని చెప్పడంతో ముందుగా 5000 ఇచ్చాడు. మరో ఐదువేలు కావాలని అడగటంతో నరేష్ ఏసీబీ ని ఆశ్రయించాడు.పథకం ప్రకారం పట్టుబడ్డ ఫారెస్ట్ ఆఫీ సర్...నరేష్ ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో రంగంలోకి దిగిన ఏసిబికి అడ్డంగా దొరికాడు ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీ సర్. కర్ర సప్లై చేసే నరేష్ మెట్ పల్లి లో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ అఫీసుద్దీన్ కు 4500 రూపాయలు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. 4500 రూపాయల నగదు సీజ్ చేసి ఆఫీసుద్దీన్ ను అరెస్ట్ చేశారు. మంగళవారం కరీంనగర్ ఏసిబి కోర్టురో హాజరు పరుస్తామని ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపారు.ఫారెస్ట్ ఆఫీసర్ అరెస్టుతో సర్వత్రా హర్షంలంచం తీసుకుంటూ ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఆఫీసుద్దిన్ అరెస్టు కావడంతో జగిత్యాల రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యక్తం చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల , డిసెంబర్ 17:** కోరుట్ల మండలంలోని జోగినిపెల్లి గ్రామంలో నియోజ కవర్గ యువజన కాంగ్రెస్పార్టీ అధ్యక్షుడు ఎలేటి మహిపాల్ రెడ్డి స్వగృహంలో ఈరోజు అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవో పేతంగా నిర్వహించారు ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సతీ సమేతంగా పాల్గొని అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యానా రాయణ,తిరుమల గంగాధర్ ,ఎడ్ల రమేష్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా పెన్షనర్స్ డే వేడుకలు



**కోరుట్ల , డిసెంబర్ 17:**కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డు కొత్త మున్సిపల్ సమీపంలో గల పెన్షనర్స్ భవనంలో మంగళ వారం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పెన్షనర్స్ డే కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి కోరుట్ల మాజీ ఎమ్మెల్యే బారాస జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య హాజరై రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మూడు లక్షల నిధులు సమకూరుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వారు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగ సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎన్ రవిశంకర్, వై రాజేశ్వరరావు, మేడి కిషన్, వేణుగో పాల్, గడ్డం రాజేంద్రప్రసాద్, భూమానందం, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల రైతులను విడుదల చేయాలని వినతి పత్రం



**హుజూరాబాద్ డిసెంబర్ 17:**హుజూరాబాద్ పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లగచర్ల రైతులను విడుదల చేయా లని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ఆధ్వర్య ంలో హుజూరాబాద్ ఎమ్మార్వో కనకయ్యకి మంగ ళవారం రోజున వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపై ప్రవర్తిస్తున్న తీరు చాలా బాధాకరమని, రైతులను అరెస్టు చేసి ఆసుపత్రికి తీసుకు వెళ్లే సందర్భంలో సంకెళ్లు వేయడం దుర్మార్గం అయిన చర్య అని తెలిపారు. ముఖ్యంగా రైతులు దేశానికి వెన్నెముక అని, అన్నం పెట్టే రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మండల అధ్యక్షులు సంఘం ఐలయ్య, కౌన్సిలర్లు వెన్నంపల్లి కిషన్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కొండ్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ జన్మదిన వేడుకలు

**వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 17** :కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దళిత జర్నలిస్ట్ ఫోరమ్ వ్యవస్థాపకులు కాశ పో గు జాన్ జన్మదిన వేడుకలు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల దళిత జర్నలిస్టు ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ జిల్లా అధ్యక్షులు ఈదునూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ముందు సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం లో కేక్ కటింగ్ చేసి అందరికీ స్వీట్లు అందజేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నకుమార్ మాట్లాడుతూ ప్రతీ జిల్లాలో అక్రిడేషన్ కమిటీలో స్థానం కల్పించాలని దళిత బంధు పేరుతో గత ప్రభుత్వం మోసం చేసిందని తెలంగాణ ప్రస్తుత రాష్ట్రంలో అంబేద్కర్ అభయా హస్తం ద్వారా 12 లక్షల రూపా యలు మొదటి విడతలో దళిత జర్నలిస్టులకు అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు మొదటిగా దళితులకే కేటాయించాలని దళితుల జర్నలిస్టుల హక్కుల కొరకు అనేక పోరాటాలు చేస్తున్న వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జాన్ అన్న పుట్టినరోజు వేడుకలు కొత్తగూడెంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా బస్టాండ్ రైల్వే స్టేషన్లలో బీదవారికి యాచకులకు ఆహారం, త్రాగునీరు అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్త గూడెం జిల్లా దళిత జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు ఈదునూరి బాలకృష్ణ, జిల్లా నాయకులు బరిగెల భూపేష్ , శెట్టి గోపి, కూరపాటి రవీందర్, గొర్రె వినోద్ కిరణ్ , దూడపాక వికాస్,తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# అక్రమ కేసులను ఎత్తి వేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేత



**మెదక్ :** లగచర్లలో రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మెదక్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎంఎల్సీ శేరి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లగచర్ల రైతులపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి, జైలులో పెట్టడం సరైనది కాదన్నారు. రైతుల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు. నిరంకుశ పాలనను నిరసిస్తూ.. ప్రజలంతా అన్నదాతలకు మద్దతు తెలుపాలన్నారు.కాంగ్రెస్ పార్టీ అమానవీయ, అణచివేత ధోరణికి పాల్పడుతుందని ఆరోపించారు. రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి, జైలులో నిర్బంధించిన రైతులను విడుదల చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదన్నారు.

# కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేయాలి అసెంబ్లీ సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 17** :కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, పరిసర గ్రామాలను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న తన ప్రతిపా దలపై ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టేవిదంగా చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పీకరును కోరారు. మంగళవారం జరిగిన అసెబ్లీ సమావే శాల్లోకూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ, పరిసర గ్రామాలను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటుపై వన్ ఆఫ్ సెవెంటీ చట్టం అడ్డుగా ఉందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. 1950 ప్రెసెడెంషియల్ ఆర్డరుపై గతపాలకులకు, అధికారులకు సరైన అవగాహన లేకపోవడం, ఆర్డర్ అర్ధంచేసుకోవడంలో లోపంవల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అదేవిధంగా పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికల నిర్వహణకు ఆటంకంగా మారిందన్నారు. ఇలాంటి సాంకేతిక లోపాలను అధిగమించి కార్పొరేషన్ ఏర్పాటు, పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాల్సివుందన్నారు. పాల్వంచ కేటీపీఎస్లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని త్వరితగతిన ప్రారంభించాలని కోరుతున్నానన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు విషమై పలుమార్లు జిల్లా మంత్రుల సహాకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, కార్పొరేషన్ ఏర్పాటుతో పారిశ్రామిక ప్రాంతాలైన కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలతోపాటు పరిసర గ్రామాలు మరింత అభివృద్ధి సాదించేందుకు దోహదపడుతుందన్నారు.

# ప్రజలు రెవిన్యూ సదస్సులను ఉపయోగించుకొని భూ సమస్య సమస్యలను పరిష్కరించుకోవాలి

**గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 17** :ఎటపాక మండలం పురుషోత్తపట్నం, మరియు గుం డాల గ్రామపంచాయతీలలో రెవిన్యూ సద స్సులో భాగంగా రెండు పంచాయతీలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో స్థానిక సర్పంచ్ లతో పాటు, గుండాల ఎంపీ టీసీ గొంగడి వెంకటరామిరెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల ఆర వ తేదీ నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకు 33 రోజులపాటు రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుంది కావునప్రజల భూములకు సంబంధించి, భూ కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లలో మార్పులు, వారసత్వం పేర్ల నమోదు, సరిహద్దు భూ సమస్య, భూవిస్తీర్ణంలో తేడాలు, రీ సర్వే రికార్డుల నమోదు అయిన తప్పులు, కబ్జాలతో కోల్పోయిన భూములు, అసైన్డ్, చుక్కల భూముల పరాధీనం, వంటి వాటిపై వినతలు తీసుకొని పరిష్కారం చూపుతారు అని గుండాల ఎంపిటిసి గారు తెలిపారు ఈ కార్యక్రమంలో, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, సర్పంచ్, గుండి సీతాలక్ష్మి, ఉపసర్పంచులు,
సార్ రెడ్డి శ్రీనివాసరెడ్డి, తోట శశి కుమార్, తహసిల్దార్ కారం సుబ్బారావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మరియు రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు మెడికల్ సిబ్బంది మరియు గ్రామ పంచాయతీల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ సంఘానికి ఎంపీ నిధులు మూడు లక్షల ప్రొసీడింగ్ అందించిన సురభి నవీన్ కుమార్



**కోరుట్ల , డిసెంబర్ 17:**మం గళవారం కోరుట్ల పట్టణంలోని 27వార్డ్లో విశ్వ బ్రాహణా సంఘానికి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ లాడ్స్ నుండి విశ్వబ్రాహ్మణ సంఘానికి 3 లక్షల, హాల్స్ కోసం ప్రొసిడింగ్ కాపీలను సంఘ సభ్యులకు బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అందజేశారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు సంఘ భవనాలకు నిధులు కేటాయించిన పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కు కృతజ్ఞతలు తెలియజేసి సురభి నవీన్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయనతో పాటు బీజేపీ కోరుట్ల పట్టణ కౌన్సిలర్స్ , మాడవేని నరేష్, బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సొరుపాక రమేష్,జగిత్యాల జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి ఇందూరి తిరుమలవాసు,బీజేపీ జిల్లా ఓ బి సి ప్రధాన కార్యదర్శి, ఉరుమడ్ల చరణ్, గిన్నెల అశోక్, విశ్వ బ్రాహ్మణ సంఘ నాయకులు, మండలోజి పవన్, వన తడుపుల సంజీవ్, గాడ్లోజి శ్రీధర్, కతిరాజ్ శంకర్ , వన తడుపుల ఈశ్వర్, వన తడుపుల మారుతీ, కతిరాజ్ శ్రీనివాస్, బెజ్జారపు సత్యం, పురుషోత్తం, బెజ్జారపు ప్రసాద్,వేణు, గుండోజి మనోహర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కుల సంఘాలకు మూడు లక్షల ప్రొసీడింగ్ అందించిన సురభి నవీన్ కుమార్



**, కోరుట్ల , డిసెంబర్ 17:**
కోరుట్ల పట్టణంలోని 6వ వార్డ్ కి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ లాడ్స్ నుండి ముదిరాజ్ సంఘానికి 3 లక్షలు, మాదిగ సంఘానికి 3 లక్షలు కమ్యూనిటీ హాల్స్ కోసం ప్రొసిడింగ్ కాపీలను యకీన్పూర్ గ్రామంలోని ముదిరాజ్ సంఘం భవనంలో సంఘ సభ్యులకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ అందజేశారు. అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు సంఘ భవనాలకు నిధులు కేటాయించిన పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కు కృతజ్ఞతలు తెలియజేసి సురభి నవీన్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయనతో పాటు బీజేపీ కోరుట్ల పట్టణ కౌన్సిలర్స్ గణేష్, మాడవేని నరేష్,బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సొరుపాక రమేష్,జగిత్యాల జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి ఇందూరి తిరుమలవాసు,బీజేపీ జిల్లా ఓ బి సి ప్రధాన కార్యదర్శి,జిల్లా ముదిరాజ్ యూత్ అధ్యక్షులు ఉరుమడ్ల చరణ్, కోరుట్ల పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్, బీజేపీ సినియర్ నాయకులు గందే నవీన్, ఇల్లుటపు రమేష్, గుద్దేటి రాజేందర్, ముదిరాజ్ సంఘం కోరుట్ల మండల అధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు జాగిలం భాస్కర్, జాగిలం శంకర్, ఉరుమడ్ల వెంకటి, చొప్పరి రవి, చొప్పరి శంకర్, జాగిలం వేణు, కరుణాకర్, జాగిలం లక్ష్మి నర్సయ్య, దొంతుల సత్తయ్య, ఎల్లాల నారాయణ రెడ్డి, నీలగిరి సాయి కుమార్, మాదిగ సంఘం నాయకులు ఎర్ర రాజేందర్, ఎర్ర రవి బీజేపీ, బీజేవైఎం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వలస ఆదివాసీలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అడవిరామవరం గుత్తికోయ గ్రామాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**గ్రామంలో నివసిస్తున్న 35 కుటుంబాలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి నిత్యవసర వస్తువులను పంపిణీ చేసిన పోలీసులు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 17 :**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు ఇల్లందు డిఎస్పి చంద్రభాను సూచనలతో గుండాల పోలీసుల ఆధ్వర్యంలో అడవిరామవరం గుత్తి కోయ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి. సాయి మనోహర్,ఇల్లందు డిఎస్పీ చంద్రభాను లు పాల్గొన్నారు.ఆళ్లపల్లి మండలం అడవిరామవరంలో చత్తీస్గడ్ రాష్ట్రం నుండి వలస వచ్చి కొన్నేళ్ళుగా నివాసముంటున్న ఆదివాసీలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎస్పీ తెలియజేసారు. ఇందులో భాగంగా ముందుగా గ్రామంలో నివసించే కుటుంబాలకు వైద్య బృందంతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ముందుగా ఆళ్లపల్లి మీదుగా మర్కోడు చేరుకొని అక్కడ నుండి ద్విచక్ర వాహనాలపై దత్తమైన అటవీ ప్రాంతంలో నుండి అధికారులు అడవిరామవరం గ్రామానికి చేరుకోవడం జరిగింది. అక్కడికి చేరుకున్న ఎస్పీ ముందుగా గ్రామ పరిసర ప్రాంతాలను పరిశీలించారు.అనంతరం గ్రామ ప్రజలకు ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ మరియు గుండాల పోలీస్ వారి సహకారంతో దుప్పట్లు,సోలార్ లైట్లను మరియు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే వలస ఆది వాసీ ప్రజల అభివృద్ధి కోసం పోలీస్ శాఖ ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ కృషి చేస్తుందని తెలిపారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలు సుకుని జిల్లా యంత్రాంగం మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని యువత,పిల్లలు మంచిగా చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించి మెరుగైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని సూచించారు.మావోయిస్టులు వారి స్వార్థ ప్రయోజనాల కోసం ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకొని ఆదివాసి ప్రజలను కనీస సౌకర్యాలకు దూరం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నిషేధిత మావోయిస్టులకు మనుగడ లేక మావోయిస్టు పార్టీ దిక్కుతోచని స్థితిలో పడిపోయిందని తెలియజేశారు.ఎలాంటి సమస్యలు ఉన్నా స్థానిక పోలీసు అధికారులకు తెలియజేసి వాటిని పరిష్కరించుకోవాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న 120 మంది గ్రామ ప్రజలకు ఏర్పాటు చేసిన సహాపంక్తి విందులో అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేసిన గుండాల సీఐ రవీందర్, టేకులపల్లి సీఐ సురేష్, ఎస్సైలు రాజమౌళి,రతీష్, శ్రీకాంత్ మరియు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.వైద్య సేవలు అందించడానికి వచ్చిన వైద్యురాలు సంఘమిత్ర , సుదీప్ బృందానికి మరియు ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సభ్యులు సొందు పాషా గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.



# ఉమ్మడి ప్రవేశ పరీక్షలకు కన్వీనర్లు నియమించిన ఉన్నత విద్యామండలి




**హైదరాబాద్** :తెలంగాణలోని ఉమ్మడి ప్రవేశ పరీక్షలకు కన్వీనర్లు నియామ కమ య్యారు. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి కన్వీనర్‌లను నియ మిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఏడు సెట్‌లకు కన్వీనర్‌లను నియమించింది. యూనివర్సిటీ ఏ పరీక్ష నిర్వహించనున్నదో తెలిపింది. ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిర్వహ ణకు సంబంధించిన తేదీలను త్వరలో విడుదల చేయనున్నట్లు పేర్కొంది. జేఎన్‌టీ యూహెచ్ ఆధ్వర్యంలో ఈఏపీసెట్ జరుగనుండగా.. కన్వీనర్‌గా ప్రొఫెసర్ డీన్ కుమార్‌ను నియమించింది. జేఎన్‌టీయూహెచ్ ఆధ్వర్యంలో ఈసెట్ నిర్వహించనున్నారు. పీజీఈసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ అరుణకుమారికి బాధ్యతలు అప్పగించింది.ఐసెట్ నిర్వహణ బ్యాధతలు మహాత్మాగాంధీ వర్సిటీ చూసుకోనున్నది. ఐసెట్ కన్వీనర్‌గా ప్రొఫెసర్ అలువల రవి నియామకయ్యారు. ఈసెట్‌ను ఉస్మానియా వర్సిటీ నిర్వహిస్తుంది. ఈ సెట్‌కు కన్వీనర్‌గా ప్రొఫెసర్ పీ చంద్రశేఖర్‌కు బాధ్యతలు అప్పగించింది. లాసెట్, పీజీఎల్‌సెట్ ఉస్మానియా వర్సిటీ ఆధ్వర్యంలో జరుగనుండగా.. కన్వీనర్‌గా ప్రొఫెసర్ విజయలక్ష్మిని ఉన్నత విద్యామండలి నియమిం చింది. కాకతీయ వర్సిటీ ఆధ్వర్యంలో ఎడ్‌సెట్ నిర్వహిస్తారు. ఇక కన్వీనర్‌గా ప్రొఫెసర్ బీ వెంకట్రాంరెడ్డి నియమించినట్లు పేర్కొంది. అలాగే, పీఈసెట్ పాలమూరు వర్సిటీ నిర్వహించనుండగా.. కన్వీనర్‌గా ప్రొఫెసర్ ఎస్‌ఎస్ దిలీప్‌కు బాధ్యతలు అప్పగించినట్లు ఉత్తర్వుల్లో ఉన్నత విద్యామండలి వివరించింది.

# శ్రీశైల క్షేత్రంలో ఘనంగా సర్కారీ సేవలు.. వీరభద్రుడు, బసవన్నకు అభిషేకాలు



**శ్రీశైలం :** భ్రమరాంబ మల్లికార్జున క్షేత్రమైన శ్రీశైలం దేవస్థానంలో మంగళవారం విశేష పూజలు నిర్వహించినట్లు ఈవో శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్వామివారి ఆలయం వెనుక భాగంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి షోడశోపచార పూజలు, విశేష అభిషేకాలు నిర్వహించారు. ఈ స్వామిని పూజించడం వల్ల వివాహం జరగని వారికి.. పెళ్లవుతుందని, సంతాన కలుగుతుందని భక్తుల విశ్వాసం. సాయంత్రం సంధ్యా సమయంలో ఆరుబయటనున్న బయలు వీరభద్ర స్వామికి వివిధ రకాల జలాలతో అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ప్రదోషకాలంలో ఆలయంలోని నందిమండపంలో కొలువైన శనగల బసవన్నకు పంచామృత అభిషేకాలు, ఫలోదకాలు, వివిధ రకాల శుద్ధ జలాలతో పాటు మల్లికా గుండంలోని జలాలతో అభిషేకం చేశారు. అనంతరం వృషభ సూక్తం పురుష సూక్తం పఠించి శనగలు నైవేద్యంగా సమర్పించారు. లోక కల్యాణం కోసం దేవస్థానం వారు సర్కారీ సేవగా ప్రతి మంగళవారం విశేష పూజలు జరిపిస్తున్నట్లు ఈవో వివరించారు.

## లకచర్ల రైతులపై మొండి వైఖరి నశించాలి



**గార్ల :డిసెంబర్ 17,** లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్ల ల్లో నిర్బంధించి, రైతన్న చేతులకు బేడీలు వేసి నిర్బంధించిన ఈ నిరంకుశ కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా, రైతన్నలపై అక్రమ కేసులను ఎత్తివేసి వెంటనే వారిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం గార్ల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.
ఈ కార్యక్రమంలో గార్ల మండల టిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, టౌన్ అధ్యక్షులు గాజుల గణేష్ , పానుగంటి రాధా , మైనార్టీ అధ్యక్షులు షఫీ ఉద్దీన్, యూత్ అధ్యక్ష కార్యదర్శులు బం దారి వెంకట్, యాకూబ్ పాషా , ఉమేష్, మీగడ శీను, కిరణ్,విజయ్, యాకూబ్, చీమల అనిల్, సంపత్ తదితరులు పాల్గొనరు.

## కొలాం సంఘ నాయకులు కొలవార్ లపై చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**పెద్దల సంతోష్ ఆదివాసీ కొలవార్ సంక్షేమ సంఘం బెజ్జూర్ మండల అధ్యక్షులు**



**బెజ్జూరు: డిసెంబర్ 17,** :కొమురం భీం జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని ఆదివాసీ భవనంలో ఆదివాసీ కొలవార్ సంఘం నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం పెద్దల సంతోష్ మాట్లాడుతూ ఈనెల 16న ఉట్నూర్ ఐటిడిఎ వద్ద ధర్నా కార్యక్రమం చేసిన కొలాం సంఘం నాయకులు. ఆ కార్యక్రమంలో కొలాం నాయకులు మా కొలవార్ సమాజం పైన చేస్తున్న ఆరోపణలు సరైనది కాదు. మా ఆత్మగౌరవన్ని దెబ్బతీసే విధంగా కొలాం నాయకులు ప్రవర్తిస్తున్నారు. మా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బుర్స పోచయ్య కొలాం వారు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని మేము తీవ్రంగా కండిస్తున్నాము. మేము రాజ్యాంగం ఏర్పడ్డ నుంచి మేము ఆదివాసీ పివిటీజి లుగా రాజ్యాంగం కల్పించిన హక్కు, మేము మొదటి నుండి మన్నేర్ వార్లుగా ఉండేవాళ్ళం.మాపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సర్వేలు చేసి మాకు 2002లో మన్నేవార్ లకు బదులుగా కొలవార్ గా పర్యాయ పదంగా గుర్తించింది అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అత్రం భక్కయ, సిడం సక్కరం,ఉపాధ్యక్షులు మేకల శ్యామ్ రావు, మానేపల్లి మల్లేష్, బుర్రిపోషం, బండి జయరాం, దిగుడే సురేష్, మానేపల్లి గణేష్, గువ్వల పోషం, సేగం మధునయ్య, కట్టెకోల వసంత్, అరుపటి లక్ష్మయ్య, సంద్ర మల్లేష్, మండిగ చంటి, పోల్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మైనార్టీ అధికారిని కలిసిన క్రిస్టియన్ నియోజకవర్గ కమిటీ

**ఆసిఫాబాద్ డిసెంబర్ 17,**
కొముర౦ భీం ఆసిఫాబాద్ క్రిస్టియన్ నియోజకవర్గ కమిటీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న క్రిస్మస్ పండుగ విందు గురించి ఆసిఫాబాద్ జిల్లా మైనార్టీ ఇన్చార్జ్ రమాదేవి మేడం ని కలవడం జరిగింది. ఈ కార్యక్రమానికి తీన్మార్ మల్లన్న టీం జిల్లా ప్రధాన కార్యదర్శి పి జాన్ పాల్ మరియు క్రిస్టియన్ పాస్టర్స్ కరుణ కుమార్ , విల్సన్ , రాజేష్ పాల్ పాల్గొనడం జరిగింది, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం బడ్జెట్ విడుదల చేసిన వెంటనే మీకు అందిస్తాము. ఒకటి రెండు రోజుల్లో వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఎంతో ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని దీని వెనుక మీకు కచ్చితంగా మా మద్దతు ఉంటుందని పలకడం జరిగింది.



## భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో పాల్గొన్న బిజెపి మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి



**వర్ధన్నపేట ప్రతినిధి: డిసెంబరు 17,** :వర్ధన్నపేట మండలం రామవరం,దివిటిపల్లి.గ్రామాలలోని బూత్ కమిటీల ఎంపిక చేయడం జరిగింది.గ్రామాల్లో బూత్ స్థాయి కమిటీల ఎన్నికలను బిజెపి జిల్లా నాయకులు నాంపల్లి యాకయ్య పరిశీలి ంచారు.వర్ధన్నపేట మండలం లోని రామవరం మరియు దివిటిపల్లి గ్రామంలో బూతు స్థాయి కమిటీలు 203 బూత్ అధ్యక్షుడు కూనూరు ఎల్ల స్వామి రామవరం.204 బూత్ అధ్యక్షుడు కాలువ రాజు, 224 బూత్ అధ్యక్షులుగ ఆకొజు సాంబయ్య లను ఎంపీక చేయడం జరిగింది. కార్యక్రమంలో కర్క సోమిరెడ్డి ,నాళ్లం సాయిలు, కర్ర వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొండపల్లి గ్రామం లో అంగన్వాడీ భవనం కొరకు స్థలము పరిశీలించిన ఎమ్మార్వో



**పెంచికల్ పేట్ :డిసెంబర్ 17,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం పెంచికల్ పేట్ మండలకేంద్రం లోని కొండపల్లి గ్రామంలో ఎమ్మార్వో ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. అంగన్వాడీ భవనం కొరకు ప్రభుత్వ స్థలము లేనందున గ్రామ పెద్దలతో చర్చించి ఎవరైనా దాతలు ఉంటే స్థలము ఇవ్వాలని చర్చించారు. బేబ్బర్ల చంద్రు స్థలము ఇస్తానని చెప్పినారు. దాత కోరిన మేరకు స్థలము పరిశీలన చేయడం జరిగిందనీ, పెంచికల్ పేట్ సెక్టార్, సిర్పూర్ ప్రాజెక్ట్, ఎస్ కె హసీనా మేడం తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన బిఆర్ఎస్ మండల నాయకులు నాగులవంచ తిరుపతి రావు



**గుర్రంపోడు :డిసెంబర్ 17,** బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి.ఆర్ పిలుపు మేరకు,నాగార్జున సాగర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ ఆదేశాలతో లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా గుర్రంపోడు మండల కేంద్రం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్ర ఇచ్చిన మండల అధ్యక్షులు నాగులవంచ తిరుపతి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... లగచర్ల రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తి వేసి రైతులను వెంటనే విడుదల చేయాలి. లేకుంటే ప్రజా ప్రతినిధులు ఊర్లలోకి వచ్చినప్పుడు రైతులు తిరగబడే రోజులు దగ్గరలో ఉన్నాయని వచ్చే స్థానిక ఎలక్షన్లో రైతులే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోతాజామాజీసర్పంచ్లు,ఎంపీటీసీలు ,మాజీ,ప్రజా ప్రతినిధులు, ఉద్యమకారులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ మంజూరు

**ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్**



**చెన్నారావుపేట:17 డిసెంబర్** : వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ వాహనాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు మంజూరు చేసినట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చెన్నారావుపేట మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే విధంగా అంబులెన్స్ సౌకర్యాన్ని తీసుకువచ్చారని ఆయన అన్నారు.పేద ప్రజలు ఇబ్బందులకు గురి కావొద్దని వైద్యం త్వరగా అందించాలనే దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో నేడు మండల కేంద్రానికి అంబులెన్స్ సౌకర్యం కల్పించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర రాజ నర్సింహ, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మండల ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాదు మధు సుధన్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నన్నెబొయిన రమేష్ యాదవ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్, జోరు వీరయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్ కుమార్, వెంకన్న, రమేష్, నారాయణరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మరణించిన హమాలీ కుటుంబానికి 16 వేలు అందజేత



**గార్ల: డిసెంబర్ 17,**:డోర్నకల్ కు చెందిన హమాలీ కార్మికుడు ఈర్ల శ్రీను గార్ల హమాలీ ముఠాలో పనిచేస్తూ గుండె పోటుతో ఇటీవల చనిపోగా మృతుడి కుటుంబానికి తోటి హమాలీ కార్మికులు 16 వేల రూపాయలను మంగళవారం శ్రీను కుటుంబ సభ్యులకు అందించారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సిపిఎం డోర్నకల్ మండల కార్యదర్శి ఉప్పరి శ్రీనివాసరావు, సిఐటియు కార్యదర్శి దాసరి మల్లేశం, నాయకులు నవాబ్, వీరన్న, గార్ల మండల కార్యదర్శి అలవాల సత్యవతి,సిఐటియు మండల అధ్యక్షులు అంబటి వీరస్వామి, ఎస్ నాగరాజు,హమాలీ మేస్త్రి లు ఉప్పరి మల్లయ్య, దబ్బా ప్రవీణ్ కుమార్, సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టిన బిఆర్ఎస్ శ్రేణులు

**లగచర్ల రైతుల అరెస్టుపై ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**



**చెన్నారావుపేట:17 డిసెంబర్** :వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలో లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలో భాగంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల యువజన నాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి మాట్లాడుతూ:చెయ్యని తప్పునకు, కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు, తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను జైల్లో పెట్టారని మండిపడ్డారు. రైతులు తమ భూములు ఇవ్వబోమంటే వారి పై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సాలూరు వైటీసీలో గ్రీన్ వరల్డ్ ఆధ్వర్యంలో ఎరబోతు రమణారావు జన్మదిన వేడుకలు

**మన్యం పార్వతీపురం జిల్లా, సాలూరు, డిసెంబర్ 17,**
ఒక రాజకీయ నాయకుడిగా , ఒక సమాజ సేవకుడుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విజయవాడ నగరంలో అందరికీ తలలో నాలుక ఆ మారారు ఎరబోతు రమణారావు నాగవంశం సాధికార సమితి కన్వీనర్, ప్రజల మనిషిగా, టిడిపి ఫ్లోర్ లీడర్ గా పనిచేసిన అనుభవం కలిగిన వ్యక్తి...ఇతని జన్మదిన వేడుకలు సాలూరు వై టి సి గర్భిణుల వసతి కేంద్రంలో గ్రీన్ వరల్డ్ సేవా సంస్థ ఆధ్వర్యం లో గర్భిణులకు వారి సహాయకులకు రొట్టెలు దానిమ్మ పండ్లు, కమలా, పండ్లు పంపిణీ చేశారు తదుపరి కేక్ కట్ చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా బీసీ నాగ వంశ సాధికార సమితి నాయకులు తేలికాపు ఉమా మహేష్ సారథ్యం లో కార్యక్రమం నిర్వహించారు. ఇటువంటి గొప్ప వ్యక్తి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సాలూరు మాజీ మున్సిపల్ చైర్మన్ జరజాపు ఈశ్వరరావు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కె.వి సత్యనారాయణ మాట్లాడుతూ విజయవాడలో తన సేవలను గుర్తిస్తూ సాలూరు పట్టణంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ వరల్డ్ సేవా సంస్థ అధ్యక్షులు సంతోష్ కుమార్ శర్మ పాణి గ్రహి,జరజాపు నటరాజ్ తో పాటు అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.



## ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో

**ఉచిత కంటి వైద్య శిబిరం**



**మద్నూర్: డిసెంబర్ 17,**
కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత శిబిరాన్ని 64 మంది పేషెంట్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలు పంపిణీ చేసినట్లు డాక్టర్ దిప్ సింగ్ తెలిపారు. నలుగురికి కంటి పరీక్షలు నిర్వహించగా వారికి మోతిబిందు ఉన్నట్లు నిర్ధారించినట్లు చెప్పారు. వారికి కంటి ఆపరేషన్ నిర్వహిస్తామన్నారు. ఇందులో అధ్యక్షులు రామారావు, కార్యదర్శి గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ పట్టణం లోనివిశ్రాంతి కార్యాలయంలో ఘనంగా పెన్షనర్స్ డే

**కాగజ్ నగర్ :డిసెంబర్ 17,** :కొమురం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్నగర్ పట్టణంలోని స్థానిక విశ్రాంత కార్యాలయంలో ఘనంగా పెన్షనర్ డే జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఎస్పి రామానుజన్ హాజరై వారు మాట్లాడుతూ, రిటైర్మెంట్ అనేది విశ్రాంతి కోసమని, ఇలాంటి సమయంలో వస్తున్న పెన్షన్ తో కుటుంబంతో సుఖ సంతోషాలతో గడపాలని తెలిపారు. అదే విధంగా సైబర్ క్రైమ్స్ పెరిగిపోతున్నందున మీ పిల్లలను గమనిస్తూ, మొబైల్ వాడకంలో సైబర్ క్రైమ్ కి గురికాకుండా కాపాడు కోవాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కరుణ గౌడ్ మాట్లాడుతూ పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చినటువంటి డిఎస్ నకార చిత్రపటానికి పూలమాలలు వేసి, డిఎస్ నకారా చేసినటువంటి విధివిధానాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బ్యాంకు మేనేజర్లు,బ్యాంక్ సేవలో సీనియర్ సిటిజన్స్ కు బ్యాంకులో తగిన గౌరవం అందేలా చూస్తామని, అదేవిధంగా సైబర్ క్రైమ్ జరుగుతున్నందున వాటి నుంచి దూరంగా ఉండాలని, పెట్టుబడి పెట్టేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పెన్షనర్స్ ను ఘనంగా సన్మానించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కరుణ గౌడ్, కార్యదర్శి సదానందం, అదేవిధంగా కాగజ్నగర్ యూనిటీ అధ్యక్ష - కార్యదర్శులు ఎం.జయదేవ అబ్రహం, శివ ప్రసాద్ నాయక్, ఏ ఎస్ ఆర్ మూర్తి, బావండ్లపల్లి నరసయ్య ఎం సుభాష్, అన్వర్ ఉద్దీన్,
కె నర్సయ్య, పురుషోత్తం, కే లింగమ్మ, జయప్రద, షేక్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జెఏసి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి టివిఎసి జెఏసి చైర్మన్ ఈశ్వర్ రావు, టివిఎసి జెఏసి కన్వీనర్ వజీర్



**హైదరాబాద్ : డిసెంబర్ 17,**
: టివిఏసీ జేఏసీ తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జెఏసీ తరపున ఆహ్వానం పలుకుతున్న మని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జెఏసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందుకే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలలో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్పీ రూల్స్ ఇచ్చి రెగ్యులర్ పోస్టుల్లో కన్వర్షన్ చేయాలని, విద్యుత్ ఓకే సంస్థ ఒకే విధమైన సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టివిఎసి జేఏసి తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ జేఏసీ ఆధ్వర్యంలో 2024 డిసెంబర్ 18 బుధవారం రోజు ఉదయం 10:30 గంటలకు చలో హైదరాబాద్ ఇందిరా పార్కు దగ్గర మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలంగాణ రాష్ట్రములో విద్యుత్ సంస్థలలో పనిచేస్తున్న 20 వేల మంది విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నామని టివిఎసి జెఏసి చైర్మన్,ఈశ్వర్ రావు, టివిఎసి జెఏసి కన్వీనర్ వజీర్ లు కోరారు.

## శబరిమలలో ఫ్లైవోవర్ పైనుంచి దూకిన భక్తుడు.. ఆస్పత్రికి తరలిస్తుండగా గుండెపోటు




అపశృతి చోటుచేసుకుంది. ఓ 40 ఏళ్ల భక్తుడు ఉన్నట్టుండి ఫ్లైవోవర్ పైనుంచి కిందకు దూకాడు. ఈ ఘటనలో అతని కాలు, చెయ్యి విరి గింది. దాంతో అతడిని హుటాహుటిన దేవస్థానంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనం తరం మెరుగైన వైద్యం కోసం పంపా ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లారు.అక్కడి నుంచి వైద్యుల సూచన మేరకు మరిన్ని వైద్య పరీక్షలు చేయించేందుకు కొట్టాయంలోని మెడికల్ కాలేజీ ఆస్పత్రికి తరలిస్తుండగా అతడు మరణించాడు.

న్యూస్-9
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తెలంగాణ రాష్ట్రంలో అతి తీవ్రంగా చలి.. రాబోయే 3 రోజులు జాగ్రత్త

**హైదరాబాద్: డిసెంబర్ 17,** రాబోయే మూడు రోజులు రాష్ట్రంలో చలి తీవ్రత కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయని, 2 నుంచి 8 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తగ్గిపోయినట్టు తెలిపింది. ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలతో పాటు కామారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, నిజామాబాద్, సిద్ధిపేట, రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీలో లోపు నమోదైనట్టు పేర్కొంది. జైనద్, భీంపూర్ నగర శివార్లలో ఉష్ణోగ్రత సింగిల్ డిజిట్‌కు పడిపోయింది. రాష్ట్రంపై శీతాకాలం తన పట్టును బిగించడంతో ఆదివారం ఎముకలు కొరికే 6.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ సీజన్‌లో నమోదైన అత్యల్ప ఉష్ణోగ్రత ఇదే కావచ్చు. శివార్లలోని సంగారెడ్డి జిల్లాలోని బీహెచ్‌ఈఎల్‌లో 9.6 డిగ్రీల సెల్సియస్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం, రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లిలో 9.7 డిగ్రీల సెంటీగ్రేడ్‌లు నమోదయ్యాయి. ఏసీలు ఆఫ్ చేయబడ్డాయి.. కొన్ని ఏసీలు వార్మ్ టెంపరేచర్‌లకు సెట్



చేయబడ్డాయి. వీధి వాసులు భోగి మంటలతో సాంత్వన పొందుతున్నారు. ఆదిలాబాద్‌లోని ఇతర ప్రాంతాలైన పోచార, భోరాజ్, తాంద్రలో కనిష్ట ఉష్ణోగ్రత 6.4ళీ నుండి 6.6ళీ సెల్సియస్ వరకు నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు 13 కేంద్రాల్లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. చలిగాలులతో ఆదిలాబాద్ జిల్లా అతలాకుతలమైంది. మెదక్ జిల్లాలోని కోహీర్ మండల కేంద్రంలో 6.8ళీ సెల్సియ స్ , నిజామాబాద్ జిల్లాలోని కోటగిరి మండల కేంద్రంలో 7.6ళీ సెల్సియస్ , మెదక్ జిల్లాలోని శివ్వంపేట మండలంలో 8.0ళీ సెల్సియస్ , సిద్దిపేట జిల్లా పోతారెడ్డిపేట మండలం అక్బర్-భూ ంపల్లి గ్రామంలో 8.6ళీ సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమో దయ్యాయి. ఉత్తర జిల్లాలలో తీవ్రమైన చలి ఉష్ణోగ్రతలు నివా సితులలో జ్వరం, జలుబు , దగ్గుతో సహా ఆరోగ్య సమస్యల పెరు గుదలకు దారితీశాయి. అనేకమంది వ్యక్తులు చర్మవ్యాధులతో చికిత్స కోసం ఆసుపత్రులను సందర్శించారు. ఆదిలాబాద్ , కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలకు భారత వాతావరణ శాఖ చలిగాలుల హెచ్చరికలు జారీ చేసింది, రాబోయే రోజుల్లో శీతల పరిస్థితులు కొనసాగుతాయని అంచనా వేసింది. ఈ జిల్లాల నివాసితులు వెచ్చని బట్టలు ధరించడం, చలికి ఎక్కువసేపు గురికాకుండా ఉండటం, తమను తాము హైడ్రేట్ గా ఉంచుకోవడం వంటి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఐఎం డి సూచించింది, ముఖ్యంగా తెల్లవారుజామున పొగమంచు కారణంగా దృశ్యమానత తగ్గవచ్చు.

# వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం మానుకోవాలి

**గార్ల :డిసెంబర్ 17, :**వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం పేరుతో చట్టాలు తీసుకురావడానికి చేస్తున్న ప్రయత్నాన్ని మానుకోవలన్నారు. గతంలో కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా తీసుకొచ్చిన మూడు రకాల వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఢిల్లీ కేంద్రంగా 16 నెలలపాటు ఉద్యమం చేశారని,రైతుల డిమాండ్లు పరిష్కారం కొరకు ఆ ఉద్యమంలో 600 మంది రైతులు చనిపోయారని,రైతంగా ఉద్యమానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం బహిరంగ క్షమాపణ చెప్పాలని, ఏ ఐ కె ఎమ్ ఎస్ జిల్లా కార్యదర్శి జి సక్రు డిమాండ్ చేశారు. గార్ల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు నల్ల చట్టాల్ని రద్దు చేస్తున్నామని 2021లో ప్రకటించి, ఆ సందర్భంగా,అన్ని రకాల పంటలకు కనీసం మద్దతు ధరలు హామీ ఇచ్చి మూడు సంవత్సరాల కాలం గడిచిపోయిందని ఇప్పటివరకు పట్టించుకోకపోవడం దారుణంమన్నారు. మరల కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా పాత చట్టాని రద్దు చేశాం అనే పేరుతో మరో కొత్త రూపంలో, వ్యవసాయ మార్కెటింగ్ జాతీయ విధానం పేరుతో పాత చట్టంలోఉన్న అంశాలను మళ్లీ పేరు మార్చి తీసుకొని వస్తున్నారన్నారు. ఈ దొడ్డిదారి విధానాలను



మానుకోవాలని రైతులకు చట్టబద్ధంగా ఇచ్చినటువంటి హామీల్ని అమలు చేయకుండా తప్పించుకునే విధానమే కొత్త విధానమని అన్ని రకాల ఎరువు ధరలు విపరీతంగా పెరిగాయని ఖర్చులు పెరుగుతున్నప్పటికీ వ్యవసాయంలో వస్తున్న ఆదాయం తగ్గి రైతులు అప్పుల పాలవుతున్నారన్నారు. వ్యవసాయని మానుకొని వలసలు పోతున్న పరిస్థితి, దేశంలో 65 శాతం కంటే ఎక్కువమంది వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్న గ్రామీణ ప్రాంతాన్ని ప్రజలపై పక్షపాతం చూపిస్తూ కార్పొరేట్ వర్గాలకు కోట్లాదిరూపాయలు రాయితీలు, అప్పులు రద్దు చేస్తూ వారికి ప్రయోజనాలు చేకూరుస్తున్నారు. రైతులు రుణమాఫీ చేయడానికి కూడా డబ్బుల్లేవు అంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా కొందరికి రుణమాఫీ చేశారు మిగతా వారికి కూడా తక్షణమే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు గతంలో వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పెట్టింది. ఇప్పుడు

డిసెంబర్ 28 నుంచి వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రెండు విడతలుగా, మొదటి విడతగా 6000,రూ,రెండో విడత 6000 రూ,,ఇస్తామని మాట్లాడుతున్నారు. ఎటువంటి షరతులు లేకుండా కూలి చేసే ప్రతి మనిషికి 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం ఎటువంటి నిబంధనలు షరతులు లేకుండా ఇల్లు లేని ప్రతి పేదవాడికి రాజకీయ పక్షపాతం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ సంఘం మండల కార్యదర్శి మట్టపల్లి వీరభద్రం,అధ్యక్షులు మనోహర్,మండల నాయకులు మాన్య పి వై ఎల్ నాయకులు సిహెచ్ గణేష్ పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో అందుబాటులోకి 108 సర్వీసు
## 108 వాహన పైలట్ గా పొనుగోడుకి చెందిన నేలపట్ల రవి

**108 వాహనంలో హెల్త్ టెక్నీషియన్ గా మిడతపల్లి సరిత**

**గరిడేపల్లి :డిసెంబర్ 17, :**గరిడేపల్లి మండలానికి తెలంగాణాలో నేడూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం హుజూర్ నగర్ శాసనసభ్యులు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషి ద్వారా పేద మధ్యతరగతి నిరుపేద కుటుంబాలకు చెందిన వారికి మెరుగైన చికిత్స కోసం త్వరగా ఆసుపత్రులకు వెళ్లేందుకు 108 వాహనాన్ని కేటాయించింది. రాష్ట్రంలో అన్ని జిల్లాలలోని మండల కేంద్రాలకు అవసరమైన చోట 108 కొత్త వాహనాలను కేటాయించింది. దీనిలో భాగంగా మండల కేంద్రమైన గరిడేపల్లికి 108 నూతన వాహనం అందుబాటులోకి వచ్చింది. దీంతో మండలంలోని ప్రజలకు ఈ వాహనం ఎంతో ప్రయోజనం




చేకూరుతుంది. ఈ 108 వాహనంలో పైలెట్ తో పాటు హెల్త్ టెక్నీషియన్ ఉంటారు. హెల్త్ టెక్నీషియన్ ద్వారా ప్రమాదానికి గురైన వ్యక్తికి ప్రాథమిక చికిత్స అందించే అవకాశం ఉంటుందని 108 వాహనంలో పైలట్ గా పొనుగోడుకి చెందిన నేలపట్ల రవి హెల్త్ టెక్నీషియన్ గా మిడతపల్లి సరిత పనిచేస్తున్నారని తెలిపారు ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు ప్రజలు మాట్లాడుతూ గతంలో గరిడేపల్లిలో ఏదైనా గ్రామీణ ప్రాంతంలో ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో నేరేడుచర్ల నుంచి లేదా హుజూర్నగర్ నుంచి 108 వాహనం వచ్చే దని కానీ నేడు గరిడేపల్లి మండలానికి ప్రత్యేకంగా 108 నూ తన వాహనాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తేవడంతో ప్ర మా దం బారిన పడిన వ్యక్తులకు మరింత సేవలు అందించే అవ కా శం కలిగింది. మండలానికి ప్రత్యేకంగా 108 వాహనాన్ని కే టా యించడం పట్ల గరిడేపల్లి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉదయం ఈ ఆహారాలను తిని టీ అసలు తాగవద్దు..!

ఉదయం చాలా మంది బ్రేక్ ఫాస్ట్ చేసిన వెంటనే టీ లేదా కాఫీ తాగుతారు. కొందరు ఉదయం పరగడుపునే టీ, కాఫీతో మొదలు పెడతారు. అలా తాగనిదే వారికి రోజు గడిచినట్లు అనిపించదు. ఇంకా కొందరు రోజు మొత్తం మీద టీ, కాఫీలను అదే పనిగా తాగుతూనే ఉంటారు. అయితే ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేసిన తరువాత టీ లేదా కాఫీలను తాగేవారు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను తిన్న తరువాత టీ లేదా కాఫీ తాగకూడదు. మనలో చాలా మందికి ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అనంతరం టీ లేదా కాఫీ తాగే అలవాటు ఉంటుంది. కానీ కొన్ని బ్రేక్‌ఫాస్ట్‌లను తింటే మాత్రం ఈ రెండింటినీ అసలు తాగవద్దు. ఇక ఏయే ఆహారాలను తిన్నాక టీ, కాఫీలను తాగకూడదో ఇప్పుడు తెలుసుకుందాం. పరాఠాలు.. ఉదయం చాలా మంది పరాఠాలను తింటుంటారు. ఇది చాలా హెవీ అయిన బ్రేక్‌ఫాస్ట్. అయితే పరాఠాలను తిన్న తరువాత టీ లేదా కాఫీ తాగకూడదు. తాగితే మన శరీరం మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శోషించుకోలేదు. దీంతో ఐరన్ లోపం ఏర్పడే అవకాశం ఉంటుంది. అలాగే పరాఠా చాలా హెవీ ఫుడ్ కిందకు వస్తుంది. కనుక ఉదయం పరాఠాలను తిన్న వెంటనే నిద్ర వచ్చే అవకాశాలు ఉంటాయి. కనుక ఉదయం పరాఠాలను తీసుకోరాదు. తిన్నా కూడా టీ తాగరాదు. ఇక చాలా మంది ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో వైట్ బ్రెడ్‌ను తింటుంటారు. దీన్ని తరువాత వెంటనే టీ లేదా కాఫీ తాగుతారు. అయితే ఇలా తాగడం వల్ల షుగర్ లెవల్స్ విపరీతంగా పెరిగిపోతాయి. ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుంది. దీర్ఘకాలంలో ఇది టైప్ 2



డయాబెటిస్‌కు కారణం అవుతుంది. కనుక వైట్ బ్రెడ్‌ను తిన్న వెంటనే టీ లేదా కాఫీ తాగకూడదు. చాక్లెట్లు..ఉదయం కొందరు చాక్లెట్లను తింటుంటారు. తరువాత టీ లేదా కాఫీ తాగుతారు. వాస్తవానికి వీటిని రెండింటినీ వెంట వెంటనే తినడం అంత మంచిది కాదు. జీర్ణ వ్యవస్థలో అసౌకర్యం ఏర్పడుతుంది. పొట్టంతా అసౌకర్యంగా ఉంటుంది. కొందరికి అలర్జీలు కూడా అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక ఈ కాంబినేషన్ కూడా పనికిరాదు. అలాగే కొందరు చక్కెర, మైదా అధికంగా ఉండే కార్న్ ఫ్లేక్స్ వంటి సిరియల్స్‌ను అధికంగా తింటుంటారు. తరువాత టీ, కాఫీ తాగుతారు. ఇలా చేసినా కూడా మనకు అనారోగ్యకరమే. ఈ కాంబినేషన్ వల్ల కూడా టైప్ 2 డయాబెటిస్ వచ్చే చాన్స్ ఉంటుంది.

# న్యూ ఢిల్లీ లో ఫిషరీష్ సెక్టార్ అభివృద్ధి కొరకు ఇంటర్నేషనల్ ట్రైనింగ్ ప్రోగ్రాం

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ :డిసెంబర్ 17,:**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుండి న్యూ ఢిల్లీ లో ఫిషరిఫ్ సెక్టార్ అభివృద్ధి కొరకు ఇంటర్ నేషనల్ ప్రోగ్రాం కు 16 డిసెంబర్ 2024నుండి 20డిసెంబర్ 2024 వరకు ఎన్ సి డి సి ఆధ్వర్యంలో వరకు, కేంద్ర



ప్రభుత్వం నిర్వహించే ప్రోగ్రాం కు మచ్చ ఘంది మల్టీ స్టేట్ నుండి కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఏజెన్సీ మచ్చ కారుల అభివృద్ధి కొరకు బురుస నాగయ్య, కొమురం భీమ్ జిల్లా మచ్చ ఘంది మల్టీ స్టేట్ ఉపాధ్యక్షులు పుల్లబోయిన వెంకటేష్,,కరీంనగర్ జిల్లా వినవంక మచ్చ కార సంగం అధ్యక్షులు ఎల్లవేణి సదయ్య ముదిరాజ్, హాజరు,, ఈయొక్క కార్యక్రమం లో కేంద్ర ప్రభుత్వం మచ్చ కారుల, కోసం ప్రవేశ పెడుతున్న వివిధ సంక్షేమ పథకాల గురించి అధ్యాయనం చేసి చేప పచ్చళ్ళ తయారీ పరిశ్రమ, ఎండూ చేప ల పరిశ్రమ లు నెలకొల్పి, ఆర్థికంగా అభివృద్ధి చెందెల కృషి చేయాలనీ, మచ్చ ఘంది మల్టిస్టేట్ ఫిషర్మేన్ కో ఆపరేటివ్ చైర్మన్ పుల్లబోయిన భీమన్న సూచించారు.

# నలుగురు పేకాటరాయుళ్ళ అరెస్ట్
## ఎస్సై ధికొండ రమేష్ ఆధ్వర్యంలో

**రూ. 4700 స్వాధీనం నలుగురిపై కేసు నమోదు**



**కాగజ్ నగర్ :డిసెంబర్ 17,:**కాగజ్‌నగర్ పట్టణంలోని ఈఎస్‌ఐ పాత పాడుబడ్డ క్వార్టర్స్ వద్ద పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు కాగజ్‌నగర్ టౌన్ సీఐ పి రాజేంద్రప్రసాద్ అదేశాల మేరకు టౌన్ ఎస్ఐ ధీకొండ రమేష్ అధ్వర్యంలో దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో పేకాట అడుతున్న నాలుగరు యువకులు పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ చందు, ఆర్ సురేష్, ఎం శ్రీనివాస్, జీ. నరేష్ లపై కేసు నమోదు చేశామని వారి వద్ద నుండి రూ. 4700/00 స్వాధీనపరచుకుని నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పేకాట, జూదం, మట్కా ఆడేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ధీకొండ రమేష్ హెచ్చరించారు.

# 29 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

**గుర్రంపోడు : డిసెంబర్17 :** ప్రతినిధి శివారెడ్డి గుర్రంపోడు: గుర్రంపోడు మండలంలో మంగళవారం జూనూతుల, తానేదార్పల్లి గ్రామాల్లో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని గుర్రంపోడు పోలీసులు పట్టుకున్నారు. జూనూతుల సమీపంలో కొర్ర నాగరాజు అనే వ్యక్తి బోలగాని ఆంజనేయులు అనే వ్యక్తి వద్ద 38 బస్తాల(19 క్వింటాళ్లు) బియ్యం తన ఆటోలో వేసుకుని వెళ్తుండగా గుర్రంపోడు ఎస్ఐ మధు ఆధ్వర్యంలో పట్టు కున్నారు. నాగరాజు ఇచ్చిన సమాచారం మేరకు



తానేదార్ పల్లిలో పాంపాటి అశోక్ వద్ద పది బస్తాలు, గార్లపాటి వెంకటేశ్వర్లు వద్ద 10 బస్తాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

# హర్యానా రైతు 44 ఏండ్ల వైవాహిక జీవితానికి స్వస్తి.. మధ్యవర్తిత్వంతో భార్యాభర్తలకు విడాకులు..!



హర్యానాలోని కర్నాల్ జిల్లాకు చెందిన 70 ఏండ్ల సుభాష్ చంద్ అనే రైతు తన 40 ఏండ్ల వైవాహిక జీవితానికి ముగింపు పలికారు. 1980లో సంతోష్ కుమారి అనే యువతితో సుభాష్ చంద్ వివాహం జరిగింది. కానీ, భార్యాభర్తల మధ్య వ్యక్తిగత విభేదాల వల్ల 2006 నుంచి విడిగా జీవిస్తున్నారు. 2006 నుంచి 18 ఏండ్ల పాటు సాగిన న్యాయ పోరాటం తర్వాత రూ. 3.1 కోట్లతో మధ్యవర్తిత్వ ఒప్పందం చేసుకున్నారు. 2006 లో మానసిక వేధింపుల కారణంగా విడాకులు కావాలని సుభాష్ చంద్ పిటిషన్ దాఖలు చేశాడు. 2013లో కర్నాట్ కుటుంబ న్యాయస్థానం ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చింది. కానీ ఆయన పంజాబ్ అండ్ హర్యానా హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ 11 ఏండ్ల పాటు విచారణ జరిగిన తర్వాత గత నెల నాలుగో తేదీన మధ్యవర్తిత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. రూ. 2.16 కోట్ల విలువైన డిమాండ్ డ్రాఫ్ట్, పంటల విక్రయం ద్వారా రూ. 50 లక్షలు, రూ. 40 లక్షల విలువైన బంగారం %-% వెండి ఆభరణాల అప్పగింతతో ఇరువురి మధ్య మధ్యవర్తిత్వ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం సుభాష్ చాంద్ ఆస్తులపై ఆయన మరణం తర్వాత కూడా ఆయన ఆస్తులపై భార్యా పిల్లలకు హక్కు ఉండదు. ఈ మధ్యవర్తిత్వ ఒప్పందానికి జస్టిస్‌లు సుధీర్ సింగ్, జస్జిత్ సింగ్ బేడీలతో కూడిన ధర్మాసనం ఆమోద ముద్ర వేసింది.

# టాప్ మేనేజ్మెంట్ పేరిట డీప్ ఫేక్ వీడియోలు.. నమ్మొద్దని కస్టమర్లకు ఎస్బీఐ హెచ్చరికలు..!

బ్యాంకు మేనేజ్‌మెంట్‌కు చెందిన వ్యక్తులవి అంటూ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న డీప్ ఫేక్ వీడియోలను నమ్మొద్దని ఎస్బీఐ కస్టమర్లను హెచ్చరించింది. ఆయా వీడియోల్లో పేర్కొన్న పథకాలతో బ్యాంకుకు గానీ, బ్యాంకు అధికారులకు గానీ ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఫలానా పథకంలో పెట్టుబడి పెట్టాలంటూ సదరు వీడియోలో సలహాలు ఇస్తున్నారని, ఇటువంటి అసాధారణ, అవాస్తవమైన రాబడి ఇచ్చే హామీలను ఎస్బీఐ చేయబోనది పేర్కొంది. కనుక ఇటువంటి మోసపూరిత వీడియోల భారీన పడకుండా అప్రమత్తంగా ఉండాలంటూ 'ఎక్స్ (మాజీ ట్విట్టర్)' వేదికగా ఎస్బీఐ పోస్ట్ పెట్టింది. భారీ రిటర్నులు లభిస్తాయంటూ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా టాప్ మేనేజ్‌మెంట్ చెబుతున్నట్లు రూపొందించిన వీడియోలు సోషల్ మీడియా వేదికలపై హల్ చల్ చేస్తున్నాయి. దీనిపై స్పందించిన ఎస్బీఐ.. ఇవన్నీ నకిలీ వీడియోలని స్పష్టం చేస్తూ ఎక్స్ వేదికగా ప్రజలను అప్రమత్తం చేసింది.

# ఆస్ట్రేలియాకి గబ్బా టెస్టులో శాపంగా మారిన స్టీవ్‌స్మిత్ చిన్న తప్పిదం.. భారత్ జట్టుకి వరం

భారత్‌తో బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో స్టీవ్‌స్మిత్ చేసిన చిన్న తప్పిదం ఆస్ట్రేలియా జట్టుకి శాపంగా మారింది. మ్యాచ్‌లో నాలుగో రోజైన మంగళవారం ఆట మొదటి బంతికే ఆస్ట్రేలియా జట్టుకు వికెట్ దక్కే అవకాశం లభించింది. టీమిండియా ఓపెనర్ కేఎల్ రాహుల్.. సింపుల్‌గా స్లిప్‌లో స్టీవ్‌స్మిత్‌కి క్యాచ్ ఇచ్చాడు. కానీ.. సులువుగా అందుకోవాల్సిన క్యాచ్‌ను తత్తరపాటులో స్టీవ్‌స్మిత్ నేలపాలు చేశాడు. రాహుల్ వికెట్ చేజారింటే?ఆ క్యాచ్ చేజారినప్పుడు కేఎల్ రాహుల్ స్కోరు 33 పరుగులుకాగా.. ఈరోజు ఔట్ అయ్యే సమయానికి అతను 139 బంతుల్లో 8 ఫోర్ల సాయంతో 84 పరుగులు చేశాడు. భారత్ జట్టులో కేఎల్ రాహుల్ టాప్ స్కోరర్‌కాగా.. ఈరోజు ఒకవేళ మొదటి బంతికే అతను ఔట్ అయ్యి ఉంటే.. మ్యాచ్‌పై టీమిండియా కచ్చితంగా పట్టుకోల్పోయేది. కొంపముంచిన ఉదాసీనతవాస్తవానికి స్టీవ్‌స్మిత్ మంచి ఫీల్డర్.



మరీ ముఖ్యంగా టెస్టుల్లో అతను స్లిప్‌లో అద్భుతంగా క్యాచ్‌లు పడుతుంటాడు. కానీ.. ఈరోజు ఆట ఆరంభంలోనే కావడంతో కాస్త ఉదాసీనంగా ఉన్నట్లు కనిపించింది. దాంతో మంచి క్యాచింగ్ పొజిషన్‌లో బంతి చేతుల్లోకి వెళ్లినా.. దాన్ని ఒడిసి పట్టుకోలేకపోయాడు. అయితే.. ఎట్టకేలకి కేఎల్ రాహుల్ క్యాచ్‌ని మరోసారి స్లిప్‌లోనే స్టీవ్‌స్మిత్ అందుకున్నాడు. ఒంటిచేత్తో క్యాచ్ పట్టిన స్మిత్‌ఆస్ట్రేలియా స్పిన్నర్ నాథన్ లియాన్ బౌలింగ్‌లో బంతిని కట్ చేసేందుకు కేఎల్ రాహుల్ ప్రయత్నించాడు. షాట్ అతను ఆశించిన విధంగానే కనెక్ట్ అయ్యింది. కానీ స్లిప్‌లో తన పక్క నుంచి గాల్లో వెళ్తున్న బంతిని పక్కకి డైవ్ చేస్తూ ఒంటిచేత్తో స్టీవ్‌స్మిత్ క్యాచ్‌గా అందుకున్నాడు. దాంతో కేఎల్ రాహుల్‌కి సెంచరీ చేజారింది. కానీ.. స్టీవ్‌స్మిత్ తప్పిదం ఖరీదు.. 51 పరుగులు. ఒకవేళ కేఎల్ రాహుల్ 33 పరుగుల వద్ద ఔట్ అయిపోయి ఉండి ఉంటే.. భారత్ కచ్చితంగా ఫాలోఆన్ ఆడాల్సి వచ్చేది.డ్రా దిశగా మ్యాచ్‌మంగళవారం ఆట ముగిసే సమయానికి భారత్ జట్టు 252/9తో నిలవగా.. క్రీజులో జస్‌ప్రీత్ బుమ్రా (10 బ్యాటింగ్), ఆకాశ్ దీప్ (27 బ్యాటింగ్) ఉన్నారు. భారత్ జట్టు ఇంకా తొలి ఇన్నింగ్స్‌లో 193 పరుగులు వెనకబడి ఉంది. ఆస్ట్రేలియా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 445 పరుగులు చేసిన విషయం తెలిసిందే. మ్యాచ్‌లో ఇక బుధవారం ఆట మాత్రమే మిగిలి ఉండటంతో డ్రా అయ్యే ఛాన్స్ ఎక్కువ. అద్భుతం జరిగితే తప్ప మ్యాచ్ లేదు.

# హమ్మయ్య.. ఫాలో ఆన్ తప్పించిన ఆ ముగ్గురు.. ఊపిరి పీల్చుకున్న టీమిండియా

బ్రిస్బేన్ టెస్టులో వర్షం.. కేఎల్ రాహుల్, జడేజా హాఫ్ సెంచరీలు.. చివరి వికెట్ పడకుండా బుమ్రా, ఆకాశ్ దీప్ పోరాటం టీమిండియాను ఫాలో ఆన్ గండం నుంచి గట్టెక్కించాయి. ఫాలో ఆన్ తప్పించుకోవాలంటే మరో 33 పరుగులు అవసరమైన వేళ 9వ వికెట్ పడినా.. చివరి వికెట్ కు బుమ్రా, ఆకాశ్ దీప్ అజేయంగా 39 పరుగులు జోడించడంతో టీమ్ ఊపిరి పీల్చుకుంది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్ లో 9 వికెట్లకు 252 రన్స్ చేసింది.ఫాలో ఆన్ తప్పించిన బుమ్రా, ఆకాశ్ దీప్‌బ్రిస్బేన్ టెస్టులో ఒక దశలో టీమిండియాకు ఫాలో ఆన్ తప్పదనిపించింది. 44 పరుగులకే 4 వికెట్లు, 74 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన సమయంలో కేఎల్ రాహుల్ (84), రవీంద్ర జడేజా (77) పోరాటం టీమ్ ను ఆదుకుంది. ఆ తర్వాత ఈ గండం నుంచి గట్టెక్కిస్తాడనుకున్న జడేజా కీలకమైన సమయంలో ఔటైనా.. చివరి వికెట్ పడకుండా బుమ్రా, ఆకాశ్ దీప్ చేసిన పోరాటం అసామాన్యం అని చెప్పొచ్చు. వర్షం వల్ల తరచూ అంతరాయాలు కలుగుతున్న ఈ



టెస్టులో టీమిండియాను కచ్చితంగా ఫాలో ఆన్ ఆడిస్తే గెలవచ్చని ఆస్ట్రేలియా భావించింది.కానీ బుమ్రా, ఆకాశ్ దీప్ జోడీ ఆ అవకాశం ఇవ్వలేదు. ఊహకందని రీతిలో ఆసీస్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్న ఈ ఇద్దరూ చివరి వికెట్ కు ఇప్పటికే 39 పరుగులు జోడించారు. ఇందులో ఆకాశ్ దీప్ చేసిన పరుగులే 27 కావడం విశేషం. అందులో రెండు ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. బుమ్రా కూడా 10 పరుగులతో అజేయంగా ఉన్నాడు.వీళ్లిద్దరూ వికెట్ కాపాడుకోవడంతో ఫాలో ఆన్ గండం గట్టెక్కడానికి కావాల్సిన 246 పరుగుల మార్క్ ను టీమిండియా అందుకుంది. ఆ స్కోరు దాటగానే ఆకాశ్ దీప్ ఓ భారీ సిక్స్ కూడా కొట్టాడు. ఆ సమయంలో వెలుతురు సరిగా లేదంటూ ఆటను నిలిపేశారు. దీంతో నాలుగో రోజు ముగిసే సమయానికి ఇండియన్ టీమ్ తొలి ఇన్నింగ్స్ లో 9 వికెట్లకు 252 రన్స్ చేసింది. ఇంకా 193 పరుగులు వెనుకబడి ఉంది.బ్రిస్బేన్ టెస్ట్ డ్రా ఖాయమేనా?బ్రిస్బేన్ టెస్ట్ ఇక డ్రా అవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఈ టెస్టు తొలి రోజు ఆట 90 శాతానికిపైగా తుడిచిపెట్టుకుపోయింది. తర్వాతి మూడు రోజులు కూడా వరుణుడు తరుచూ అడ్డుపడుతూనే ఉన్నాడు. దీంతో నాలుగు రోజులు కలిపి కేవలం 191 ఓవర్లు మాత్రమే సాధ్యమయ్యాయి. చివరి రోజు కూడా వర్షం పడే అవకాశాలు ఉన్నాయి. దీనికితోడు టీమిండియా ఫాలో ఆన్ తప్పించుకోవడంతో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ ఆడాల్సిందే. చివరి రోజు ఇండియన్ టీమ్ చివరి వికెట్ ను త్వరగా తీసి.. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్ లో వేగంగా పరుగులు చేసి రోహిత్ సేనకు కంగారూలు సవాలు విసురుతారా లేక మ్యాచ్ డ్రా కోసమే ఆడతారా అన్నది చూడాలి. చివరి రోజు వర్షం ఆటంకం కలిగించకపోతే మాత్రం ఈ మ్యాచ్ లో ఫలితం కోసం ఆస్ట్రేలియా కచ్చితంగా ప్రయత్నిస్తుందనడంలో లేదు.

# ఫాలో ఆన్ ఉచ్చులో టీమిండియా.. రాహుల్ సెంచరీ మిస్.. ఇక ఆ ఇద్దరిపైనే ఆశ



ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్టులో టీమిండియా ఫాలో ఆన్ ఆడే ప్రమాదంలో పడి ఉంది. నాలుగో రోజు లంచ్ సమయానికి తొలి ఇన్నింగ్స్ లో 6 వికెట్లకు 167 రన్స్ చేసింది. ఆస్ట్రేలియా కంటే ఇంకా 278 పరుగుల వెనుకబడి ఉంది. ఫాలో ఆన్ తప్పించుకోవాలంటే కనీసం 79 పరుగులు చేయాలి. ఈ నేపథ్యంలో జడేజా (41 నాటౌట్), నితీశ్ కుమార్ రెడ్డి (7 నాటౌట్)పైనే టీమ్ ఆశలు పెట్టుకుంది. ఫాలో ఆన్ గండం గట్టెక్కేనా?తరచూ వర్షం అడ్డు తగులుతున్న బ్రిస్బేన్ టెస్టు నాలుగు రోజు ఆట తొలి సెషన్ కు కూడా వరుణుడు ఆటంకం కలిగిస్తూనే ఉన్నాడు. మూడో రోజే తొలి ఇన్నింగ్స్ లో నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన టీమిండియాకు నాలుగో రోజు తొలి సెషన్ లో మరో రెండు వికెట్లు కోల్పోయింది.కెప్టెన్ రోహిత్ శర్మ (10) మరోసారి తీవ్రంగా నిరాశ పరిచాడు. అటు టాపార్డర్ లో రాణించిన ఏకైక బ్యాటర్ కేఎల్ రాహుల్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. రాహుల్ 84 పరుగులు చేసి లయన్ బౌలింగ్ లో స్లిప్ లో స్మిత్ కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. ఓపెనర్ బ్యాట్ ఫ్రంతా చేతులెత్తేస్తూ వరుసగా పెవిలియన్ కు క్యూ కడుతున్న వేళ.. 139 బంతుల పాటు ఎంతో ఓపిగ్గా క్రీజులో ఉన్న రాహుల్ సెంచరీ చేస్తాడనుకున్నా.. 84 పరుగుల దగ్గర ఆగిపోయాడు.అయితే అతడు ఆరో వికెట్ కు జడేజాతో కలిసి 67 పరుగులు జోడించడంతో టీమ్ ఈ మాత్రమైనా స్కోరు చేయగలిగింది. చివరికి స్మిత్ కళ్లు చెదిరే క్యాచ్ తో రాహుల్ నిరాశగా వెనుదిరిగాడు. లంచ్ సమయానికి జడేజా 41, నితీశ్ 7 పరుగులతో క్రీజులో ఉన్నారు. ఇప్పటికీ ఫాలో ఆన్ గండం పొంచి ఉంది. మరో 79 పరుగులు చేస్తేనే ఈ గండం నుంచి టీమ్ గట్టెక్కుతుంది. ఈ నేపథ్యంలో ఈ ఇద్దరిపైనే టీమ్ ఆశలు పెట్టుకుంది. ఆస్ట్రేలియా బౌలర్లలో స్టార్క్, కమిన్స్ చెరో రెండు వికెట్లు తీయగా.. హేజిల్‌వుడ్, లయన్ చెరొక వికెట్ తీసుకున్నారు.44 పరుగులకే 4, 74 పరుగులకే 5 వికెట్లు కోల్పోయినా.. రాహుల్, జడేజా పోరాటంతో టీమ్ కాస్త కోలుకుంది. నాలుగో రోజు మరో రెండు సెషన్లు, ఐదో రోజు ఉండటంతో ఈ మ్యాచ్ లో ఓటమి నుంచి గట్టెక్కాలంటే టీమిండియా పోరాటంతోపాటు వరుణుడి సాయం కూడా అవసరమయ్యేలా ఉంది. ఫాలో ఆన్ తప్పించుకోగలిగితే.. మ్యాచ్ ను డ్రాగా ముగించే అవకాశాలు కాస్త ఎక్కువగా ఉంటాయి. ఈ నేపథ్యంలో రెండో సెషన్ కీలకంగా మారనుంది.

# ఇన్‌స్టాగ్రామ్ షెడ్యూల్ మెసేజ్ ఫీచర్.. ముందుగానే టైప్ చేసి డేట్, టైమ్ పెట్టేస్తే చాలు

మెటా యాజమాన్యంలోని మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్ వినియోగదారులు నిరంతరం కొత్త ఫీచర్లను అందిస్తోంది. వినియోగదారులకు నచ్చే అప్‌డేట్ తీసుకొస్తుంది. ఇప్పుడు దాని డైరెక్ట్ మెసేజ్ విభాగం అప్‌డేట్‌తో వచ్చింది. ఇప్పుడు యూజర్లకు డైరెక్ట్ మెసేజ్‌ను షెడ్యూల్ చేసుకునే ఆప్షన్ ఇస్తున్నారు. చాలా రోజుల ముందుగానే సందేశాన్ని షెడ్యూల్ చేసుకోవచ్చు. మీరు సెట్ చేసిన టైమ్ అండ్



డేట్ ప్రకారం మెసేజ్ వెళ్తుంది. సమయానికి ఆటోమేటిక్‌గా డెలివరీ అవుతుంది.వేర్వేరు టైమ్ జోన్లలో నివసిస్తూ ఒకరితో ఒకరు మాట్లాడుకోలేని వినియోగదారులకు ఈ కొత్త ఫీచర్ ఉపయోగపడుతుందని ఇన్‌స్టాగ్రామ్ భావిస్తోంది. మీరు ఎవరికైనా బర్త్ డే విషెస్ చెప్పాలన్నా ఈ ఫీచర్ బాగా ఉపయోగపడుతుంది. ఆ సమయానికి షెడ్యూల్ చేస్తే సరిపోతుంది. కొత్త ఇన్‌స్టాగ్రామ్ షెడ్యూల్ మెసేజ్ ఫీచర్ను ప్రపంచవ్యాప్తంగా యాప్‌లో అందుబాటులోకి తెచ్చింది.

# మరోసారి కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు..ఇవీ కారణాలు ఇవే..

భారత స్టాక్ మార్కెట్ డిసెంబర్ 17, మంగళవారం కుప్పకూలాయి. గణనీయమైన అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్, నిఫ్టీ చెరో 1 శాతానికి పైగా పడిపోయాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ సమావేశానికి ముందు ఇన్వెస్టర్ల అప్రమత్తత, చైనా బడ్జెట్ లోటు భారత మార్కెట్లను ప్రభావితం చేశాయని నిపుణులు చెబుతున్నారు.మరోసారి కుప్పకూలిన స్టాక్ మార్కెట్లుమరోసారి కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు భారత బెంచ్ మార్క్ ఈక్విటీ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ 50 డిసెంబర్ 17 మంగళవారం ట్రేడింగ్ లో భారీ అమ్మకాల ఒత్తిడిని చవిచూశాయి. సెన్సెక్స్ 1064.12 పాయింట్లు నష్టపోయి 80,684.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 348 పాయింట్లు కోల్పోయి 24,320.30 వద్ద స్థిరపడింది.ఇంట్రాడేలో బీఎస్ఈ సెన్సెక్స్ 1,136 పాయింట్లు (1.4 శాతం) నష్టపోయి 80,612.20 వద్ద, నిఫ్టీ 50 365 పాయింట్లు లేదా 1.5 శాతం నష్టపోయి 365 పాయింట్లు (1.5 శాతం) నష్టపోయాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ 0.6 శాతం, నిఫ్టీ స్మాల్ క్యాప్ 0.7 శాతం చొప్పున నష్టపోయాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ డిసెంబర్ 18 సమావేశానికి ముందు ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండటంతో టీసీఎస్, భారతీ ఎయిర్ టెల్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్ భారీగా నష్టపోయాయి.స్టాక్ మార్కెట్ పతనానికి కారణాలుఈ రోజు స్టాక్ మార్కెట్ పతనానికి ప్రధానంగా ఐదు కారణాలున్నాయని నిపుణులు చెబుతున్నారు. అవి..1. ఫెడ్ మీటింగ్ కు ముందు ఆందోళనలుడిసెంబర్ 18, బుధవారం అమెరికా ఫెడరల్ రిజర్వ్ మానిటరీ పాలసీ నిర్ణయాలు వెలువడనున్నాయి. దాంతో ఇన్వెస్టర్లు అప్రమత్తమయ్యారు. బుధవారం ఫెడ్ నుంచి త్రైమాసిక రేటు కోతపై అంచనాలు ఉన్నప్పటికీ, 2025లో ఫెడ్ రేట్ల కోతపై అనిశ్చితి కొనసాగుతోంది. ప్రపంచ మార్కెట్లు బుధవారం ఎఫ్ఓఎంసీ ఫలితాల కోసం ఎదురు చూస్తున్నాయి.2. ఎఫ్ఐఐ



అమ్మకాల భయాలుఎస్ఎంసీ గ్లోబల్ సెక్యూరిటీస్ సీనియర్ ఈక్విటీ అనలిస్ట్ సీమా శ్రీవాస్తవ ప్రకారం, 2025 లో చైనా తన బడ్జెట్ లోటును 3 శాతం నుండి 4 శాతానికి పెంచాలని యోచిస్తోందనే నివేదికల మధ్య మార్కెట్ ఒత్తిడిలో ఉంది. ఇది ఉద్దీపన ప్యాకేజీలో పెరుగుదలను మార్కెట్ ఆశిస్తున్నందున భారతదేశంలో ఎఫ్ఐఐల ప్రవాహంపై ప్రభావం పడే అవకాశం ఉంది. కాబట్టి, 'సెల్ ఇండియా, బై చైనా' ఫ్యాక్టర్ భారత స్టాక్ మార్కెట్ కు వ్యతిరేకంగా పనిచేస్తుందని, భారత స్టాక్ మార్కెట్లో అమ్మకాల ఒత్తిడికి ఇదే ప్రధాన కారణమని పేర్కొంది. అయితే, ఇది కేవలం ఊహాగానం మాత్రమేనని, అందువల్ల మార్కెట్ (%ఆర్ఎసిఐ ఎఫెక్ట్) దిగువ స్థాయిల నుంచి కోలుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని శ్రీవాస్తవ పేర్కొన్నారు.3. వాణిజ్య లోటు పెరుగుదలనవంబర్ లో భారత వాణిజ్య లోటు 37.8 బిలియన్ డాలర్లకు పెరగడం రూపాయిపై ఒత్తిడిని పెంచుతుంది. డాలర్ తో రూపాయి మారకం విలువ 85కు చేరుకుంటోంది.రూపాయి క్షీణతతో ఐటీ ఫార్మా వంటి ఎగుమతిదారులు ప్రయోజనం పొందుతారని, దిగుమతిదారులకు దిగుమతి వ్యయం పెరుగుతుందని అన్నారు. ఇది వారి స్టాక్ ధరలపై ప్రభావం చూపుతుంది.4. బలహీన ప్రపంచ మార్కెట్ సంకేతాలు ఈ వారం సెంట్రల్ బ్యాంక్ ల సమావేశాల కోసం ట్రేడర్లు సన్నద్ధం కావడంతో ఆసియా స్టాక్స్ కుదేలయ్యాయి. స్టాక్ మార్కెట్లలో ఆస్ట్రేలియా షేర్లు 0.82 శాతం, జపాన్ నిక్కీ 0.15 శాతం పెరిగాయి. జపాన్ వెలుపల ఎంఎస్ సిఐ ఆసియా-పసిఫిక్ షేర్ల విస్తృత సూచీ 0.3% పడిపోయింది. యూరోస్టాక్స్ 50 ఫ్యూచర్స్ 0.16% క్షీణించడంతో యూరోపియన్ స్టాక్ మార్కెట్లకు ఫ్యూచర్స్ మందగించింది.5. సాంకేతిక దృక్పథంవిఐఎక్స్ పెరుగుదల జాగ్రత్తను సూచిస్తుంది. ఇది మరింత జారిపోయే అవకాశాలతో పాటు కన్సాలిడేషన్ కు అవకాశం కల్పిస్తుంది. 24480-400 ప్రాంతంలో ప్రతికూల మార్పర్ ఉంచడంతో 25600 ఆశలు సజీవంగా ఉంటాయి" అని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ మార్కెట్ స్ట్రాటజిస్ట్ ఆనంద్ జేమ్స్ అన్నారు.స్టాక్స్ అండ్ సెక్టార్లు: టాప్ గెయినర్స్ అండ్ లూజర్స్సెన్సెక్స్ స్టాక్స్ లో ఐటీసీ, హిందుస్తాన్ యూనిలీవర్ మాత్రమే ఆకుపచ్చ రంగులో ఉండగా, మిగిలిన 28 స్టాక్స్ నష్టాల్లో ట్రేడయ్యాయి. హెచ్డీఎఫ్సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీ ఎయిర్టెల్, టీసీఎస్, ఎల్అండ్టీ షేర్లు లాభాల్లో ముగిశాయి.? నిఫ్టీ 50లో సిప్లా, ఐటీసీ మాత్రమే లాభపడగా, శ్రీరామ్ ఫైనాన్స్, గ్రాసిమ్, హీరో మోటో, భారతీ ఎయిర్టెల్, జేఎస్డబ్ల్యూ స్టీల్ షేర్లు ఎక్కువగా నష్టపోయాయి.రంగాలవారీగా చూస్తే నిఫ్టీ పీఎస్యూ బ్యాంక్ అత్యధికంగా 1.8 శాతం నష్టపోగా, నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్, నిఫ్టీ ఆటో, నిఫ్టీ మెటల్, నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ 1.5 శాతానికి పైగా నష్టపోయాయి. నిఫ్టీ బ్యాంక్ 1.4 శాతం క్షీణించగా, నిఫ్టీ ఎఫ్ఎంసీజీ, నిఫ్టీ ఐటీ, నిఫ్టీ ఫార్మా వరుసగా 04 శాతం, 0.5 శాతం, 0.8 శాతం నష్టపోయాయి.సూచన: పై అభిప్రాయాలు, సిఫార్సులు వ్యక్తిగత విశ్లేషకులు లేదా బ్రోకింగ్ కంపెనీలవి, హెచ్ టీ తెలుగు వి కాదు. ఏదైనా పెట్టుబడి నిర్ణయాలు తీసుకునే ముందు సర్టిఫైడ్ నిపుణులను సంప్రదించాలని మేము పెట్టుబడిదారులకు సలహా ఇస్తున్నాము

# నాకు అందరూ చెప్పే మంచి అలవాట్లేవీ లేవు.. అయినా చిన్న వయస్సులోనే నేను కోటీశ్వరుడిని"- ఐఐటీ ఎక్స్ స్టూడెంట్

ఐఐటీ బాంబే పూర్వ విద్యార్థి అయిన అమన్ గోయల్ సోషల్ మీడియాలో పెట్టిన ఒక పోస్ట్ వైరల్ గా మారింది. తనకు అందరూ చెప్పే గొప్ప అలవాట్లేవీ లేవని, అయినా తాను మంచి సంపాదనతో 20 ఏళ్ల వయసులోనే మల్టీ మిలియనీర్ అయ్యానని అతడు ఆ పోస్ట్ లో వివరించాడు.ఐఐటీ బాంబే పూర్వ విద్యార్థి అమన్ గోయల్ ఐఐటీ బాంబే పూర్వ విద్యార్థి, గ్రే ల్యాబ్స్ ఏఐ సీఈఓ అయిన అమన్ గోయల్ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్ లో షేర్ చేసిన



ఒక పోస్ట్ వైరల్ గా మారింది. అందరూ చెప్పే మంచి అలవాట్లేమీ లేకుండా కూడా తాను విజయవంతమయ్యానని అమన్ గోయల్ ఆ పోస్ట్ లో వ్యాఖ్యానించారు. చాలా మంది అనుసరిస్తున్న ఆదర్శవంతమైన అలవాట్లను పాటించకుండానే తన 20 లలోనే మల్టీ మిలియనీర్ అయ్యానని పేర్కొన్నారు."నేను నా 20 లలో మల్టీ మిలియనీర్"ఎక్స్ లో షేర్ చేసిన ఒక పోస్ట్ లో, గోయల్ తాను ఉదయాన్నే లేవనని, తనకు పుస్తకాలు చదివే అలవాటు లేదని, ఉదయాన్నే లేచి చన్నీటి స్నానం చేయనని వివరించాడు. చాలామంది సక్సెస్ ఫుల్ పీపుల్, మిలియనీర్లు చెప్పే ఈ అలవాట్లు తనకు లేవన్నారు. ఇన్ఫ్లుయెన్సర్లు ప్రోత్సహించే మంచి' అలవాట్లను పాటించకుండానే తన 20 ల లోనే మల్టీ మిలియనీర్ అయ్యానని గోయల్ తన ఎక్స్ పోస్ట్ లో పేర్కొన్నారు. "నేను ఉదయం 5 గంటలకు లేవను. నేను చన్నీటితో తల స్నానం చేయను. నేను పుస్తకాలు చదవను. మిలియనీర్ కావడానికి గొప్పవారు అందరూ చెప్పుకునే 'ఆదర్శ అలవాట్లను' నేను పాటించను. అయినప్పటికీ, ఇక్కడ నేను నా 20 లలోనే మల్టీ మిలియనీర్ ను అయ్యాను" అని ఆయన రాశారు.ఇవే నా అలవాట్లు..చాలా రోజులు తాను ఉదయం 8.30 గంటలకు, కొన్నిసార్లు ఉదయం 9 గంటలకు కూడా మేల్కొంటానని గోయల్ చెప్పారు. చివరిసారిగా ఒక పుస్తకాన్ని ఎప్పుడు చేతిలోకి తీసుకున్నానో కూడా తనకు గుర్తు లేదన్నారు. సోషల్ మీడియా, పాడ్ కాస్ట్ వంటి వేగవంతమైన పద్ధతుల ద్వారా జ్ఞానాన్ని పొందడానికి ఇష్టపడతానని వివరించారు. అయితే, ఆదర్శవంతమైన జీవనశైలిని తాను తప్పుపట్టడంలేదని వివరించారు. మంచి అలవాట్లు ప్రాముఖ్యతను తగ్గించడం తన ఉద్దేశం కాదని, వ్యక్తిగతమైన విజయానికి అవి తప్పనిసరి కాదని చెప్పడం మాత్రమే తన ఉద్దేశమని ఆయన చివర్లో ఒక డిస్క్లైమర్ జోడించారు.విజయానికి రెసిపీగోయల్ ప్రకారం, ఈ 'ఆదర్శ అలవాట్లను' అనుసరించడానికి బదులుగా, కోటీశ్వరుడు కావాలనుకునే ఎవరైనా మూడు సరళమైన దశలను అనుసరించాలి. అవి "విలువైనదాన్ని నిర్మించండి. కస్టమర్ లకు విక్రయించండి. మీరు మీ లక్ష్యం నెరవేరే వరకు దానిని పునరావృతం చేయండి" అని వివరించారు. 'మధ్యాహ్నం 12 గంటలకు నిద్రలేచినా ఫర్వాలేదు. మీరు ఎప్పుడూ పుస్తకాన్ని తీసుకోకపోయినా ఫర్వాలేదు. విజయం "ఆదర్శ" దినచర్యల నుండి రాదు. ఇది సరైన నిర్ణయం తీసుకోవడం, విలువను అందించడం నుండి వస్తుంది" అని ఆయన అభిప్రాయపడ్డారు.ఎక్స్ లో వైరల్..ఎక్స్ లో ఆయన పెట్టిన పోస్ట్ కు 50 వేలకు పైగా వ్యూస్ వచ్చాయి. కామెంట్ సెక్షన్ లో కొందరు ఆయనతో విభేదించారు. 'మంచి అలవాట్లు మీ విజయావకాశాలను పెంచుతాయి. అందరు కాలేజ్ డ్రాపవుట్స్ సక్సెస్ ఫుల్ స్టార్టప్ లను తయారు చేయరు. కాలేజీ డిగ్రీ ఉంటే ఏ, ఏ ప్లస్ గ్రేడ్లతో పాస్ అయినవారికే విజయం సాధించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి' అని సంభవ్ దాగా రాశారు. 'జేఈఈ 33వ ర్యాంక్ తో ఐఐటీ బాంబే చదివిన మీతో మామూలు, సాధారణ విద్యార్థులను పోల్చడం హాస్యాస్పదం" అని మరొకరు వ్యాఖ్యానించారు.ఐ కంపెనీల వ్యవస్థాపకుడుఅమన్ గోయల్ లింక్డ్ఇన్ ప్రొఫైల్ ప్రకారం, అతను ఐఐటీ బాంబే నుండి కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ లో బ్యాచిలర్ డిగ్రీని పొందాడు. 2017లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత కాగ్నో ఏఐ సహ వ్యవస్థాపకుడుగా, సీఈఓగా పనిచేశారు.

# స్టాక్ మార్కెట్ క్రాష్.. సెన్సెక్స్ 1000 పాయింట్ల నష్టం.. కారణాలివే!

డిసెంబర్ 17న భారతీయ స్టాక్ మార్కెట్ వరుసగా రెండో రోజు క్షీణిస్తోంది. సెన్సెక్స్, నిఫ్టీ 50 సూచీలలో క్షీణత ఉంది. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ వంటివి మార్కెట్ క్షీణతలో ముఖ్యమైన పాత్ర పోషించాయి. వాస్తవానికి మార్కెట్ దృష్టి డిసెంబర్ 18న జరగనున్న యూఎస్ ఫెడరల్ రిజర్వ్ పాలసీ మీటింగ్‌పై ఉంది. దీంతో పెట్టుబడిదారులు సైతం ఇందుకోసం వెయిట్ చేస్తున్నారు.స్టాక్ మార్కెట్‌లోని ప్రధాన సూచీలు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. సెన్సెక్స్ దాదాపు 1061 పాయింట్లు పడిపోయి 80,687 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇది ఇంట్రాడేలో 80,700కి పడిపోయింది. అలాగే నిఫ్టీ కూడా ప్రారంభ ట్రేడింగ్‌లో 24350 స్థాయికి పడిపోయిన 24400 స్థాయి కిందకి ఉంది. బీఎస్ఇ మిడ్‌క్యాప్, బీఎస్ఇ స్మాల్‌క్యాప్ సూచీలలో స్వల్ప వృద్ధి



కనిపిస్తోంది. మరోవైపు ప్రపంచ మార్కెట్ నుంచి మిశ్రమ స్పందన కనిపిస్తోంది.సెన్సెక్స్ షేర్లలో అదానీ పోర్ట్స్ మాత్రమే లాభపడింది. దీనికి వ్యతిరేకంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో భారీ క్షీణత కనిపిస్తోంది. నిఫ్టీ ఇండెక్స్‌లో అదానీ పోర్ట్స్, టాటా మోటార్స్‌లో వృద్ధి కనిపిస్తోంది. అయితే శ్రీరామ్ ఫైనాన్స్ మాత్రం భారీ నష్టాన్ని చవిచూసింది. ఫైనాన్షియల్, ఆయిల్, గ్యాస్ రంగాలు 1 శాతం కంటే ఎక్కువ క్షీణించగా, నిఫ్టీ మీడియా, రియల్టీ సూచీలు దాదాపు 1 శాతం లాభపడ్డాయి.మార్కెట్‌లో పెట్టుబడిదారులు ఫెడ్ నిర్ణయంతో పాటు ఇతర ప్రపంచ ఆర్థిక పరిణామాలను నిశితంగా చూస్తున్నారు. వీటిలో బ్యాంక్ ఆఫ్ జపాన్ పాలసీ సమావేశం, చైనా రుణ ప్రధాన రేటు ప్రకటన వంటివి ఉన్నాయి. రాబోయే యూఎస్ ఫెడ్ పాలసీ ప్రకటన మార్కెట్ సెంటిమెంట్ దిశలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. %3 శీ%25 ఆదాయాల సీజన్, యూనియన్ బడ్జెట్ వంటి దేశీయ ఈవెంట్‌లు కూడా ముఖ్యమైనవిగా ఉన్నాయి.విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు.. మళ్లీ విక్రయదారులుగా మారడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని అంటున్నారు. వీరు సోమవారం సుమారు వెనక్కు తీసుకున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మంచు మనోజ్‌కి లేఖతో ట్విస్ట్ ఇచ్చిన మోహన్ బాబు భార్య నిర్మలా దేవి



మంచు ఫ్యామిలీలో గొడవలు గత 10 రోజుల నుంచి సినిమాల్లో మించిన ట్విస్ట్‌లతో రోజుకో మలుపు తిరుగుతున్నాయి. తొలుత మంచు మోహన్ బాబు, మంచు మనోజ్ మధ్య మొదలైన గొడవ.. మంచు విష్ణు ఎంట్రీతో పీక్స్‌కి చేరింది. ఆ తర్వాత మధ్యలో రిపోర్టర్‌పై మోహన్ బాబు దాడి.. కేసులు.. విష్ణు, మనోజ్‌పై పోలీసుల బైండోవర్‌తో గొడవలు సర్దుమణిగినట్లు కనిపించింది.లేఖ వదిలిన నిర్మలా దేవికానీ.. మోహన్ బాబు భార్య నిర్మలా దేవి పుట్టినరోజుతో మళ్లీ గొడవలు తెరపైకి వచ్చాయి. మంచు విష్ణు తన కుట్రలో భాగంగా ఇంట్లోని జనరేటర్‌లో పంచదార పోసినట్లు మంచు మనోజ్ ఫిర్యాదు చేయడంతో కలకలంరేగింది. దీనిపై పోలీసులు విచారణ జరుపుతుండగా.. మోహన్ బాబు భార్య నిర్మలా దేవి ఓ లేఖని విడుదల చేశారు.సీసీటీవీ పుటేజీతో ఫిర్యాదుపహాడి షరీఫ్ పోలీసులను ఉద్దేశిస్తూ నిర్మలా దేవి రాసిన ఆ లేఖలో ఏముందంటే.. "డిసెంబరు 14న నా పుట్టినరోజు సందర్భంగా నా పెద్ద కుమారుడు మంచు విష్ణు జల్‌పల్లిలోని ఇంటికి కేసు తీసుకొచ్చి నా బర్త్‌డే సెలెబ్రేట్ చేశాడు. దానికే నా చిన్న కుమారుడు మంచు మనోజ్.. విష్ణు ఇంటికి వచ్చినప్పుడు ఉన్న సీసీటీవీ చేసినట్లు తెలిసింది.

# జక్కన్న ఆర్‌ఆర్‌ఆర్ మేకింగ్ స్టైల్‌కు ఫిదా అవ్వాల్సిందే.. ఆర్‌ఆర్‌ఆర్ బిహైండ్ అండ్ బియాండ్ ట్రైలర్



స్టార్ డైరెక్టర్ రాజమౌళి కాంపౌండ్ నుంచి వచ్చిన బ్లాక్ బస్టర్ చిత్రం ఆర్‌ఆర్‌ఆర్ జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ ప్రధాన పాత్రల్లో నటించగా.. బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్ నుంచి 2021లో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలవడమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది.ఈ సినిమాపై డాక్యుమెంటరీ రాబోతున్నట్లు ప్రకటించిందని తెలిసిందే. తాజాగా జక్కన్న టీం డాక్యుమెంటరీ ట్రైలర్‌ను లాంచ్ చేసింది. ఈ డాక్యుమెంటరీ డిసెంబర్ 20 నుంచి ఎంపిక చేయబడ్డ థియేటర్లలో సందడి చేయనుంది. ఆర్‌ఆర్‌ఆర్ మేకింగ్ స్టైల్ కొత్త దర్శకులకు ఎంతో స్పూర్తిగా నిలువనుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ట్రైలర్‌పై మీరూ ఓ లుక్కేయండి మరి.

# అల్లు అర్జున్ బెయిల్ రద్దు కానుందా..?

సంధ్య థియేటర్ వద్ద డిసెంబర్ 4న జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి మహిళ మృతి చెందిన కేసులో అల్లు అర్జున్ అరెస్టైన విషయం తెలిసిందే. గత శుక్రవారం అరెస్ట్ కాగా.. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో బన్నీ శనివారం ఉదయం జైలు నుంచి విడుదలయ్యాడు. కాగా ఈ బెయిల్ రద్దు కానుందా..? అంటూ ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది.హైకోర్టు జారీ చేసిన 4 వారాల మధ్యంతర బెయిల్ రద్దు చేసేలా పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారని వార్తలు రౌండప్ చేస్తున్నాయి. బెయిల్ రద్దు చేసే విషయంపై పోలీసులు సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నారట. ఈ ఘటనలో అల్లు అర్జున్ తప్పేం లేదని, పోలీసులే ఫెయిల్ అయ్యారంటూ ఓ వైపు చర్చ నడుస్తుండగా.. సంధ్య థియేటర్ విజిట్‌కు వెళ్లేందుకు అల్లు అర్జున్ టీంకు పోలీసులు అనుమతి ఇవ్వలేదంటూ ఓ నివేదిక బయటకు వచ్చింది.ఈ నేపథ్యంలో.. పోలీసులు ఇదే రిపోర్ట్‌తో సుప్రీంకోర్టును ఆశ్రయించి మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని కోరనున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరి దీనిపై ఏదైనా ప్రకటన వస్తే క్లారిటీ రానుంది.ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదు..జైలు నుంచి విడుదలైన సందర్భంగా బన్నీ మీడియాతో మాట్లాడుతూ.. సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటన దురదృష్టకరమని.. బాధిత కుటుంబానికి జరిగిన నష్టం పూడ్చలేనిదన్నాడు. ఆ కుటుంబానికి మరోసారి నా క్షమాపణలతో పాటు సానుభూతి తెలుపుతున్నా. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటాను. నేను సినిమా చూసేందుకు వెళ్లినప్పుడు అనుకోకుండా ఈ ఘటన జరిగిందని.. ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదన్నాడు.



# ముఫాసాతో మహేష్ బాబుకి పోలిక తెచ్చిన సితార.. ప్రీక్వెల్‌పై పెరిగిపోతున్న అంచనాలు



ఐదేళ్ల క్రితం వచ్చిన 'ది లయన్ కింగ్' ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. ఇప్పుడు ఈ సినిమాకి ప్రీక్వెల్‌గా 'ముఫాసా: ది లయన్ కింగ్' రాబోతోంది. ప్రపంచవ్యాప్తంగా డిసెంబరు 20న థియేటర్లలోకి రాబోతున్న ఈ హాలీవుడ్ మూవీకి మహేష్ బాబు డబ్బింగ్ చెప్పడంతో సినిమాపై అంచనాలు పెరిగిపోయాయి.జగపతి బాబు ప్లేస్‌లో సత్యదేవ్2019లో వచ్చిన 'ది లయన్ కింగ్'లో సింబాకి నాని డబ్బింగ్ చెప్పిన విషయం తెలిసిందే. బ్రహ్మానందం, అలీ డబ్బింగ్ బంధం 'ముఫాసా: ది లయన్ కింగ్'లో కూడా కొనసాగనుండగా.. స్కార్‌కి జగపతి బాబు ప్లేస్‌లో సత్యదేవ్ డబ్బింగ్ చెప్పబోతున్నాడు.ముఫాసాలానే నాన్న కూడాముఫాసా పాత్రకి మహేష్ బాబు డబ్బింగ్ చెప్పడంపై.. ఆయన కుమార్తె సితార స్పందించింది. "ముఫాసా పాత్రకి నాన్న డబ్బింగ్ చెప్పడం చాలా థ్రిల్లింగ్‌గా.. గర్వంగా ఉంది. 'ముఫాసా: ది లయన్ కింగ్'కి నాన్న డబ్బింగ్ చెప్పబోతున్నాడని తెలియగానే చాలా హ్యాపీగా అనిపించింది. చాలా ప్రాక్టీస్ చేశారు.. ముఫాసా పాత్రకి నాన్న వాయిస్ బాగా మ్యాచ్ అయ్యింది. నిజజీవితంలోనూ పిల్లలపై కేరింగ్ విషయంలో ముఫాసాకి నాన్నకు దగ్గర పోలికలున్నాయి. ట్రైలర్ చూసినప్పటి నుంచి ఈ మూవీ ఎప్పుడొస్తుందా? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నా" అని సితార చెప్పుకొచ్చింది.మహేష్ బాబు కంటే ముందే సితార వాస్తవానికి మహేష్ బాబు కంటే ముందే డిస్నీ సంస్థతో సితార కలిసి పనిచేసింది. ఫ్రోజెన్ మూవీ కోసం సితార పనిచేయగా.. ఇప్పుడు 'ముఫాసా: ది లయన్ కింగ్' కోసం మహేష్ బాబు పనిచేశారు. దాంతో నీ కంటే ముందు నేనే డిస్నీతో కలిసి పనిచేశానని మహేష్ బాబుని సితార ఇంట్లో ఆటపట్టిస్తోందట. అయితే.. మూవీలో డబ్బింగ్ చెప్పినా ప్రమోషన్స్‌లో మాత్రం మహేష్ బాబు ఎక్కడా కనిపించడం లేదు. కానీ నమ్రత శిరోద్కర్ మాత్రం ఇటీవల 'ముఫాసా' ఈవెంట్‌లో సందడి చేసింది.రాజమౌళి సినిమాతో బిజీ ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో నటించేందుకు మహేష్ బాబు సిద్ధమవుతున్నారు. వచ్చే ఏడాది నుంచి ఈ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుంది. ఈ ఏడాది గుంటూరు కారంతో థియేటర్లలో సందడి చేసిన మహేష్ బాబు.. మళ్లీ 2-3 ఏళ్ల తర్వాతే థియేటర్లలో కనిపించే అవకాశం ఉంది. దాంతో 'ముఫాసా: ది లయన్ కింగ్'లో మహేష్ బాబు కనిపించకపోయినా అతను డబ్బింగ్ అలరించనుంది.

# నిధులు కాపాడుకుంటూ వస్తోన్న భూతం.. ఇంట్రెస్టింగ్‌గా మోహన్ లాల్ బరోజ్ ట్రైలర్

మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే వీటిలో ఒకటి బరోజ్ మోహన్‌లాల్ స్వీయదర్శకత్వం వహిస్తున్నాడు. మేకర్స్ తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఆ డిగామా బంగ్లాలోపల ఎవరికీ కనిపించని భూతం ఉందంటూ ఓ చిన్నారి వాయిస్ ఓవర్‌తో మొదలైంది ట్రైలర్.వందల సంవత్సరాలుగా నిధులు కాపాడుకుంటూ వస్తోన్న భూతం. మిగితా వారి కోసం కార్చే కన్నీరు కంటే మహత్తరమైన నిధి ఈ లోకంలో మరేది లేదంటున్నాడు బరోజ్. నిధుల తోటకు కాపాలా ఉండే బరోజ్ కథ నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్లు ట్రైలర్ చెప్పకనే చెబుతోంది.మోహన్‌లాల్ స్వీయదర్శకత్వంలో వస్తోన్న చిత్రం కనకపు సింహాసనంపై రాజసం ఉట్టిపడేలా కనిపిస్తూ.. సినిమాపై హైప్ పెంచేస్తున్నాడు. కథనందిస్తున్న ఈ మూవీని ఆశీర్వాద్ సినిమాస్ బ్యానర్‌పై ఆంటోనీ పెరంబవూరు తెరకెక్కిస్తున్నారు.మోహన్ లాల్ మరోవైపు నందకిశోర్ దర్శకత్వంలో పాన్ ఇండియా మూవీ వృషభ లో కూడా నటిస్తున్నాడు. తెలుగు, మలయాళ బైలింగ్యువల్ చిత్రంగా వస్తోన్న ఈ చిత్రంలో టాలీవుడ్ నటుడు రోషన్ మేక కీలక పాత్రలో నటిస్తున్నాడు. అదేవిధంగా కన్నప్పతోపాటు మోహన్ లాల్ ఖాతాలో ఉన్నాయి.



# సంధ్య థియేటర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసిన సీపీ సీవీ ఆనంద్

సంధ్య థియేటర్ తొక్కిసలాట వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకున్నది. సంధ్య థియేటర్‌కు హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. థియేటర్ లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలన్నారు. పది రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆయన నోటీసుల్లో ఆదేశించారు. పుష్ప-2 మూవీ ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలాట చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ప్రీమియర్ షోకు హీరో అల్లు అర్జున్ రాగా.. ఆయనను చూసేందుకు అభిమానులు ఎగబడ్డారు. ఈ క్రమంలో తొక్కిసలాట జరగ్గా.. ఓ మహిళ మృతి చెందింది. ఆమె తనయుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.ఇదిలా ఉండగా.. తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడ్డ బాలుడు శ్రీతేజ్‌ను కిమ్స్ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్యశాఖ శాఖ హెల్త్ సెక్రటరీ క్రిస్టినాతో కలిసి సీపీ పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. డిసెంబర్ 4న పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా తొక్కిసలాటలో శ్రీతేజ్ గాయపడ్డాడు. అల్లు అర్జున్ పుష్ప-2 ప్రీమియర్ షోకు?రాత్రి 9:30 గంటకు సంధ్య థియేటర్‌కు చేరుకున్నారు. ఈ క్రమంలో చాలామంది అభిమానులు థియేటర్‌లోకి దూసుకువచ్చారు. భాస్కర్ అనే వ్యక్తి, అతని రేవతి, కొడుకు శ్రీతేజ్ ఉన్నారు. హీరో అల్లు అర్జున్ వస్తున్నాడని తెలిసి అభిమానులంతా తోసుకురాగా.. శ్రీతేజ్ పరుగెత్తాడు. బాలుడిని పట్టుకునేందుకు తల్లి రేవతి వెళ్లింది.అదే సమయంలో శ్రీతేజ్? కిందపడగా అభిమానులంతా తొక్కుకుంటూ వెళ్లిపోయారు. శ్రీతేజ్?ను కాపాడుకునే రేవతి ప్రయత్నించింది. ఇద్దరూ ప్రేక్షకుల కాళ్లకింద నలిగిపోయారు.



# రాబిన్‌హుడ్ రిలీజ్ డేట్ మారింది సంక్రాంతికి కూడా నితిన్ రావడం అనుమానమే!

నితిన్ రాబిన్‌హుడ్ రిలీజ్ డేట్ మారింది. క్రిస్మస్ రేసు నుంచి ఈ మూవీ తప్పుకున్నది. ఈ సినిమా రిలీజ్ వాయిదాపడినట్లు నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఆదివారం అఫీషియల్‌గా ప్రకటించింది. త్వరలో కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని వెల్లడించింది. శ్రీలీల హీరోయిన్...రాబిన్ హుడ్ సినిమాలో నితిన్‌కు జోడీగా శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తోన్నాడు. భీష్మ సక్సెస్ తర్వాత నితిన్, డైరెక్టర్ వెంకీ కుడుముల కాంబోలో వస్తోన్న సెకండ్ మూవీ ఇది. రాబిన్‌హుడ్ మూవీని డిసెంబర్ 25న రిలీజ్ చేయబోతున్నట్లు చాలా రోజుల క్రితమే మేకర్స్ ప్రకటించారు.అనుకున్న టైమ్‌కే రాబిన్ హుడ్ థియేటర్లలోకి వస్తోందని ఎదురుచూసిన ఫ్యాన్స్‌కు పోస్ట్‌పోన్ ప్రకటనతో మేకర్స్ ట్విస్ట్ ఇచ్చారు. షూటింగ్‌తో పాటు పోస్ట్‌ప్రొడక్షన్ పనులు ఆలస్యం కావడంతోనే ఈ సినిమా రిలీజ్ వాయిదాపడినట్లు ప్రచారం జరుగుతోంది.మర్చిపోలేని ఎక్స్‌పీరియన్స్...అనివార్య కారణాల వల్ల రాబిన్‌హుడ్‌ను వాయిదావేయాల్సివచ్చిందని మైత్రీ మూవీ మేకర్స్ వెల్లడించింది. ఎదురుచూపులకు ఏ మాత్రం తగ్గకుండా సినిమాలో ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుందని, ఎప్పుడొచ్చిన ఆడియెన్స్‌కు మర్చిపోలేని థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ను రాబిన్‌హుడ్ అందిస్తుందని మైత్రీ మూవీ మేకర్స్



అధినేతలు పేర్కొన్నారు. సంక్రాంతికి డౌటే...క్రిస్మస్ బదులుగా సంక్రాంతికి రాబిన్ హుడ్‌ను రిలీజ్ చేస్తే బాగుంటుందని నిర్మాతలను నితిన్ కోరినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే సంక్రాంతికి రామ్ చరణ్ గేమ్ ఛేంజర్, బాలకృష్ణ డాకు మహారాజ్, కాబోతున్నాయి.


# ఒకే రోజు రెండు ఓటీటీల్లోకి తెలుగులో వచ్చిన ఓ కొరియన్ రొమాంటిక్ కామెడీ వెబ్ సిరీస్, మూవీ

కొరియన్ డ్రామాస్ అంటే ఇష్టమా? వాటిని తెలుగులో చూడాలా? అయితే మీకోసమే కొత్తగా ఓ వెబ్ సిరీస్, మరో మూవీ ఒకే రోజు రెండు ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ లోకి అడుగుపెట్టాయి. వీటిలో ఒకటి 2015లో వచ్చిన హిట్ టీవీ సిరీస్ హైడ్ జేడ్ మి కాగా.. మరొకటి 2013లో వచ్చిన మూవీ వెరీ ఆర్డినరీ కపుల్. ఇవి రెండూ రొమాంటిక్ కామెడీ జానర్ కు చెందినవే. ఓటీటీ కొరియన్ డ్రామాస్‌కొరియన్ డ్రామాస్ కు ఇండియాలో ఉన్న క్రేజ్ నేపథ్యంలో చాలా ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ వాటిని తెలుగుతోపాటు వివిధ భారతీయ భాషల్లో తీసుకొస్తున్నాయి. ముఖ్యంగా ఎంఎక్స్ ప్లేయర్ మన దేశంలో ఇలాంటి కే డ్రామాస్ కు కేరాఫ్ అని చెప్పొచ్చు. ఈ మధ్యే ఈ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ను అమెజాన్ కొనుగోలు చేసింది. దీంతో ఇప్పుడు ప్రైమ్ వీడియోతోపాటు ఎంఎక్స్ ప్లేయర్ లోనూ ఈ కొరియన్ డ్రామాస్ వస్తున్నాయి.తాజాగా మంగళవారం (డిసెంబర్ 17) నుంచి ఓ కొరియన్ రొమాంటిక్ వెబ్ సిరీస్, మరో మూవీ ఈ రెండు ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ లోకి అడుగుపెట్టాయి. ఇందులో రొమాంటిక్ కామెడీ వెబ్ సిరీస్ పేరు హైడ్ జేకిల్ మి. ఈ సిరీస్ ఇప్పుడు కొరియన్ తోపాటు హిందీ, తెలుగు, తమిళం భాషల్లో ప్రైమ్ వీడియో, ఎంఎక్స్ ప్లేయర్స్ లో స్ట్రీమింగ్ అవుతోంది. నిజానికి ఇది 2015లో వచ్చిన టీవీ సిరీస్.దీనిని ఇప్పుడు భారతీయ ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. వండర్ ల్యాండ్ అనే ఓ థీమ్ పార్క్ లో సర్కస్ షోని ఇక ఆపేయాలని ఓనర్ అనుకుంటాడు. అయితే ఆ షోలో లీడ్ నటితో ఆ ఓనర్ ప్రేమలో పడతాడు. తర్వాత ఏం జరిగిందన్నది ఈ హైడ్ జేకిల్ మి సిరీస్ లో చూడొచ్చు.రొమాంటిక్ కామెడీ మూవీఇక ప్రైమ్ వీడియో, కపుల్.




# అడివి శేష్ 'డెకాయిట్' నుంచి శ్రుతి హాసన్ అవుట్.. ఛాన్స్ కొట్టేసిన మృణాల్ ఠాకూర్

అడివి శేష్ లేటెస్ట్ మూవీ డెకాయిట్ నుంచి ఇంట్రస్టింగ్ అప్‌డేట్ వచ్చింది. షానీల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తొలుత హీరోయిన్‌గా శ్రుతి హాసన్‌ను అనుకున్నారు. ఆ మేరకు కొన్ని సీన్స్ కూడా షూట్ చేసి గ్లింప్స్ కూడా వదలగా మంచి రెస్పాన్స్ వచ్చింది. కానీ.. తెరవెనుక ఏం జరిగిందో ఏమీ సడన్‌గా ఈ మూవీ నుంచి శ్రుతి హాసన్ తప్పుకోగా.. క్రేజీ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ ఎంట్రీ ఇచ్చింది.శ్రుతిహాసన్ తప్పుకోవడంపై క్లారిటీసీతారామం సినిమాతో సౌత్‌లో మంచి క్రేజ్ తెచ్చుకున్న మృణాల్ ఠాకూర్.. బాలీవుడ్‌తో పాటు సౌత్‌లో వరుస సినిమాలు చేస్తోంది. ఈరోజు అడివి శేష్ పుట్టినరోజు కావడంతో.. డెకాయిట్ నుంచి రెండు పోస్టర్‌లను వదలగా.. అందులో మృణాల్ ఠాకూర్ కనిపించింది. దాంతో శ్రుతి హాసన్ అధికారికంగా మూవీ నుంచి తప్పుకున్నట్లు




తేలిపోయింది. డెకాయిట్ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తోంది.ఫెయిల్యూర్ లవ్ స్టోరీడెకాయిట్ మూవీపై ఈరోజు అడివి శేష్ పోస్టర్ ద్వారా అప్‌డేట్ ఇస్తూ "అవును.. ప్రేమించావు. కానీ.. మోసం చేశావు. విడిచిపెట్టను తేల్చాల్సిందే" అని మృణాల్ ఠాకూర్ క్యారెక్టర్‌ను ఉద్దేశిస్తూ రాసుకొచ్చాడు. దానికి మృణాల్ ఠాకూర్ కూడా రిప్లై ఇచ్చింది. "అవును వదిలేశాను. కానీ.. మనస్ఫూర్తిగా ప్రేమించాను" హ్యాపీ బర్త్‌డే అడివి శేష్ అని రాసుకొచ్చింది. డెకాయిట్ ఒక ప్రేమ కథ అని రెండు పోస్టర్లలోనూ కామన్‌గా కనిపించింది.
హిట్-2 తర్వాత రెండేళ్లు గ్యాప్‌వాస్తవానికి అడివి శేష్ నుంచి మేజర్, హిట్-2 తర్వాత ఎలాంటి సినిమా రాలేదు. 2023లోనే గూఢచారి -2 సెట్స్‌పైకి వెళ్లినా.. దానికి సంబంధించిన అప్‌డేట్ లేదు. ఆ తర్వాత ఈ డెకాయిట్‌పై గత కొంతకాలంగా అప్‌డేట్ ఇవ్వలేదు. దాంతో వచ్చే ఏడాది ఈ రెండు సినిమాల్ని విడుదల చేసేందుకు అడివి శేష్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.మృణాల్ ఎదురుచూపులు మరోవైపు మృణాల్ ఠాకూర్ కూడా గత ఎదురుచూస్తోంది.

# విడుదల పార్ట్ 2 లెంగ్తీ రన్ టైంతో వెట్రిమారన్ టీంకు మరో ఛాలెంజ్..?

కోలీవుడ్ దర్శకుడు వెట్రిమారన్ డైరెక్షన్‌లో విజయ్ సేతుపతి లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం విడుదల పార్ట్ 2 . ఈ మూవీ డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం. కాగా తాజాగా ఆసక్తికర చర్చ ఒకటి నెట్టింట జరుగుతోంది.సీక్వెల్ రన్ టైం 2 గంటల 52 నిమిషాలు (172 నిమిషాలు). అయితే ఫస్ట్ పార్ట్‌తో పోలిస్తే కేవలం ఈ రన్ టైం 2 నిమిషాలే ఎక్కువ. పార్ట్ 1 లో తెలుగు వెర్షన్ విషయానికొస్తే రిలీజ్ సమయంలో రన్ టైం టాక్ ఆఫ్ ది పాయింట్‌గా నిలిచింది. పార్ట్ 1 లో స్లో నరేషన్ ప్రేక్షకులను రెండు పార్టులుగా డివైడ్ చేసింది. బలమైన కథాంశం ఉన్నప్పటికీ తెలుగు ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన రాబట్టుకుంది. ఇప్పుడిక ఇదే లైన్‌లో సీక్వెల్ కూడా వస్తుండటంతో మరి తెలుగు ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.స్టోరీ టెల్లింగ్‌తో ఇంప్రెస్ చేసే వెట్రిమారన్ టీంకు రన్ టైం మాత్రం మరోసారి ఛాలెంజ్ అభిప్రాయపడుతున్నారు.



Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861